
ఆంధ్రసచిత్రవార పత్రిక




27-6-69

40పై.



స్త్రీలకు కొన్ని
రోజులలో అసౌఖ్యము
కలిగి బాధగా
వుంటుంది. అల్లాంటి
రోజులలో సారిడన్
వారికి ఉపశమనము
నిచ్చి హాయి
నవోత్సాహములను
కూడా కలిగించును.
సారిడన్


కళ్ళూ కళ్ళూ కలిస్తే ఆకర్షణ. మనసూ మనసూ కలిస్తే ప్రేమ.
ఈ రెండూ లభ్యమైన వాళ్ళకి మరింకేమీ కావాలనిపించదు.
కోరాలనిపించదు. కాని కోరుకున్న జీవితంలో ఎదురు
చూడని మలుపు తిరిగితే ఏమౌతుంది?
రసవత్తరమైన కథతో రమ్యంగా నిర్మించబడిన
చక్కని చిత్రం! చూడండి!
జరిగిన కథ
కథ-దర్శకత్వం: కె. బాబూరావు
నిర్మాత:

ఉత్తరాలు

సీరియల్

గత కొద్ది వారాలుగా ప్రచురిస్తున్న సీరియల్ ఏడినత్యం—ఏడనత్యం చాలా బాగుంది. కథలోని ముఖ్యమైన పాత్ర కళ్యాణి. ఆపాత్రను చక్కగ చిత్రీకరించిన రచయిత్రి సి. ఆనంద రామంగారు అభినందనీయులు. ముగింపులో కళ్యాణి ఏమయినదో (చనిపోయిందా— బ్రతికిందా) అన్న ప్రశ్న కేవలం పాఠకలోకానికి వదిలివేశేకన్నా రచయిత కథను సుఖాంతం చేస్తే బాగుంటుందేమో!

యస్. లక్ష్మి అను (బిలాస్‌పూర్)

వ్యాసాలు

మీరు 23—5—69వ తేదీ సంచికలో ప్రచురించిన '2:1 లెక్క మాది మాకు— మీది మాకే. . . . .' అన్న వ్యాసం చదివాక యిది రాయకుండా వుండలేక పోతున్నాను.

'ఆంధ్రప్రదేశ్ ఏర్పడక పూర్వం తెలంగాణా వారికి ఎవరు ఎటువంటి అన్యాయాలు చేసినా ఆంధ్రప్రదేశ్' లోని యితర ప్రాంతాలవారు మాత్రం కాదు' అని. మీ విలేఖరి అనడం నబబే. అంటే, ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం తెలంగాణా వారికి జరిగిన అన్యాయాలకు ఆంధ్రప్రదేశ్‌లోని యితర ప్రాంతాలవారు కొంతవరకు బాధ్యులని మీ విలేఖరి ఒప్పుకున్నట్టేగాదా అన్నట్టు, అసలు తెలంగాణా వారికి అన్యాయమే జరుగలేదనేగదా మీ విలేఖరి వాదించబూనింది.

మీ విలేఖరి ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. తెలంగాణా జనాభా ఆంధ్రప్రదేశ్ జనాభాలో మూడవవంతు వున్నది కాబట్టి ఆదాయ వ్యయాలు రెండింటిలోనూ 2:1 నిష్పత్తిని రెండు ప్రాంతాలవారూ గుర్తించారని, వారి సిద్ధాంతం. ఈ సిద్ధాంతం ప్రకారమే మిగులు నిధులన్నవి వట్టి బూటకమని నిరూపించి, తెలంగాణా ప్రాంతమే ఆంధ్రప్రాంతానికి బుణపడి వుంటుందని తేల్చారు.

అయితే ఆయన అసలు విషయం మరిచారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ సందర్భంలో 'పెద్ద మనుష్యుల ఒప్పందం' గురించి ఆయనకి తెలిసినట్టులేదు. అది తెలిసిన వారు పై సిద్ధాంతాన్ని ప్రతిపాదించరు.

అసలు విశాలాంధ్రలో విలీనం కావడానికి ఏ కారణంచేతనైతేనేమి తెలంగాణావారు వ్యతిరేకంగానే వుండేవారు. అయితే పెద్ద మనుష్యుల ఒప్పందం అనేదాన్ని తయారుచేసి, నాయకులనే వారిని నలుగురిని లోబరచుకుని ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పరచినారు. నాయకులకు సంబంధించిన నాలుగు షరతులనైతే పాటించారు గాని, (దాని కోసమేగదా ఆ నాయకులు ప్రజాభిప్రాయాన్ని కాదన్నది) ప్రజలకు సంబంధించిన రెండు షరతులను గాలికి వదిలేశారు. ఆ రెంటిండిలో ముఖ్యమైనది ఏమిటంటే తెలంగాణా ఆదాయంలో ఖర్చులుపోగా మిగిలిన డబ్బు తెలంగాణా ప్రాంతం అభివృద్ధికే ఖర్చు చెయ్యబడాలనేది. అంటే తెలంగాణాలో జరుగవలసిన ఖర్చు ఆ ప్రాంతం ఆదాయం మీదనే ఆధారపడాలిగాని జన నిష్పత్తికి దానికి సంబంధం ఏమీలేదు. అంటే మీ విలేఖరి ప్రయాసపడి జన నిష్పత్తినిబట్టి మాత్రం తయారు చెయ్యడం, దాని ప్రకారం లెక్కలను కట్టి మిగులు మిథ్య అని నిరూపించ బూనడం, ఒప్పందాలను ఉల్లంఘించిన వారిని సమర్థించే దానికి చేసిన వృథా ప్రయాసగానే విదితమవుతుంది. అందుకేనేమో ఆయన తెలంగాణా, ఆంధ్రప్రాంతాలలో జరిగిన ఖర్చుల వివరాలయితే యిచ్చారుగాని, రెండు ప్రాంతాల ఆదాయాలను గురించి ప్రస్తావించలేదు. తెలంగాణా ప్రాంతీయసంఘం లెక్కలప్రకారం 1956నుండి తెలంగాణా ఆదాయం నుండి ఆ ప్రాంతంలో జరిగిన ఖర్చులు తీసివేయగా దాదాపు నూరుకోట్ల రూపాయలు మిగులు తేలింది. తమదిగాని ఆదాయాన్ని వారు కోరటమే కాకుండా 2:1 నిష్పత్తిలో ఆదాయం లేకున్నా ఆ నిష్పత్తిలో ఖర్చు జరుగలేదని వాదించబూనడం హాస్యాస్పదం. ఉమ్మడికుటుంబంగా ఏర్పడేటప్పుడు ఎవరి సంపాదనవారికే ఖర్చు చెయ్యాలని ఒప్పందం కుదుర్చుకుని, యిప్పుడు జననిష్పత్తి ప్రకారం ఖర్చు జరగాలంటూ అన్నయ్యలని చెప్పుకునే వారు వాదించబూనడం నీతిబాహ్యం. ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత దాని ప్రకారం నడచుకోవాల్సిందే. ఇప్పుడు జరిగే ఆందోళన అంతా ఒప్పందం ప్రకారం చేస్తామన్నది చెయ్యనందుకేగదా. తన ఆదాయమే తనకోసం ఖర్చు చెయ్యబడినప్పుడు వెనుకబడ్డ తెలంగాణా అభివృద్ధి చెందిన ఆంధ్రతో చేతులు కలపడంవల్ల వచ్చిన ప్రయోజనమేమిటి? బక్కచిక్కిన తన బిడ్డల రక్తాన్ని పీల్చి బలిసిన తన అక్కసంతానానికి ఎక్కించడానికేనా? 2:1 నిష్పత్తిని మించిన ఖర్చు తెలంగాణాలో జరిగి వుండవచ్చుగాక, తన ఆదాయాన్ని మించిన ఖర్చు మాత్రం జరుగలేదు.

ఇక నాగార్జునసాగరు ఖర్చును తెలంగాణా అయిదింట రెండువంతులు ఎందుకు భరించాలి? ఆంధ్రప్రాంతంలో 16 లక్షల ఎకరాలకు తెలంగాణాలో 5 లక్షల ఎకరాలకు ప్రయోజనకారియైన యీ ప్రాజెక్టు ఖర్చును 3:1 నిష్పత్తిలో కాక 3:2 నిష్పత్తిలో ఎందుకు భరించాలి?

ఇక రాజధానినగరం రాబడి గురించి. రాజధాని నగరంలో జరిగే అభివృద్ధిఅంతా, అంటే విద్యా వైద్య సౌకర్యాలను కల్పించడం, రోడ్లు వెయ్యడం, భవనాలను నిర్మించడం, విద్యుచ్ఛక్తిని ఖర్చు చెయ్యడం, బస్సులు నడపడం మొదలైనవి, తెలంగాణాలో జరిగే అభివృద్ధిగానే జమకట్టి ప్రభుత్వం లెక్కలు చూపుతున్నప్పుడు కిక్కురుమనని మహానుభావులు, ఆదాయం విషయం వచ్చేసరికి మేమూ భాగస్తులమేనని ముందుకు వస్తారు. పై అభివృద్ధిలో ఆంధ్రప్రాంతానికి చెందవలసిన భాగాన్ని పంచియిస్తే ఆంధ్ర తెలంగాణాలో జరిగిన అభివృద్ధిలో వ్యత్యాసం యింకా ఎక్కువకాదా?

వంతామాస్తే తమదికాని ఆదాయంలోంచి
స్త్రీ భాగం పంచుకోవాలనే తహతహ కన
ేంది.
మాది మాకే, మీదిమాకే' అని ఎవరు అంటు
తేటతెల్లమవుతుంది. ఎవరు ఎవరిని భరి
్లరో విశదమవుతుంది.
వును, కలిసివుంటేనే కలదుసుఖం అంటూ,
స్త్రీ చేసి లాభంపొందే వారిని ఎంతకాలమని
క ప్రాంతంవారు భరిస్తారు. అందుకే
సమ్మెలగానే విడిపోవాలనేది. అందుకే యీ
'శన అంతాను.
ది మీ పత్రికలో కనీసం పుత్తరాల శీర్షికలో
వా ప్రచురిస్తారని ఆశిస్తాను.

కె. చిన్నప్పరెడ్డి, (హైదరాబాద్)

* రాశి సమాధానం:—

1. 2:1 సిద్ధాంతం ఈ విలేఖరి సృష్టించి
ాదు. అది జరిగిన చరిత్రలోనిది!
2. మిగులు అనేది ఆదాయం వ్యయంకన్న
్నా ఉన్నప్పుడే ఏర్పడుతుందని అందరికీ
సునని ఈ విలేఖరి నమ్మకం. అంటే, మిగులు
నెయ్యటానికి ఆదాయం ఎంతో, వ్యయం
ో తెలియాలి.
3. శ్రీ కుమార్‌లలిత్ నివేదికలో వేసిన
లకోసం ఉపయోగించిన పద్ధతులు ఎంత
తంగా ఉన్నాయో ఈ విలేఖరి సూచించ
కి ప్రయత్నించాడు.
4. 'పెద్దమనుష్యుల ఒప్పందం' ఎందుకు
కోవలసి వచ్చింది? ఆ ప్రశ్నకి సమాధానం
ంగి వివరాలు సూచించగలవు.
అ. 1955—56లో వ్యక్తిగత ఆదాయాలు

తెలంగాణా	—	రు.	201
రాయలసీమ	—	రు.	225
సర్కారు	—	రు.	257

(ఈ అంకెలు కేంద్రప్రభుత్వం సంస్థ ఒకటి
టించినవి).
ఆ. ఆంధ్రప్రదేశ్ ఏర్పడకముందు తెలం
బడ్జెటు లోట్లు:

1954—55	రు. 0.51కోట్లు
1955—56	రు. 1.70 ,,

ఇ. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత తెలం
బడ్జెటులోట్లు:

1956—57	రు. 2.25కోట్లు
1957—58	రు. 3.05 ,,

(వయి నాలుగు సంవత్సరాలకీ ఆంధ్రప్రాంతం
ట్లు 8.18, 5.29, 2.43, 2.43
ట్లు.)
ఈ. నాగార్జునసాగర్:— అన్ని విషయాల
రా 2:1 వాడినప్పుడు ఇందులోనూ
1 వాడవచ్చు! ఈ విలేఖరి ఈ వాదాన్ని
ర్తిగా స్వీకరిస్తున్నాడు!! అయితే 3:2ని
1గా మార్చినప్పుడు......
5. 'పెద్దమనుషుల ఒప్పందం' కుమార్
త్ నివేదికలో వాడిన పద్ధతులు, ఇటీవల

ఉత్తరాలు

హైకోర్టు కొట్టివేసిన 'ఉద్యోగాలకి ముల్కీ'లో
అన్న సిద్ధాంతం— ఇవన్నీ ఏమి రుజువు చేస్తు
న్నాయి?

6. శ్రీ చిన్నప్పరెడ్డిగారి ఉత్తరంలో రెండవ
పేరాలో చేసిన ఊహాకి ప్రత్యేక సమాధానం
అంటూ ఇవ్వనవసరంలేదని ఈ విలేఖరి మనవి!

7. ఆంధ్రప్రదేశ్‌లో చేరటం ఆంధ్ర
ప్రాంతానికి ఎంత 'లాభమో' మాత్రం గత
13 సంవత్సరాల 7నెలల చరిత్రే తెలుపుతోంది.
విడిపోతే ఈ ప్రాంతానికే మంచిది. . . .

* * *

మీరు ప్రచురించిన '2:1 లేక మాదిమాకు
మీది మాకే' అన్న శీర్షిక చదివాను. అంచనాలు
వేసిన, లెఖ్ఖలు చూసిన పెద్ద ఉన్నతోద్యోగి,
తెలంగాణా రీజనల్ కమిటీ, మిగుళ్ళు ఒప్పు
కొన్న శ్రీ బ్రహ్మానందరెడ్డి యీ వ్యాసకర్త
కంటే, ముఖ్యంగా ప్రగడకోటయ్య కంటే తెలివి
తక్కువవారు కాదు. మీరు ఈ వ్యాసం ప్రచురించి
ఆంధ్రుల (ఆంధ్రా)కు ఏదో తెలంగాణా వారే
రుణపడి వున్నట్లు బ్లాక్ లెటర్‌తో వ్రాసి మీ
పక్షపాతాన్ని ఋజువు చేసుకోవటం సబబుకాదు.
శ్రీ వశిష్ఠ భార్గవా సంఘం ఎవరికి ఎవరు ఋణ
పడి వున్నదీ తేలుస్తుందిగా. అప్పుడు చూసు
కుందా మీ లెక్కలు.

ఇప్పటికి చాలా అన్యాయాలు తెలంగాణాకు
చేశామని బాహాటంగా ఒప్పుకొన్నారు, శ్రీ బ్రహ్మా
నందరెడ్డి. సరిచేయుటానికి విశ్వప్రయత్నం కూడా
చేస్తున్నారు. ఆయనగారి హయాంలో జరగక
పోవచ్చు. అయినా అన్యాయాలను సరిదిద్దేందుకు
ప్రయత్నిస్తున్నారు సంతోషం. ఇంకా ఏమైనా
దొంగలెఖ్ఖలు జాగ్రత్తగా తయారుచేసి మీ
పత్రికలో ప్రచురించి ఇంకొంత పక్షపాతాన్ని
చూపకండి. శ్రీ రాశి(వ్యాసకర్త) బహుశా పక్కా
(నిజమైన, సిసలైన) ఆంధ్రుడు! అంధుడు.

'రామచందర్', తేకులపల్లి

* రాశి సమాధానం:—

1. ఈ 'వ్యాసకర్త' తెలివితేటలు కావుకదా
ప్రస్తుత విషయం!

2. 'పక్షపాతం' అన్న మాటకి అర్థం చెప్ప
టం కూడా ఈ విలేఖరికి అనవసరం అని తోస్తోం
ది. ప్రభుత్వంవారు ఒకవయిపు మిగుళ్ళు ఉన్నా
యంటున్నారు, మరొక వయిపు తెలంగాణాలో
'అధికవ్యయం' (33.3% కన్నా) జరుగుతున్నదని,
చూపించే లెక్కలు ప్రచురిస్తున్నారు. ఏది
నిజం?

3. శ్రీ భార్గవా నివేదిక ప్రచురణ ఎందుకు
వాయిదా పడింది?

4. శ్రీ రామచందర్‌వంటివారి దయవల్ల
'ఆంధ్రుడు' కాని ఈ విలేఖరి ఇంకా అంధుడు
కాలేదు!

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 27—6—'69
శ్రీసౌమ్యనామ సం॥ ఆధికాషాఢ శుద్ధ ద్వాదశి
సంపుటము: 61 సంచిక: 44

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టు ద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక



మరేం బాధ పడవద్దు
తెలంగాణా సమస్యకి పరిష్కార మార్గం!
రక్షించండి! రక్షించండి!!
తమిళనాడు ప్రభుత్వం విద్యా విధానం
కుర్చీలాట
కాంగ్రెసు పార్టీ

దేశం సంగతి పట్టించుకోని నాయకులు!

ఇది మహాత్మాగాంధీగారి శతజయంత్యుత్సవ సంవత్సరం. న్యాయతః ఈ సంవత్సరం ప్రజల జీవితం ఎంతో శాంతియుతంగా గడిచిపోయి వుండాలి. కాని ఇప్పుడు అందుకు వ్యతిరేకంగా జరుగుతున్నది. అల్లర్లు, అల్లకల్లోలాలు, హత్యలు, దొంగతనాలు, దోపిడీలు, దుర్మార్గాలు ఒకటేమిటి— అన్ని దురాచారాలు ఈ పవిత్రమైన సంవత్సరంలోనే చోటు చేసుకున్నాయి. ఫలితంగా, ఎంతో మంది అమాయక ప్రజలు, పసివాళ్లు బలి అయిపోతున్నారు.

'నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వాలంటరీ సిటిజన్స్'లో ప్రారంభోపన్యాస మిస్తూ జయప్రకాష్ నారాయణ్ గారు అన్న మాటల్ని ఇక్కడ మనం జ్ఞాపకం చేసుకోవడం మంచిది: దేశం అన్ని వైపుల నుండి అల్లకల్లోలమైన అధఃపాతాళానికి కృంగిపోతున్నది అన్నారాయన. సక్సెలైట్ల విషయం ఆయనొక కొత్త దృష్టితో యోచించారు. వాళ్లు కొంత వాకపోతే కొంతయినా ప్రజల కోసం పాటుపడుతున్నారు, అన్నారు! శాంతి భద్రతల పేరు చెప్పి అన్యాయాలు దురాగతాలు జరుగుతున్నాయంటూ ఆయనొక ఉదాహరణాన్ని చెప్పారు: ప్రజలంతా ఆకలితో అలమటించి పోతున్నారు. వాళ్లకి తిండి లేదు. ఆహారపదార్థాల్ని గజా దీయువాళ్లు భద్రపరచి తమ కేసుల్లో వుంచున్నారు. ఆకలి గొన్న వాళ్లు అద్దాలు పగలగొడుతున్నారు. ఇక్కడనా శాంతి భద్రతల సంరక్షణ? అన్నారాయన.

కాంగ్రెసు వ్యక్తిత్వం కోల్పోయింది. స్వతంత్రంగా యోచించి స్వయం నిర్ణయాలు చేసుకోవడం దుర్లభమైపోతున్నది. అన్ని ఈ విషయంపై చాలామంది వీక్షిస్తున్నారు. కాంగ్రెసులోని బలహీనత నానాటికి విస్తృతమవుతున్నది. కీలెరిగి వాత పెట్టడానికి నాయకులు తీరికలేని కార్యకలాపాల్లో మునిగిపోయి వున్నారు. దేశానికి ముఖ్యంగా ఏది అవసరమో దానిని అవతల పెట్టి, అనవసరాలకి పూనుకోవడం దేశం బలహీనమైపోవడానికి ఒక కారణం.

పూర్వం, లండన్‌లో హైకమిషనర్‌గా వున్న జీవరాజ్ మెహతా, ఒకప్పుడు కేంద్ర ఆరోగ్యమంత్రి సుశీలానయ్యర్, హిందీ, ప్రొహిబిషన్ మంత్రి శ్రీయుత మొరార్జీ దేశాయ్‌గారు— వీరంతా రాజస్థాన్, హర్యానాల్లో మధ్యపాన నిషేధాన్ని అనుసరించా

> 'నేటి తెలంగాణా ప్రాంతం నేటి ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోతే—
>
> * నిజామాబాదు జిల్లా మహారాష్ట్రలో చేరాలని,
> * ఆదిలాబాదు జిల్లా విదర్భ ప్రాంతంలో చేరాలని,
> * ఖమ్మం జిల్లా ఆంధ్రప్రాంతంలో చేరాలని
> * ఆ ఆ జిల్లాల రాజకీయ నాయకులు అన్నారని వార్తలు.
>
> ఇక ఆంధ్రప్రదేశ్ రాజధాని అయిన హైదరాబాదు సంగతి—
>
> * ప్రత్యేక తెలంగాణా గనుక ఏర్పడినట్లయితే హైదరాబాదు నగరాన్ని కేంద్రప్రభుత్వం అధీనంలో ఉంచాలని,
>
> ఆంధ్రప్రదేశ్ ముస్లిమ్ లీగ్ అన్నారుట.
>
> ప్రత్యేక తెలంగాణా కోసం ప్రజల ఆస్తిపాస్తులకే కాక ప్రజల ప్రాణాలకే హాని కలిగించే విధానాలని, చర్యలని కొందరు అవలంబిస్తున్నారు. శతాబ్దాలుగా ప్రభువులుగా, పాలకవర్గంగా ఉండిన ఒక వర్గం వారిలో భయాందోళనలు అధికం అయినారూ అహింసా మార్గం తమకి పనికి రాదనే నిర్ణయానికి వచ్చా? రజాకారు ఉద్యమం తీవ్రంగా ఉన్నప్పుడు నేటి వీరులు చాలా మంది ఆంధ్రప్రాంతానికి నిష్క్రమించారు. ఈసారి వారు ఏమి చేస్తారు? (ఓ. వి.)

లని ఎంతో శ్రమపడ్డారు కేంద్రం నష్టపోతే మాత్రం ఎవడిక్కావాలి? యాభైశాతం నష్టకష్టాల ప్రజ భరించారు. తక్కిన సగం రాష్ట్రాలు భరించక తప్పదు కదా! జీవితమంతా దేశానికి సేవచేసి పెన్షను తీసుకుంటున్న వృద్ధులు కొందరున్నారు. వారి పెన్షను ఒక్క రూపాయి పెంచితే కోశాగారం ఖాళీ అయిపోతుందని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌గారు సెలవిచ్చారు. ఖాదీ, హిందీ, మద్యపాననిషేధం ఈ విషయాల్లో సబ్సిడీలమీద సబ్సిడీలు ఇవ్వడానికి డబ్బుకి కొరతంటూ వుండదు. గాంధీగారు ఖాదీ ఉద్యమంకోసం ఎంతయినా పాటుపడ్డారు. ఆయన ఖాదీకి ఇచ్చిన ప్రచారం అంతా ఇంతా కాదు. అయితే, ఖాదీ కోసం కోట్లకొద్దీ రూపాయలను సబ్సిడీగా ఇవ్వమని ఆయన ఎప్పుడూ అనలేదు. ఆయన ఉద్యమంలో అలాంటి వుద్దేశ్యమే అసలు వున్నట్టు అనిపించదు!

దేశంలో అల్లకల్లోలాలు రేగాయి. నలుమూలలా ఇవి చోటు చేసుకున్నాయి. ఈ అల్లర్లమీద కేంద్రం ఎలా వ్యవహరించిందీ ఒకసారి పరిశీలిద్దాం: నిజలింగప్ప గారు యూరప్‌లో పర్యటిస్తూ బ్రిటన్‌లో దిగారు. అక్కడ 'యాజ్ యు లైక్ ఇట్' అనే మహత్తరమైన షేక్స్పియర్ నాటకాన్ని చూశారు. ఎంత గొప్ప విషయం! లోక్‌సభ స్పీకరుగారు, ఆయన డిప్యూటీగారు కూడా యూరప్ వెళ్ళారు. భారతదేశాన్ని ఎలా పైకి తీసుకురావాలన్నదే వీరి పవిత్రమైన లక్ష్యం. దేశాలమధ్య సాన్నిహిత్యం సోదరభావం పెంపొందింపజేయాలన్నదే వారి ధ్యేయం. ప్రధానమంత్రిగారు ఈ మధ్యనే ఆఫ్ఘనిస్తాన్‌నుండి తిరిగి వచ్చారు. వారి ఇండొనీషియా, జపాన్‌దేశాల పర్యటన కోసం వార్తాపత్రికలు అంగలారుస్తున్నాయి. విదేశాంగమంత్రి దినేష్‌సింగు గారు నేపాల్ వెళ్ళొచ్చారు పర్యటన ముగించి

వెళ్ళారు. టూరిజమ్ మంత్రిగారు కూడా యూరోప్‌యాత్రలో వున్నారు. ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌గారు బ్రిటన్ వెళ్ళొచ్చి రష్యా పర్యటనలో వున్నారు. రాజస్థాన్‌లో క్షామం ఏర్పడిందట. అక్కడి క్షామ బాధితుల్ని చూడ్డానికి ఉపప్రధాని మొరార్జీదేశాయిగారు స్పెషల్ ఎయిర్ కండిషన్డ్ కోచ్‌లో వెళ్ళారు. మన దేశీయాంగమంత్రిగారు మాత్రం హైద్రాబాదు వెళ్ళడానికి ధైర్యం చేశారు. తెలంగాణా వేర్పాటు విషయం కూడా ముచ్చటించవచ్చునని ఆయన అక్కడ మనసు విప్పి చెప్పారు.

1969 జూలై నుంచి అనుమానం లేకుండా హిందీని పూర్తిగా ప్రవేశపెట్టేస్తామని ఢిల్లీలో ఒక ముఖ్యమైన విశ్వవిద్యాలయం ప్రకటించింది. ఇక్కడి బోధనావృత్తి గల అనేకమంది దక్షిణాదివారున్నారు. వారందరూ మూటాముల్లే కట్టుకోవచ్చునని ఇదొక హెచ్చరిక అన్నమాట! ఈ భాషోన్మాదం దేశాన్ని మరీ చులకన చేసేస్తున్నది.

దేశం ఇంత గందరగోళంగా తయారయింది కదా! ఏ ఒక్క మంత్రిగారయినా పట్టించుకుంటున్నారా? ఈ పై విషయాల వల్ల — మన నాయకుల దేశభక్తి ప్రజాభిమానం వ్యక్తమవుతున్నది ఇప్పుడు దేశాన్ని ఒక భయంకరమైన రోగం పీడిస్తున్నది. తెలంగాణా, కేరళ, పశ్చిమ బెంగాల్ ఈ జాడ్యానికి దృష్టాంతాలు.


కులమత భేదాలు విస్మరించిన 'సర్వమానవ సమానత్వం' అనే ధోరణి 1951 నుంచి వుంది. ఈ అభయు మివ్వడంలో నెహ్రూ గారికి ఒక సదుద్దేశం వుంది. స్త్రీ పురుషుల్లో 'వి. అయ్. పి' అనే తెగని సృష్టించి పెద్ద పెద్ద వాళ్ళకంతా గొప్ప మేలు చేసి పెట్టారు. వాళ్ళ వ్యక్తిత్వం మరింత పెరిగి ఆధిక్యత కోసం ప్రాకులాడడం అప్పటినుంచే మొదలయింది.


భారతదేశంలో వ్యక్తిగత వ్యత్యాసాలు నెహ్రూగారి ముందునుంచి వస్తూనే వున్నాయి. మొఘలు చక్రవర్తుల అంత్యకాలంలోనూ, మహారాష్ట్రుల పతనకాలంలోను ఇది విరివిగా విస్తరించి వుండేది.

భారత రాజ్యాంగాన్ని మూడోసారి పరిశీలిస్తూ డాక్టర్ అంబేద్కర్ రాబోయే కాలంలో భారతదేశ పరిణామాన్ని స్పష్టపరచి వున్నారు. భారతదేశ స్వాతంత్ర్యం ఇదివరలో అమ్ముడు పోయింది, ఇక ముందూ అమ్ముడు పోతుంది అని ఆయన భయంకరమైన జోస్యం చెప్పారు. మనం 'స్వాతంత్ర్య' మనే పదాన్ని మరచి చాలా ఏళ్ళయిపోయింది!

భారతదేశంలో అల్లర్లు చెలరేగుతున్నాయి. అంటే అందుకు నెహ్రూ గాంధీగార్ని 'చరిత్ర' వేలెత్తి చూపించక పోవచ్చును. కాని, నిజలింగప్ప, కామరాజు, ముఖ్యంగా మొరార్జీదేశాయ్‌గార్లని తప్పకుండా విమర్శించి తీరుతుంది. కాంగ్రెసు పార్టీ ఇంత అధోగతిలో వున్నప్పుడు, దేశం తీవ్రంగా నష్టపోతున్నప్పుడు—మన కాంగ్రెసు అధ్యక్షులవారు విదేశాలు పర్యటించవలసిన అవసరమేమొచ్చింది? ఆయన

(64వ పేజీ చూడండి)





ఆ రోజుల్లో నేను అక్కయ్యగారింట్లో వుండి 'బి. ఏ' చదువుతున్నాను. అక్కయ్యకు మామగారు లేరు. పెత్తనమంతా అత్తయ్యగారిదే కాలేజీలో లెక్చరర్ చేస్తున్న బావ కూడా అత్తయ్యగారికి లొంగి వుండవల్సిందే! దానికి కారణం లేకపోలేదు. ఆవిడకు బావ ఒక్కడే కొడుకు. అందుచేత ఆవిడ మనస్సు కష్టపెట్టడం యిష్టంలేక ఆవిడ ఎలాచెబితే అలా చేసేవాడు. ఆ ఏడాది, యింటిపన్నులు బాగా ఎక్కువచేస్తారనీ, పై వూళ్ళనుండి ఆఫీసర్లు చెప్పా పెట్టకుండా చటుక్కున వస్తారనీ, ఊరంతా అట్టుడికి నట్టుడికి పోయింది ఈ వార్త అమ్మలక్కలు అత్తయ్యగారి చెవినివేసారు అద్దెకిచ్చారని చెపితే, పన్ను మరీ విపరీతంగా వేస్తారనీ, అందుచేత అద్దెకిచ్చినా, ఉన్నవాళ్ళను, కూతుళ్ళనీ, కొడుకులనీ చెప్పుకుంటే సరిపోతుందని, ఆ నాల్గురోజులు తలుపులు తీసేసికొనివుంటె మంచిదని, మరికొందరు, యిలా పన్నులు ఎలా తక్కువ పడేటట్లు చేసుకోవాలో తెలియక తికమక పడుతున్నారు, యిల్లు కలిగి అద్దెకిచ్చిన యజమానులు. అత్తయ్యగారికి అదే సమస్య వచ్చిపడింది.

అత్తయ్యగారింట్లో కూడా ఒకభాగం అద్దెకిచ్చారు. వెంకట్రామయ్యగారని ఆయన యింజనీరు, ఆయన అత్తగారి ఊళ్ళోనే. ఆలోచించగా అత్తయ్యగారికి అమోఘమైన ఆలోచన ఒకటి వచ్చింది. వెంకట్రామయ్యగారిభార్య శాంతను పిలిచి 'అమ్మాయీ! ఆ పన్నులువేసే ఆయన వచ్చినప్పుడు, నువ్వు సామానంతా, ఒక కొట్లో పెట్టేసి, తాళంవేసి, ఎలాగూ మీ అమ్మగారి దీవూరే కాబట్టి. నువ్వూ, ఆయనా, కాస్త ఆ నాల్గురోజులూ మీ వాళ్ళింట్లో వుండండి తల్లీ! నేను లువు అన్నీ తీసేసి, ఎవ్వరికీ అద్దెకివ్వలేదని చెపుతాను. ఉన్నవాళ్ళను కూతుళ్ళనీ, కొడుకులనీ చెపితె ఎవ్వరూ నమ్మడంలేదుట! పన్నులు మరీ ఘోరంగా వేస్తున్నారట! కాస్త యీ వుపకారంచేసి పెడుదు తల్లీ! మీరైనా ముగ్గురే కాబట్టి, యిలా అడగుతున్నాను నలుగురున్నవాళ్ళయితే నేను అడగక పోదును ఏమమ్మా! ఏమంటావు!' అన్నారు అత్తయ్యగారు శాంతను బతిమాలుతూ.

శాంతకు, అత్తయ్యగారంటే చాలా అభిమానం. వాళ్ళపాప రాధకు కాస్త వొంట్లో వెచ్చగావుంటే, అత్తయ్యగారి దగ్గరకు పరిగెత్తుకు వస్తుంది పసిపాపను పెంచడంలో ఎక్కడో ఊళ్ళో వున్న అమ్మగారికంటే శాంతకు ప్రక్కనున్న అత్తయ్యగారే బాగా అందుబాటులో వుంటారు. అదీగాక శాంత సహజంగా ఒర్దుకుపోయే స్వభావంకలది. అందుచేత 'అలాగే లెండి! దీనిని మీరింతగా చెప్పాలా? వాళ్ళు పేటలోకి వస్తున్నట్లు తెలియగానే మా వాళ్ళింటికి వెళ్ళిపోతాం!' అన్నది.

పాపం! అన్నట్లుగానే శాంత పేటలోకి పన్నులువేసే వాళ్ళు వస్తున్నారని తెలియగానే సామానంతా సర్దేసి వాళ్ళమ్మగారింటికి వెళ్ళిపోయింది. వెంకట్రామయ్యగారు మాయింటి ఛాయలకే రావడం మానేసారు వస్తాడు, వస్తాడనుకొన్న యముడులాంటి ఆ ఆఫీసరు కాస్తా ఒకనాటి మధ్యాహ్నం, బావ భోజనం చేస్తుండగా వచ్చాడు ఏ వూళ్ళో వాళ్ళని ఆవూళ్ళోనే వేస్తే, మొగమాటాలూ, తెలిసినవాళ్ళు కావడం, యిలాంటివన్నీ వుంటాయని, ఆఫీసర్లకు పైవూళ్ళవాళ్ళనే వేసారు. అందుచేత అత్తయ్యగారిది ఆవూరేఅయినా, ఆ వచ్చినాయన ముక్కూ మొగమూ. ఎవరికీ తెలియదు అత్తయ్యగారు యిల్లు

చూపిస్తుండగా, బావ గబగబా భోజనం ముగించుకొని వచ్చి నిల్చున్నాడు ఆయన యిల్లంతా చూశాడు. ఎక్కడా అద్దెకిచ్చిన జాడలేమీ కనపడ్డంలేదు. అత్తయ్యగారు తన పథకం పారినందుకు సంతోషిస్తుండగా పెరట్లోకివచ్చి రెండేసిగావున్న నీళ్ల గదులనూ దొడ్లనుచూసి ఒక్కరే వుంటున్నప్పుడు యిలా రెండేసి కట్టారెందుకు? అని అడిగాడు అనుమానంగా. బావకేం చెప్పాలో తెలియక తికమకపడుతుంటే అత్తయ్యగారు 'పదిమందికల వాళ్లం నాయనా! ఏదైనా కథాకార్యం వచ్చినప్పుడు అందరూ వస్తే తలతొక్కిడిగా యిబ్బందిగా వుంటుందని అలా కట్టించాం' అన్నారు ఆయన ఏమనుకున్నాడో, ఏమో, మొహంలో ఏ భావమూ కనపడనీయకుండా, గబగబా వెళ్లిపోయారు అత్తయ్యగారు తృప్తిగా నిట్టూర్చి, శాంతకు కబురుపెట్టారు.


వెంకట్రామయ్యగారు కుటుంబంతో సహా వచ్చారు. హాయిగా ఊపిరి పీల్చుకున్నట్టయిందాయనకు. శాంతా వాళ్ల పుట్టింటివాళ్లు పదిమంది కలవాళ్లు బాగా మోతుబరులు వ్యవసాయంతప్ప మరే వ్యాసంగమూలేదు. ఆరుగు రన్నదమ్ములూ కలిసేవుంటున్నారు. వాళ్లది లంకంత యిల్లు క్రిందంత అద్దెకిచ్చి మేడమీద, ఆ కుటుంబమంతా వుంటున్నారు. ఆయిల్లు వాకిలిచూస్తే అదో యిల్లులా అనిపించదు. ఎక్కడచూసినా, మనుష్యులూ సందడి అదో తిరణాల్లాలా వుంటుంది. అది వెంకట్రామయ్యగారికి అంతగా నచ్చదు. అందుకే ప్రశాంతగా వుంటుందని అత్తయ్యగారింట్లో అద్దెకుదిగారు. ప్రొద్దుట వచ్చిన శాంత పనులన్నీ పూర్తిచేసికొని మధ్యాహ్నం వాళ్లపేటలో జరిగిన తమాషాలు చెప్పడం ప్రారంభించింది.

'అత్తయ్యగారూ! మా పేటలో నరసింహంగారని పేరుమోసిన డాక్టరుగారుండేవారు. ఆయనపోయి రెండుమూడేళ్లయింది. వాళ్లింట్లో ఆయన భార్యా, పిల్లలు, ఒకభాగంలోవుండి, రెండుభాగాలు అద్దెకిచ్చారు. నీళ్ల పేట మొదటి యింట్లోకి ఆఫీసరు వచ్చేటప్పటికి, గబగబా తలుపులు తీసేసి, కూర్చున్నారు. ఆయన రాగానే 'అంతా మావాళ్లే! మా అబ్బాయిలు. ఎవరివంట వాళ్లే చేసుకుంటున్నాం. కావలసినవాళ్లం కాకపోతే తలుపులు, యిలా తీసేసి తిరుగుతామా?' అని అన్నారు. ఆయన సరేనని వెళ్లిపోతూ ఎందుకో వెన్కక్కుతిరిగి చూశాడు. అటు ప్రక్కభాగానికి 'సుందరామయ్య చౌదరి— బి. ఏ. బి. యల్' అనీ, యిటుప్రక్కభాగానికి, 'పురుషోత్తమశెట్టి, యం.ఏ, అనీ బోర్డులు కన్పించాయట. నరసింహంగారేమో బ్రాహ్మణులు ఆయన వాటికేసి తిరిగిచూసి చిరునవ్వు నవ్వుతూ 'ఇవేమిటమ్మా' అంటూ వెళ్లిపోయాడట. ఎంత జాగ్రత్తపడ్డా బోర్డులు తీసివేయడం మర్చిపోయి నందుకు, అంతా తెల్లబోయి, ఆ పైన హాయిగా అంతా నవ్వేసుకున్నారు. ఏమిటో మనబాధ మనదీ, వాళ్లడ్యూటీ వాళ్లది.

ఇంక మాయింట్లో చిత్రం వినండి! క్రిందంతా అద్దెకిచ్చాం కదా! అలాగే చెప్పారు. అబద్దాలాడడానికి ఒకరాయిద్దరా చెప్పండి! తర్వాత మేడమీది కొచ్చారు. మేమే వుంటున్నామని నిజంచెప్పినా నమ్మరే! ఆ స్నానాలగదులు, వంటిళ్లూ చూసి, అన్నదమ్ములం, వేర్వేరుభాగాల్లో వుంటున్నామంటే, పై అనుభవాన్నిబట్టి కాబోలు నమ్మలేనట్టు చూసి వెళ్ళిపోయారు. పన్ను ఎక్కువపడితే పడింది, నిజంచెప్పినా నమ్మలేదని మావాళ్లు బాధపడుతున్నారు'— అని శాంతయింట్లో పని చేసుకోవడానికి వెళ్లిపోయింది.

శాంతచెప్పిన సంగతులు వింటుంటే, శాంతతోపాటు నూకాల్డా పొట్టచెక్కలయ్యేటట్లు నవ్వువచ్చినా అత్తయ్యగారు కోప్పడతారని వూరుకున్నాం. వెంకట్రామయ్యగారికి రోజూ సాయంత్రంపూట అలా పార్కుకు వెళ్లే అలవాటు. ఆరోజు పార్కులో కూర్చొని రేడియోలో వస్తున్న వాద్యసంగీతం వింటూ, పరధ్యానంగా కూర్చున్నారు. ఇంతలో ఎవరో అమాంతంగా, ఆయనమీదపడి 'ఒరేయ్! వెంకూ! ఈ వూరొచ్చింది మొదలు, ఎక్కడికి వెళ్లినా, ఏ పనిచేసినా, కళ్లన్నీ నీకోసమే వెదుకుతున్నాయిరా! సమయానికి నీఅడ్రసు పారేసుకున్నాను. ఈ వూరొచ్చి, నిన్ను కలుసుకోకుండా వెళ్లిపోతానేమోనని ఎంత బాధపడ్డా ననుకొన్నావ్! పద! పద! హోటలు మెతుకులతో నాలిక చచ్చిపోయింది. పిండివంటలతో సహా భోజనం పెట్టింది ఒప్పుకోను. పెళ్లికి రాలేకపోయినందుకు నాకిప్పుడు నువ్వు నిజంగా విందుభోజనం పెట్టాలిరా!' అంటూ గట్టిగా కావలించుకున్నాడు.

వెంకట్రామయ్యగారు ఆశ్చర్యంలోనుండి తేరుకొని 'హాఁ! ఏ! నువ్వట్రా శాస్త్రీ! ఎవరో అనుకొన్నాను అలాగేరా! భోంచానికేం భాగ్యం! ఇంతకూ నువ్వు పూరేం పనిమీద వచ్చినట్టు? మా యిల్లిక్కడే! రెండడుగులు!' అంటూలేచారు. వెంకట్రా




తానొకటి తలిస్తే

మయ్యగారి వాక్యం పూర్తి కానేలేదు. శాస్త్రి చిరాకుపడుతూ 'స్వర్గానికి వెళ్ళినా సవితిపోరు తప్పదన్నట్టు! ఆపరా బాబా! ఇప్పుడుకూడా నా పని గొడవపెట్టకు! కాస్సేపు కులాసాగా కాలం గడుపుదాం పద! మీవాళ్ళంతా కులాసాయేనా?' అంటూ శాస్త్రి పేరుపేరునా అన్నీ అడుగసాగేడు. ఇద్దరూ మాట్లాడుకుంటూనే గుమ్మంలోకి వచ్చేసారు. వెంకట్రామయ్యగారు 'శాంతా! శాంతా!' అంటూ వీధితలుపు తడుతూ పిలుస్తున్నారు. శాస్త్రి ఆ యింటినిచూస్తూనే విస్మాంతపోయి 'ఒరే! యిదేమిట్రా! ఇదేదో మయసభలాగుందిరా! నిన్నమధ్యాహ్నం నేనీ యింటికి వచ్చాను. ఎక్కడా కాపరమున్న చాయలే లేవు! ఇప్పుడేమో యింత అర్ధాంతరంగా నువ్వు ప్రత్యక్షమయ్యావు! తోయిల్లా యింటి ముందు తోటా అందంగా ఉండడాన్ని యీ యిల్లు ప్రత్యేకంగా గుర్తుండిపోయింది. పోనీ, యివ్వాళే దిగేవనుకోవడానికి, యీ రోజు మంచిదికాదే! నీకా పట్టింపులు చాలా ఎక్కువకదా?' అన్నాడు.

వెంకట్రామయ్యగారు 'ఇంతకీ! నువ్వీపూరు 'హాల్యుయేషన్ ఆఫీసర్' క్రింద వచ్చింది?' అన్నారు అసలు రహస్యం పసికడుతూ. అప్పుడే హాల్లోకి వచ్చిన శాంతను, పాపనుచూస్తూ శాస్త్రి 'అయితే నా మూలాన్ని మీరు అజ్ఞాతవాసంలో వున్నారన్నమాట!' అన్నాడు. జరిగిన నాటకం యిద్దరూ గ్రహించారు. గట్టిగా పొట్ట చెక్కలయ్యేటట్టు నవ్వుకొన్నారు. కాస్సేపటికి తెప్పరిల్లి వెంకట్రామయ్యగారు 'పాపం! వీళ్ళు చాలా మంచివాళ్ళురా వీళయితే నన్ను కాస్త తక్కువపడేట్టు చూడు!' అన్నారు. శాస్త్రి విచారంగ మొహంపెట్టి 'వీళ్ళెందురా! వెంకూ! కాగితం అప్పుడే పైకి వెళ్ళిపోయింది. వచ్చేటప్పటికి నువ్విక్కడే వుండివున్నట్టయితే మన ప్రాణస్నేహాన్నిబట్టి, వీళ్ళ సహాయం చేసివుండును' — అన్నాడు.

అంతా వింటున్న అత్తయ్యగారు, తన అంతగా ఆలోచించి వేసిన ప్లాను పెద్ద వండుకు తెల్లబోయారు!

ప్రతివారము




ఎయిర్-ఇండియా

సివిలిజేషన్...!

వెనిరియల్ వ్యాధులు (సుఖవ్యాధులు) న్యూయార్క్‌లో విజృంభించి వ్యాధి మహాదశను దాటి మహమ్మారిలా వ్యాపించిందని, పోయినేడు 50,378 మంది ఈ వ్యాధిగ్రస్థులున్నారని, ఇందులో 32,600 గనేరియా వ్యాధులున్నాయని న్యూయార్క్ సిటీ హెల్త్ కమిషనర్ అన్నారట— సిఫిలిస్ అనే వ్యాధి సోకిన వారు 50 వేలయితే గనేరియా సోకినవారు లక్షా యాభై వేలట. ఇదంతా నాగరికత యిచ్చిన పారి తోషికం కదూ........

* * *

ఇటీవల తమిళనాడులో సంభవించిన కాటకం వల్ల సుమారు నూరు కోట్లు నష్టమట. ఇంత నష్టాన్ని లోగడెన్నడూ పొంది వుండలేదు. తమిళనాడు ముఖ్యమంత్రి ము. కరుణానిధి ఆ పద



విలోకి వచ్చి నూరు రోజులయ్యిందని యీనెల (జూన్) 2వ తేదీన ఉత్సవం జరుపుకున్నారు.

వసతిగృహంలో అమ్మాయి హత్య

వారణాసిలో దశాశ్వమేధ ఘాట్ వసతిగృహంలో ఒక రూములో మే 20వ తేదీ వుదయం ఒక రూములో 20 ఏళ్ళ అమ్మాయిశవం కనుగొన బడిందట. 19వ తేదీన ఒకవ్యక్తి వచ్చి చనిపోయిన ఆమె భర్తనని చెప్పి తన పేరు రాజమూర్తి అని గయనుంచి వచ్చానని రిజిష్టరులో రాశాడట. ఆ రోజు రాత్రి బయటికి వెళ్ళుతూ, "మా ఆవిడకి కొంచెం అనుకూలంగా వుంది. రూములోనే వుంటుంది.. నేను బయటికి వెళ్ళివచ్చేస్తాను. అని చెప్పి, ఆ దేపోత పోయాడట. తెల్లారి రూముకు తాళం చూసి, పోలీసులచేత రూముతలుపు తలుపుల కొట్టించి చూస్తే లోపల ఆమెశవం వుందట. ఆమె శరీరంమీద అనేకమైన గాయాలు వుండ డమేగాక ఏతమనేది పిడికిలిలో వెంట్రుకలు వున్నాయట. హంతకునితో ఆమె పెనుగులాడి వుండాలని అధికారులు అనుకుంటున్నారు.



పిల్లల్ని ఎత్తుకుపోయే ముఠా

నాగపూర్ స్టేషను ప్లాట్‌ఫారం మీద వజీర్ అనే ఒకతన్ని పోలీసులు అరెస్టు చేశారట. ఇతని చేతిలో ఒక చిన్నపిల్ల వుందట. ఈ పిల్లని ఎత్తుకు పోతున్న వేళానికి అతన్ని పట్టుకుంటే తనింతవరకు 30 మంది పిల్లలను ఎత్తుకు పోయినట్టూ, ఒక గ్యాంగుగా పని చేస్తున్న వీరు యీ పిల్లలను కలకత్తాలో అమ్మినట్టూకూడా నిబ్బరంగా చెప్పేశాడట—

* * *

నాసిక్ జిల్లాకు చెందిన మతిగావ్ తాలూకా ప్రాంతంలో ఒక కాలువ త్రవ్వడం వల్ల ఒక పది హేను మంది తమ పొలాలలో చాలా భాగాలు కోల్పో యారట. దీనికి నష్టపరిహారం అడిగితే ప్రభుత్వం లేదు పొమ్మందట. అయితే బొంబాయి హైకోర్టు వారు ఆ 15 మందికి 10 లక్షలు యివ్వవలసి నదిగా తీర్పు యిచ్చిన కాగితాలు ఆ కోర్టు సీలుతో వున్నవి భూమిని స్వాధీనం చేసుకుంటున్న అధికారి చేత వచ్చిందట. ఆ ప్రకారం డబ్బు వారికి యిచ్చే శారట. ఇది 1965 లో జరిగింది. అయితే— బొంబాయి కోర్టులో యిలాటి కేసేదీ నడవ లేదని, ఆ కాగితాలన్నీ నుద్ద తప్పుడు కాగితాలని ఈ కేసులో పెద్ద పెద్ద వారికి అందరికి వాటా వుండి వుంటాలని యిప్పుడు త్రవ్వకాల్లో బయట పడింది.

అన్న కుటుంబాన్ని నాశనంచేసిన తమ్ముడు!


భూమి తగాదాలో కోర్టు వారు తన అన్న పెరియసామి వైపే న్యాయం చేకూర్చినందుకు కసిబట్టి అతని తమ్ముడు అయ్యానార్ అనే అతను ఓ అర్థరాత్రి 12 గంటలకు లేచి, ఒకస్నేహితుని సహాయంతో నిద్రపోతున్న తన అన్నగారిని, అతని కుటుంబాన్ని సర్వనాశనం చేశాడట. అన్న పెరియసామిని, అతని భార్యను, వెణ్మణి, అల్లిరాణి, కమలా, సంపూర్ణం అని 17 ఏళ్ళ లోపు పిల్లలను, 13 ఏళ్ళచిన్నతంబి అనే కుర్రాడిని— వెరసి ఏడుగుర్ని చంపేసి,యింటికి వచ్చి నువ్వూ చిరంజీవులూ జాగ్రత్త అని భార్యతో చెప్పి పరారీ అయ్యాడట. ఇది సేలంకి చెందిన ఆత్తూర్ తాలూకా ఎన్నైకారన్‌పూయర్ అనే గ్రామంలో జరిగింది.

* * *

సేలంకు చెందిన యడంపల్లి ప్రాంతంలో వున్న ఒకగ్రామంలో ఒకాయన తన భార్యతో వచ్చిన తగువుతో మతిచెడి, ఆవేశం వచ్చి విషం కలిపిన అన్నం తన నలుగురు పిల్లలకూ పెట్టి తనూ తిన్నాడట. 9 నుంచి ఏడాదివరకు వయసున్న పిల్లలు చనిపోయాక అతనూ చని పోయాడట. ఇంతకూ ఆభార్యాభర్తలకు వచ్చిన మనస్పర్థ ఏమిటనేది తెలలేదు.

వరుణదేవునికి నరబలులు

మధ్యప్రదేశ్ లోని ఛాటిప్పూర్ ప్రాంతానికి చెందిన పాసారి అనే గ్రామంలో వానలు కురవటం లేదని, వరుణ దేవునికి 18 ఏళ్ళ, 15 ఏళ్ళ యిద్దరు బాలుర్ని బలి యిచ్చారట. 'ఈ యిద్దరి బాలుర నెత్తురు తాగి, మాకు వానలు కురిపించు వానదేముడా' అని మొక్కుకున్నారట ఓ ఆరు నెలల క్రితం రాజ్‌పూర్ జిల్లాలో ఒక కుర్రాణ్ణి బలియిచ్చినది మనమెరిగినదే!




మానసిక క్షోభ

మద్రాసు ఎనావరం పెదరాజనాయుడు వీధికి చెందిన 20 ఏళ్ళ సూర్య అనే వివాహిత తన జీవితంలో ఏర్పడిన మానసిక క్షోభను తట్టుకోలేక, బజారుకు వెళ్ళి పెట్రోలు కొనితెచ్చుకుని, మీాద పోసుకుని నిప్పంటించుకుందట. ఆమె మీాంచి లేచిన మంటలు ఆమెను, ఆమెయింటి పేగాక, పక్కనున్న మరో రెండు యిళ్ళను కూడా భస్మం చేసి మరీ చల్లారాయట.

* * *

చక్కని ఎత్తైన స్తనాలుండాలని ప్రతిస్త్రీకి కోర్కె వుంటుంది. అవి లేనివారు సమాజంలోనూ సమూహంలోనూ చాలా సిగ్గు పడుతుంటారని యీా సందర్భంలో ప్రతిస్త్రీ కనీసం కృత్రిమంగానైనా తన స్తనాలను ఎత్తైనవిగా చేసుకోవాలని ప్రయత్నిస్తుందని, యీా విషయం తనతో పెక్కుమంది స్త్రీలు చర్చించారని డాక్టర్ అర్మండ్ గివెన్ తెలియచేస్తూ తను యీా సమస్యకు పరిష్కారం కనిపెట్టానన్నారు. (క్లాస్టిక్ సర్జరీ)



ఒక రబ్బరు బెలూను (బుడగ వంటిది) తయారుచేసి, దానిలో ప్రత్యేకంగా తయారు చేసిన ద్రవ్యాన్ని పోసి, శరీరంలోనిరొమ్ము ఎముకకు రొమ్ముకు మధ్య అమర్చి, కావలసిన ఆకారంలో సరిచేస్తే చాలని, యీా విధానం వల్ల హాని ఏమీా వుండదని, స్తనాలకు స్పర్శజ్ఞానం ఏమీా తగ్గదని, తల్లులైన వారికి పాలు కూడా మామూలుగానే వస్తాయని అంటున్నారు. ఇది ఒక మాంట్రియల్ ముచ్చట— లోగడ స్తన కవచాలు కనిపెట్టిందీ ఆ ప్రాంతంలో కాదూ!

* * *

తనభార్య వద్దన్న కొద్దీ తనమాటను గౌరవించకుండా గుడికి చుట్టాలతో వెళ్ళిపోయిందన్న కోపంతో ఫెయ్యాజ్ అనె అతను తన భార్యను కాల్చి చంపేయడమే గాకుండా, అడ్డొచ్చిన విధవ వదినగారిని కూడా చంపేసి, తనూ కాల్చుకు చనిపోయాడట. ఇతని నలుగురు పిల్లలూ అనాధలై పోయారట. మహోబా (హామర్‌పూర్) లో యీా దారుణం జరిగింది.

* * *

లిటల్ క్విజ్ నెం 51 — 18 క్లూలు

1. మనం మనకోసమే జీవించడం విర మించుకొన్నప్పుడు మాత్రమే జీవనం సాహస/సంపత్తియుత మగుట కారంభమగును.

2. కల్పన లేకుండా సజీవత / దృష్టి వుండదు మరియు సృష్టి వుండదు.

3. సముద్రంవలెనే మానవ జీవన సత్వం అంతులేనిది / క్రియాశీలమైనది.

4. మనం చూస్తూవుండే సుఖాపులా మనలను ఆవరించి యున్నట్టి ఆనందాలు ప్రదర్శనములు, సుందరతా మరియు ఆకర్షణ ములతో నిండియున్న లోకం నిరంతర పరి వర్తన/అంతర స్పర్ధకు స్థానమై యున్నది.

5. ధనికుల అశకంటె బీదల భీతి ఎక్కువ ప్రబల శక్తివంతం. ఈ యదార్థం, విపత్తును సృజనశీల / సముదాయిక పురుషార్థానికి సహ కారిగా నుండచేస్తుంది.

6. మానవ ప్రకృతి ఎట్టిదైనా సరే క్రొత్త సంవత్సరం అనగా ప్రౌఢులకు ప్రార్థన, ప్రాయశ్చిత్తం, మరియు సమర్పణ/సంకల్పం అటులే పిన్నలకు దుస్తులు, కానుకలు, విరామం, మరియు మిఠాయిలు అయివున్నవి.

7. మన ఆదర్శాలు మనకార్యములను/అదృష్టాన్ని అదుపుచేసి మరియు నిర్ధారణచేస్తాయి.

8. వివిధత / ఏకత భారత దేశములో ఎంత విశిష్టతయై వున్నదో కళాక్షేత్రమందు తన అభివ్యక్తికంటె ఎక్కువగా ఏమాత్రమూ విశదంగా చెప్పబడలేదు.

9. ఉదాహరణ / అనుభవం శిక్షకుల ప్రవీణతల్లో ఒకటి భాష ప్రాముఖ్యత లేకుండా బోధించినప్పటికీ.

10. జీవనంలో మీ అత్యంత ముఖ్యమైన సంపత్తి మంచిఆరోగ్యం/వినోదం,దానినిరక్షించి నిలుపుకొనుట మీ ఉద్దేశ్యమై యుండవలెను.

11. మనకందరకు మానవతా / వినోద భావం ఉండుట సహజం.

12. ఆంతరిక శుద్ధత లేకుండా యథార్థమైన వినమ్రత / నైతికత వుండజాలదు.

13. వివేకం కాదు, కల్పన/నకలు చిన్న పిల్లల జీవనమును నడుపుతుంది.

14. న్యాయం/సహనం ఒక ఘనమైన సద్గుణం ఇది లోకమంతటా పూర్తిగా ఆచ రింపబడే యడల లోకమంతటిలో సగం కష్టాలు మాయమైపోతాయి.

15. పుష్పం మొదలుకొని మానవునివరకు ధరిత్రి మీదఉన్నివస్తువులు ప్రేమ లేక చింతనవిషయం, బౌద్ధిక ప్రయోజనం మరియు ఉత్సాహా/స్వామిత్వం విషయం అయి వుండగలవు.

16. అంతఃకరణతరుచుగా కవుల/పేదల హృద యంలో అత్యంతప్రకాశమానంగా వెలిగేజ్యోతి.

17. జీవి యొక్క భౌతిక జ్ఞానం శాశ్వత ఐక్యతను ఎన్నటికీ పునఃస్థాపితం/ప్రకటితం గావింప నేరదు.

18. ఆవశ్యకత/పని లేకుండా ఎవ్వరూ జీవించజాలరు.

No. 51: 18 CLUES

1. Life only begins to be an Adventure / Asset when we cease living it for ourselves.
2. Without imagination there is no Animation / Vision and no creation.
3. The spirit of life in man, like the sea itself, is Boundless / Restless.
4. The world we see around us, with its pleasures, shows, beauty and temptations, is a place of incessant Change / Conflict.
5. The dread of poverty is even a stronger urge than the hope o riches, and thi fact makes adversity an ally of Creative / Cumulative effort.
6. Human nature being what it is, New Year means prayer, penitence and Dedication / Resolution for the elders, as it means clothes gifts a holiday and sweetmeats for the younger people.
7. Our ideals control and determine our Deeds / Destiny.
8. The Diversity / Unity that is India is no-where more clearly felt than in her expression in the realm of art.
9. Example / Experience is one of the most potent of instructors, though it teaches without a tongue.
10. Your most important asset in life is good Health / Humour, and it should be your aim to preserve it.
11. All of us have an innate sense of Humanity / Humour.
12. Without inner purity there cannot be true Humility / Morality
13. Imagination / Imitation, not reason, rules the life of a little child.
14. A glorious virtue is Justice / Tolerance, and were it universally practised half of the woes of the world would disappear.
15. All things on earth from a flower to a human being, can be an object of love or contemplation an object of intellectual interest and an object of Passion / Possession
16. Conscience is a flame which often burns brightest in the hearts of the Poets / Poor.
17. Material sense will never Restore / Reveal the permanent harmony of being.
18. No man can live without Want / Work.

గమనిక: పై క్లూలు ప్రసిద్ధ గ్రంథకర్తల పుస్తకాలనుండి తీసుకోబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరు వేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు అఫిషియల్ సొల్యూషన్‌తో పాటు లిటల్ క్విజ్ పేజీలో ప్రచురించబడును.


ఒకవారం విపరీతం

వివాహితులకు స్కూలు

వివాహం చేసుకున్న జంటలకు లక్నోలో ఒక స్కూలు పెట్టి 'వైవాహిక జీవితమన్ననేమి? దాన్ని నిర్వహించుట ఎట్లు?' అని బోధన చేస్తారట. దీనివల్ల వారూహించిన లాభాలు ఏమిటో తెలియలేదు.

ఒకే కాన్పులో నలుగురు పిల్లలు

మధురకు చెందిన సులేఖా బీబీ అనే 38 ఏళ్ళ ఆవిడ ఒక కాన్పులో నలుగురు పిల్లలను ప్రస వించిందట. నలుగురు పిల్లలూ, తల్లీ ఆరోగ్యంగా వున్నారట. ఈమెకిది పదహారో కాన్పట. 15




కాన్పులలో పుట్టిన 15 మందిలో నలుగురు చనిపోగా 11 మంది వున్నారట. అజర్‌బైజాన్ (రష్యా) షహనాస్ అనే కార్మికురాలు ఒక కాన్పులో ముగ్గుర్ని ప్రసవించిందట. ఈమె యింతకుక్రితం 10 మంది పిల్లల తల్లట. రష్యాలో జనం తగ్గి పోతున్నారని బహు సంతతిని ప్రోత్సాహించడానికి పూనుకున్నారట. ఈమెకు చక్కని ప్రతిఫలం ముట్టుతుందన్నమాట.

* * *

స్కూళ్ళల్లో పిల్లలకు చెప్పే చదువులతో పాటు సెక్స్ పాఠాలు కూడా చెప్తున్నారని, రాను రానూ అసలు చదువు అడుగంటి పోతుందని, కామము, కామోద్రేకము, దాన్ని అణచుకోడం, నెరవేర్చుకోడం వంటి అసభ్యమయిన విషయాలు చెప్పడం అనవసరమని పిల్లల తలిదండ్రులు ఆ స్కూళ్ళ మీద విరుచుకుపడ్డారట. 'జీవిత రహస్యాలు' అనే పేర యీ పాఠాలు చెప్తున్నారట. 'మా అబ్బాయికి యీ పాఠాలు విశారం చెప్ప నక్కర్లేదు. కామోద్రేకం వచ్చినప్పుడు వీర్య నష్టం బలవంతంగా చేసుకోడం నేర్చుకోడానికా నా కొడుకును స్కూలుకు పంపేది' అని అడిగిం దట ఓ తల్లి. ఇది వాషింగ్టన్‌లో జరిగింది.

4 రూపాయలలో 3 బహుమతులు



ముఖ్యాంశములు

1. బహుమతి మొత్తము పెద్ద హెచ్చింపు
2. మొదటి బహుమతి రూ. 25,000/—
3. ఒకే దఫా రెండు పోటీలు
   బిగ్ (ఎ) & ఈజీ (బి)
4. మినిక్విజ్ క్లూల సంఖ్య తగ్గింపు
5. మినిక్విజ్‌లో 2 తప్పుల వరకు బహుమతులు
6. మినిక్విజ్‌లో "ఆల్ కరెక్టు" పంపిన ఒక్కొక్కరికి ఒక మర్ఫీ ట్రాన్సిస్టర్
7. ఎంట్రీ ఫారములో మార్పులు.

లిట్‌క్విజ్ నెం. 51 అధికార ఎంట్రీ ఫారము

ఆఖరు ముగింపు తేది 9-7-69 బుధవారం

ADDRESS: LITQUIZ No. 51, ALANKAR, BALARAM STREET, BOMBAY-7. (W B)

గమనిక: 1) ఒక్కొక్క కాలంలో మీరు వద్దనే పదమును కొట్టివేయండి. (2) ఒక కూపన్ మాత్రం పంపినచో ఇతర కూపనులను కొట్టివేయండి. (3) ఎంట్రీరుసుము M.O. ద్వారా పంపినచో, పోస్టాఫీసునుండిపొందిన M.O. రసీదును ఎంట్రీ ఫారమునకు జతపరచవలెను. M. O. రసీదు లేని ఎంట్రీలు నిరాకరింపబడును. (4) I. P. O. క్రాస్‌చేయవద్దు. అది లిట్‌క్విజ్ నం 51, బొంబాయి—7 వారికి చెల్లించునట్లు ఉండవలెను.

1 (A) Re. 1

1	ADVENTURE	ASSET
2	ANIMATION	VISION
3	BOUNDLESS	RESTLESS
4	CHANGE	CONFLICT
5	CREATIVE	CUMULATIVE
6	DEDICATION	RESOLUTION
7	DEEDS	DESTINY
8	DIVERSITY	UNITY
9	EXAMPLE	EXPERIENCE
10	HEALTH	HUMOUR
11	HUMANITY	HUMOUR
12	HUMILITY	MORALITY
13	IMAGINATION	IMITATION
14	JUSTICE	TOLERANCE
15	PASSION	POSSESSION
16	POETS	POOR
17	RESTORE	REVEAL
18	WANT	WORK

2 (B) Re. 1

1	ADVENTURE	ASSET
2	ANIMATION	VISION
3	BOUNDLESS	RESTLESS
4	CHANGE	CONFLICT
5	CREATIVE	CUMULATIVE
6	DEDICATION	RESOLUTION



3 (A) Re. 1

1	ADVENTURE	ASSET
2	ANIMATION	VISION
3	BOUNDLESS	RESTLESS
4	CHANGE	CONFLICT
5	CREATIVE	CUMULATIVE
6	DEDICATION	RESOLUTION
7	DEEDS	DESTINY
8	DIVERSITY	UNITY
9	EXAMPLE	EXPERIENCE
10	HEALTH	HUMOUR
11	HUMANITY	HUMOUR
12	HUMILITY	MORALITY
13	IMAGINATION	IMITATION
14	JUSTICE	TOLERANCE
15	PASSION	POSSESSION
16	POETS	POOR
17	RESTORE	REVEAL
18	WANT	WORK

4 (B) Re. 1

1	ADVENTURE	ASSET
2	ANIMATION	VISION
3	BOUNDLESS	RESTLESS
4	CHANGE	CONFLICT
5	CREATIVE	CUMULATIVE
6	DEDICATION	RESOLUTION

MINIQUIZ

2	ANIMATION	VISION
4	CHANGE	CONFLICT
6	DEDICATION	RESOLUTION
8	DIVERSITY	UNITY
10	HEALTH	HUMOUR
12	HUMILITY	MORALITY
14	JUSTICE	TOLERANCE
16	POETS	POOR
18	WANT	WORK

FREE TO ALL WHO SEND 4 COUPONS

ఈ క్విజ్ ప్రవేశమునకుచెందిన నిబంధనలను, షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాను. మరియు కాంపిటీషన్ ఎడిటరుగారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఆమోదిస్తున్నాను. ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/—. ఈ పూర్తి ఎంట్రీఫారము (4 కూపనులకు) ఫీజు రు. 4/—M. O. రసీదు/I.P.O./లిట్‌క్విజ్ క్యాష్ రశీదు/ప్రైజు కార్డు జతపరుస్తున్నాను. వాటి నెం.............................

51 (ASVP)

CAPITAL LETTERS

NAME..

....

ADDRESS ....

....

....

ఈ పూర్తి పేరమును కత్తిరించి పంపవలెను

బిగ్ & ఈజీ

గమనికలు * లిట్‌క్విజ్ వీక్లీ ఉచిత కాపీకై వ్రాయండి. * 30 పైసలు పంపిన 14 భాషలలోకి తర్జుమా చేసిన కాపీలు లభించును.
* 50 పైసలు పంపి, నెం. 1 నుండి 50 వరకు గల 865 క్లూలన్నియు గల కాపీ పొందండి.

ఆఖరు ముగింపు తేది. 9—7—69.
సొల్యూషన్ ఆంధ్రపత్రికః 13-7-69.
* సొల్యూషన్ వెంటనే పొందుటకు 10 పైసల స్టాంపు స్వంత అడ్రసుగల కార్డును వెంటనే పంపవలెను.

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

హెచ్. ఎమ్. షి.

వి. జి. ఆర్. బాలాసోర్, ఒరిస్సా

ఇంతవరకు మా ఒక్క ప్రశ్నకి మీరు జవాబు యివ్వనందుకు చాలా విచారిస్తున్నాం.

ఐయాం సారీ.

డి. వి. కె. సూర్యాపేట

రామలక్ష్మిజీ, '...కర్త'లని తెలుసు మరి మీరు '...భర్తలా?' దేనికి?

ఆచార్యా సృష్టికర్తనూ, కృతి భర్తనూ కూడా. దేని కేమిటి?..... 'గాయాలూ గేయాలూ' చదవ లేదా?!

కళ్యాణశ్రీ, కోయిలగుంట్ల

కథ రాయడానికి కలం చేతికి వచ్చేసరికి తలనొప్పి ప్రారంభం అవుతుంది. ఏం చేయాలో తోచటంలేదు...

కలంమాని పెన్సిలేనా పట్టుకొండి. కళ్లైనా టెస్టు చేయించుకొండి.

ఒకరు, తాడేపల్లిగూడెం

పిల్లి గడ్డి తిండం మీరు చూశారా?

ఆ పిల్లి గడ్డి (ఆవులా మేయదుగాని) కొరకుతుంది. తినకూడని ఏ పురుగునైనా తిన్నప్పుడు ఆ పదార్థాన్ని వెలికక్కడానికి మాత్రమే— యీ గడ్డి కొరకడం.

సి. ఏ. ఎస్. సికిందరాబాదు

జీవితకాలంలో ఒకరినొకరు సహాయంగా బ్రతకవలసిన స్త్రీ పురుషులు ఒకరిపై ఒకరు నిందలు మోపుకొనడం మంచిదా?

మంచిదని ఎవరంటారు? కాని స్త్రీపురుషులు కంప్లీటు కాదు. 'కాంప్లిమెంటరీ' అన్న సంగతి యీ నిందలు మోపేవాళ్లు ఎప్పుడో మరిచిపోయారు.

ఎస్. ఎస్. పిఠాపురం

ప్రపంచమంతా ఒకసారి చుట్టిరావాలని ఉంది. నాకోర్కె తీరుతుందంటావా? ఎలా?

అసలు ఛాన్సు వచ్చేలోగా 'మాప్ రీడింగు హాబీగా చేసుకుంటే' సరి. హాయిగా, సునాయాసంగా ప్రపంచం చుట్టవచ్చు.

టి. ఆర్. లక్కౌటిపేట

స్త్రీలచే ఆకర్షింపబడాలంటే...

వారి ఉనికిని గుర్తించకుండా ఉండడమే.

ఎస్. హెచ్. ఆర్. టిటగర్

నిజానికి అబద్ధానికి గల మధ్య దూరం ఎంత?

అసలు దూరం లేందే?!

యు వి ఎస్ విజయవాడ

ఇంగ్లీషులో పాపానికి 'సిన్' మరి పుణ్యానికి?

సరైన పదం లేదు 'వర్చ్యూ' అని చెప్పుకోవచ్చు.

ఎమ్. వి. ఆర్, అనంతపురం

నేను రచయిత కావాలని అనుకున్నాను. రచయితకు భావనాబలం ఉంటే చాలదు. వాటికి ఒకరూపాన్ని కల్పించి, మెరుగులు దిద్ది జీవం పోసిన దినమున అందరి మన్ననలు పొందినవాడు ఆ రచయిత రచయితగా గుర్తింపబడుతాడు. అటువంటి రచయిత కావాలంటే నేను ఏమిచెయ్యాలి? '! ? ... ;' మొదలైన గుర్తులు ఎలా ఎప్పుడు ఎక్కడ పెట్టాలన్నదీ తెలియక తికమక పడుతున్నాను.

అటువంటి రచయితకు కావలసిన హంగులు మీరే చెప్పారు కదా. పోతే ఆశ్చర్యార్థకాది గుర్తులు ఎలా ఎక్కడ ఎప్పుడంటారా?.. కొందరు 'రామారావు కూర్చున్నాడు!' ఆశ్చర్యం చేస్తే, 'కుంతీదేవి దుఃఖించింది.' నిరంతరం చేస్తున్నారు. మా వదిన లాంటి వాళ్ళు అంతా రాసేసి తోచిన చోట నాలుక్కామాలూ, రెండు కోలనులూ, ఫుల్‌స్టాపులూ పెట్టి ఊరుకుంటున్నార!.... మీ ఇష్టం మరి.

కె. ఎస్. డి, రేపల్లె

ఛలోక్తుల రామలక్ష్మిగారూ, కత్తిరింపుల చిత్రం అంటే ఏమిటి?

కాగితాన్ని మడతలు పెట్టి డిజైన్లు, బొమ్మలు వచ్చేలా పదునైన కత్తెరతో కత్తిరించిన బొమ్మలు.

ఎల్. ఎల్, సికింద్రాబాదు

దేశంకోసం మోసంచేస్తే పాపమేనా?

ఎవరికోసం చేసినా మోసం మోసమే కదా?

పి. ఆర్. ఆర్, సికింద్రాబాదు

...నారక్తం పంచుకున్న చెల్లెళ్ళ కంటె ఎక్కువగా ప్రేమించాను. కాని వాళ్ళిలా మోసం చేస్తారనుకోలేదు...ఇప్పటి నుండి స్త్రీజాతిపై నాకక్ష సాధిస్తాను. వాళ్ల అంతుచూచేవరకు వూరుకోను... స్త్రీగా మీరిచ్చే సమాధానం ఏమిటి?

తమరి ఛాలెంజికి హడలి చస్తున్నాను. ఇంత సమాధానం ఏం చెప్పను? అయినా, మనలో మన మాట. రక్తం పంచుకున్న చెల్లెళ్ల నిలాగేనా మోసం చేశారని కక్ష సాధిస్తాం? మీ ప్రేమించడమే చెప్పక చెప్తుంది— మీ స్వార్థాన్ని.

టి. ఎస్. వి, మిర్యాలగూడ

మరి మన ప్రపంచములో స్త్రీలు గొప్పా? పురుషులా?

ఒకరు లేక ఒకరు— ఎప్పుడూ గొప్పకారు.

పి. ఆర్. ఆర్, ఉంద్రాజవరం


నిరుద్యోగాన్ని మించిన నరకం లేదు. తృప్తిగా నవ్వలేం. తలెత్తి తిరగలేం. ఈ చదువులు చదివి అన్నిటికీ చెడినవాళ్లవుతున్నారు...

నిజమే. దూరాలోచన లేకుండా చదువులు చదవడంలో అర్థం లేదు. ఏం చేయదలచి డిగ్రీలకి ఎగబాకడం? మెకానికల్, టెక్నికల్ సైడు ఎంతో అవకాశం ఉన్నప్పుడు కూడా అవి చాలా తక్కువ రకానివన్నట్లు అంచాలిచ్చేనా డిగ్రీలకోసం కాలేజీలలో చేరుతారు. ఎంత త్వరలో వీలైతే అంత త్వరలో తమ కాళ్లపై తాము నిలబడాలన్న ఆశయం ధ్యేయంగా పెట్టుకుని అందుకు తగిన రీతిని తర్ఫీదు సందడం యువతకి గర్వకారణం అవుతుంది గాని నాలుగు డిగ్రీలుండీ నిరుద్యోగి అనిపించుకోవడం— మీరన్నట్లు చిన్నతనంగానే ఉంటుంది. 'చిన్న పనులు చిన్నతనం' అనే సంకుచిత మనస్తత్వం పోనంత కాలం— యువతకీ నిరుద్యోగపు నీడ తొలగి పోదు. కొత్త పుంతలు తొక్కగల చేవకల యువకులు కూడా గుమాస్తాగిరికో, డస్కుబల్ల ఉద్యోగాలకో ఎందుకు కట్టుబడి పోవాలి?

బి. వి. పి. ఆర్. సిని, బీహారు


అన్నపూర్ణమ్మింటిలో అన్నమే కరువాయనా? అన్నట్లు ఆంధ్రదేశంలో జీవనదులుండికూడ కూటికోసం ప్రజలు కోటి వేషాలేస్తున్నారు...

ఏం చేస్తాం? కూడు పండించే వారి సంఖ్య అతి స్వల్పం. తినేవారి సంఖ్య అత్యధికం అయితే ఏం చేస్తారు?... కోటి వేషాలు వేయక?


2 బాండ్లు
రు. 175 00
2 బాండ్లు
రు 175 00
మీడియం వేవ్
రు. 110.00
2 బాండ్లు
రు. 220 00
మర్ఫీ
3 బాండ్లు రు. 283 00
మోడలు టిటి0816
3 బాండ్లు
రు 415 00
మీడియం వేవ్ రు 125.00
మర్ఫీ ట్రాన్సిస్టరుకు కావలసినది, పెద్దసైజు బార్చి వెల్చు.
ధరలు ఎక్సైజు పన్నుతో సహా అమ్మకపు పన్ను అదనం.
ఉత్తమ శబ్దం, ఉత్తమ పరికల్పన, సముచిత మూల్యం
భారత దేశపు అత్యధునాతన ట్రాన్సిస్టరు కర్మాగారంలో తయారుచేయబడినది...
ప్రతి మర్ఫీ ట్రాన్సిస్టరు. రేడియో నిర్మాణంలో 20 సంవత్సరాల పరిశోధన. అనుభవం.
సాంకేతిక నైపుణ్యం ప్రతిబింబించే అత్యుత్తమ ట్రాన్సిస్టరే
75 వేలకుపైగా. విదేశాలలో అమ్ముడుపోయాయి మర్ఫీ ట్రాన్సిస్టర్లు, రేడియోలు.
వాస్తవానికిది. మర్ఫీయొక్క. ఉత్తమ కార్యశీలతకొక నిజమైన నిదర్శనం.
మర్ఫీ ఇంటిలో అందరి ఆహ్లాదమునకు!

విరిగిందేమిటి

విజయానంద్‌రాజు



■ 'గాంధీగారి కర్ర విరిగింది'

'మతి వుండే మాట్లాడుతున్నావా? ఆయనపోయి చాలా కాలమయ్యింది' ఆశ్చర్యపోతూ అన్నాడు అద్వైతాచార్యులు.

'నాకు తెల్సు నువ్వీమాట అంటావని' అన్నాడు మొదటాసామీ పంతులు.

'ఇరితకే నువ్వు చెప్పేదేదో సరిగ్గా చెప్పరాదూ రాజ్యాంగ చట్టం తెలుగులో అనువదించినట్లు చెప్పకపోతే' వినుక్కున్నాడు ఆచార్యులు.

'తొందరపడితే ఎలా? కాస్త నిదానంగా విను. గాంధీగారి కర్ర విరిగిందన్నానా! ఎక్కడ విరిగింది? ఏ గాంధీ గారిది? ప్రశ్నించాలని తెలీదూ?'

'ఓహో నువ్వు చెప్పావుగా యిక తెల్సింది. అసలు విషయం తగలడు.' మరోసారి వినుక్కున్నాడు ఆచార్యులు.

'మన మార్కెట్టు సెంటరుంది తెలుసా? ... ఆ సెంటరులో గాంధీగారి విగ్రహం వున్నమాట జ్ఞాపకం వుందా?

ఆ మార్కెట్టులో గాంధీగారి విగ్రహానికి చేతిలోవున్న కర్ర విరిగిపోయింది. బహుశా దశాబ్దం అయివుంటుంది. నేను చూస్తున్నది అయిదేళ్లనుంచి. యింత వరకూ ఆయన చేతిలో కర్ర బాగు చేయించి పెట్టిన నాథుడు లేకపోయాడు. ఆయన పేరుమీద అక్కడ చాలా జయంత్యుత్సవాలు జరిగాయి. నాలుగేళ్ల నుంచి దసరా నవరాత్రి వుత్సవాలు అక్కడే జరుగుతున్నాయ్. ఎలక్షన్లలో పెద్ద పెద్ద మీటింగు లక్కడే జరిగాయి. ఒకటేమిటి ఈ పట్టణంలో ఏ మీటింగయినా, ఏ కార్యక్రమ మయినా అక్కడే, కర్రలేక అవస్థపడుతున్న ఆ ముసలిగాంధీ బొమ్మ దగ్గరే జరుగుతూంటాయిగదా! పోయిన ఎలక్షన్లలో రంగులు వేయించేందుకు బద్ధకమో మరేమో తెలీదుకాని విగ్రహం పైనుంచి క్రింది దాకా వెల్ల వేసేశారు. దేశసేవ కర్పించిన ఆయన శరీరాన్ని చూస్తుంటే కళ్లు చెమ్మగిల్లక మానవు. మనవాళ్ళు వేసిన తెల్లరంగులో పాలిపోయిన గాంధీగార్ని చూస్తుంటే యిక ప్రాణం ఎంత గిలగిల తన్నుకుపోతోందో నీకేమయినా తెలుస్తోందా? ఆయనకాబట్టి సరిపోయింది. అదే ఏ హిట్లరో, ఏ లెనినో అయితే ఆలోకంనుంచే నిప్పులు కురిపించేవారు. పాపం శాంతిదూత గాంధీగారు కాబట్టి సరిపోయింది. పతులు రెట్టలు వేసినా భరిస్తున్నాడు. పుల్లాకులు ఎగిరి పడినా భరిస్తున్నాడు. అలాంటి వ్యక్తి చిహ్నానికి ఈ నాటి లోకంలో ఎలాంటిగతి పట్టిందో ఏ వ్యక్తయినా ఊహించావా ఆచార్యులూ?...' తనబాధ అంతా ఒక్కసారి వెళ్లగక్కుకున్నాడు పంతులు.

'గాంధీగారిమీద నీ కింత భక్తి శ్రద్ధలున్నాయని ఈ నాడే తెల్సింది నాకు ... సరే యింతకీ ఏంచేద్దా మంటావ్?'

'విరిగిన కర్రస్థానంలో మంచికర్ర

ప్రతిష్ఠ చేయడమే...'

'అదేమిటి మళ్ళా ప్రతిష్ఠ అంటున్నావ్ కొంపతీసి విగ్రహాన్నికూడా మార్చేద్దామనా నీ వుద్దేశ్యం ?'

'అబ్బే ఉచ్చారణ చక్కదనంకోసం అలా మాట్లాడాను. క్రొత్తకర్ర పెట్టడమే...'

'దీనికింత తతంగ మెందుకూ. మన ఛైర్మన్‌గారితో మాట్లాడితే సరి ...' తేలిగ్గా తీసి పారేశాడు ఆచార్యులు. గంభీరంగా మనసులో నవ్వుకుని ఛైర్మన్‌గారి దగ్గరికి వెళ్లడానికి ఓరోజు మంచిదని నిశ్చయించుకుని లేచి వెళ్ళిపోయారు ఇద్దరూ తమ నివాసాలకు.

* * *

ఆరోజు మంత్రిగారొస్తున్నారని బహిరంగసభ ఏర్పాటుచేశారు పందిరి అలంకారం, పందిరిక్రింద వేదిక అలంకారం ఈ రెండూ విద్యుద్దీపాల కాంతిలో ద్విగుణీకృతమై పోతున్నాయి శోభాయమానంగా. ఎప్పుడూ లేనిది రోడ్లన్నీ కళకళ్లాడి పోతున్నాయి. ఆ పట్టణమంతా కళకళ్లాడి పోతూనే వుంది. కాని ప్రేక్షకలోకంలో ఓ మూల నిల్చున్న పంతులుకిమాత్రం ప్రక్కనున్న కర్రవిరిగిన గాంధీగారి బొమ్మ దీనంగా కనిపిస్తూంది. మంత్రిగారి వుపన్యాసం సాగుతూనే వుంది. అయితే పంతులుగారి మనసు గాంధీగారి విగ్రహంమీదే వుంది. ఉపన్యాసంమీద మనసు లగ్నం కావటం లేదు. అయిదునెలల క్రిందట తనూ ఆచార్యులూ కలిసి విగ్రహంగురించి ఛైర్మన్‌గారి దగ్గర మాట్లాడిన విషయాలే జ్ఞప్తికి రాసాగాయి.

ఆనాడు;

'నమస్కారమండి శంకరయ్యగారు.'

'నమస్కారం...ఏమండి పంతులుగారిలా వచ్చారు...ఓహో ఆచార్యులుగారు కూడా వచ్చారు కూర్చోండి...ఏమిటి విశేషం' ఛైర్మన్ శంకరయ్యగారి ఆదరణ చూసి పైకి నవ్వకుండా వుండలేక పోయారిద్దరూ.

'గుళ్లో పూజలనీ బాగా జరుగుతున్నాయాండీ ఆచార్యులగారూ' ఖరీదైన సిగరెట్టు పొగ్గొ వదులుస్తూ అడిగారు శంకరయ్యగారు.

'ఏదో మీదయవల్ల' అనక తప్పలేదు ఆచార్యులు గార్కి.

'నాదేముందండి అంతా ఆ భగవంతుడిదే' చేయెత్తి భగవంతుని క్కాబోలు నమస్కరిస్తూ అన్నారు ఛైర్మన్‌గారు.

'అహా అలా అనకండి భగవంతుని దయతోబాటు మీదయ కూడా వుండాలి మాలాంటి వార్కి' నోరుమూసుకుని కూచోలేక శృతి కలిపాడు పంతులు. చిరునవ్వునవ్వి వదిలేశారు శంకరయ్యగారు తీవిగా.

ఊరికే కూర్చోవడం భరించలేక పంతులు నక్కిగిల్లాడు ఆచార్యులు, అసలు విషయం ఆరంభించు అన్నట్లు. గానకచేరీ ప్రథమ రిహార్సల్‌లా ఒక్కసారి కంఠం సవరించుకుని వాళ్లు మాట్లాడే విషయానికి నాందీ ప్రస్తావనగా అన్నాడు పంతులు.

'మీతో ఒక ముఖ్యవిషయం విన్నవించుకుందామనీ...'

'ఏమిటో చెప్పండి ...' కుర్చీలోంచి ముందుకి వంగాడు ఛైర్మన్.

'అదే మన మార్కెట్‌లో గాంధీగారి బొమ్మగురించి ...' మళ్లీ నసిగాడు అర్థం చేసుకుంటారేమోనని.

'ఊ. బొమ్మ ... ఏం చెయ్యాలి ? ఏమయ్యిందని ?' అడిగారు ఛైర్మన్‌గారు

నసగాడులూ క్రుంగిపోయాయి పంతులికీ, ఆచార్యులుగార్కి ఒక్కసారిగా — బొమ్మఅని చెప్తే చాలు మిగిలింది ఆయన అర్థం చేసుకుంటా రనుకున్నారా యిద్దరూనూ. అయితే ఛైర్మన్‌గారు కార్లలో సంచరించడం ఆయన దృష్టికి కర్ర విరిగిన గాంధీగారిబొమ్మ కనిపించదని గ్రహించలేక పోయారు ఆయన పెద్దవారు. ఆయనకంటే కిలాంటి అతుకుల బొమ్మలు, చెట్లక్రింద పనుస్తుండే జీవచ్ఛాయాలూ కనుపించవనీ వాళ్ళకేం తెలుసు. సినిమాలతోటీ, డిన్నర్లతోటీ, టీపార్టీలతోటీ కాలాన్ని అమూల్యంగా వాడుకుంటున్నామనుకుంటున్న పెద్దవాళ్లకి అసలు ఆకలంటూ ఒక పీడపిశాచం ఈ ప్రపంచంలో వుందని అది అర్భకుల్ని పట్టుకు పీడిస్తోందని వాళ్లకి తెలీదని వీళ్లిద్దరూ తెల్సుకోలేక పోయారు. మెత్తని పరుపులమీద కూర్చుని కారు కుదుపులుకూడా తెలీని ఆ పెద్దవాళ్లకి గతుకులరోడ్లూ అతుకుల బతుకులు వుంటాయని తెలీదని ... పంతులులాంటి బి. సి. నాటి మనుష్యులకి ఆధునికమనిషి మనస్తత్వాలు తెలీవు. ఎంతోమంది అర్భకుల నెత్తిమీద కాలేసి బలవంతులు పైకి పోదామని ప్రయత్నిస్తూ ... రని ఇంకా కొంతమందర్థం చేసుకోక పోతున్నారు. ఇది ప్రజాస్వామ్యం. స్వామి కాధికారంతో తమ తమ బాగోగులు ... వారు చూసుకోవడమే కాని ఒకళ్లకోసం అవస్థపడడం అన్నది లేదు.

'ఊ...బొమ్మ ఏమైంది?...' ఛైర్మన్ శంకరయ్యగారి పిలుపుకి ఈ లోకంలోకి వచ్చారు పంతులూ, ఆచార్యులూనూ. ఇంక పూర్తిగా బొమ్మగురించి చెప్పడం మంచిదనుకొని మొదలెట్టాడు పంతులు.

'గాంధీగారి విగ్రహానికి చేతిలో కర్ర విరిగిపోయి చాలాకాలమయ్యింది. వచ్చే నెలలో గాంధీగారి జయంత్యుత్సవాలు జరుగబోతున్నాయి. ఆ కర్ర బాగుచేయించి పెట్టి బొమ్మకి రంగులు వేయించి బొమ్మ చుట్టూవున్న చెత్త చెదారం తీయించేసి అక్కడ శుభ్రంచేస్తే బాగుంటుందని...'

'ఏమిటండి పంతులుగారూ మీరు చెప్పేది నేనా దృష్టిలో లేననుకున్నారా ?'

'అమ్మమ్మ ఎంతమాట...క్షమించండి మీ రలా వూహించుకోవద్దు. మీకు ఖాళీ లేదేమో మీరా పనిని ఎవరికేనా పురమాయిస్తారని...'

నసిగాడు పంతులు లోపల్లోపల ఎలా వున్నా పైకిమటుక్కు భక్తి శ్రద్ధలు చూపుతూ...

'ఖాళీ లేకపోవడ మేమిటండీ మన ప్రియతమ నాయకుని విగ్రహాన్ని బాగు చేయించడానికి వ్యవధి లేకపోవడమా! నేనే స్వయంగా దగ్గరుండి చేయిద్దా మనుకుంటున్నాను. చుట్టూ చిన్నపార్కు కట్టిద్దామనుకుంటున్నాను. దానికి తగిన హంగులన్నీ ఏర్పాటు చేశారు. వచ్చేవారం పని ప్రారంభ మవుతుంది' చిన్నగా పోజు యిస్తూ అన్నారు ఛైర్మన్‌గారు.

'మాకు తెల్పండి శంకరయ్యగారూ మీరు ప్రజాసేవలో ఎంత కష్టపడుతున్నదీ. మేము చాలా తొందరపడ్డాము గాంధీగారి బొమ్మగురించి. క్షమించండి!'

అవేశాడు పంతులు; ఆ వెంటనే ఆచార్యులు. సంభాషణ ముగింపుకొచ్చి ఎలాగో బయటపడితే చాలని వాళ్ల ఆలోచన. ఛైర్మన్‌గారు మాట్లాడుతున్నంత సేపు వీళ్లిద్దరి మొహాలు చిన్నతరహా వానజల్లు వచ్చినట్లు తడిసిపోయింది. అందుకని ఆ ఎంగిలి తుంపర్లను ప్రక్షాళనం చేసుకోడానికి యింటికివెళ్లి శుభ్రంగా స్నానం చెయ్యాలని వాళ్లబాధ.

'ఇక వెళ్లొస్తామండి శంకరయ్యగారూ... నమస్కారం' జంటగా కోరస్ పలికినట్లు పలికి బయటకు వచ్చారు పంతులూ, ఆచార్యులూను. ఛైర్మన్‌గారి కాంపౌండు గేటుదాటాక సిల్లీగా ఒకరి ముఖం మరొకరు చూచుకున్నారు, ఛైర్మన్‌గారి అదూకుడికీ, అమాటవారి పడుపుకూ కారణం ఏదేకదూ అన్నట్లు.

ఒరిగిందేమిటి

మొదట ఆచార్యుల కర్థం కాలేదు. పంతులు సీసా ఆకారాన్ని గాలిలో చూపిస్తే 'ఓహో' అన్నాడు.

* * *

ఆనాడు ఛైర్మన్‌గారి దగ్గర మాట్లాడిన మాటలు పంతులు హృదయంలో గింగురు మంటున్నాయి. గాంధీగారి విగ్రహానికి చేతిలో విరిగినకర్ర అలానేవుంది. సభాలంకరంకోసం కాబోలు సల్లటి కాగితం విరిగినకర్ర చుట్టూ అందంగా చుట్టి కొత్తకర్రని మరపింప జేసారు. మంత్రిగారి ఉపన్యాసం అయినట్లుంది. ఓళ్లో ఒక పెద్దమనిషి మాట్లాడుతున్నాడు: 'మన ఛైర్మన్ శంకరయ్యగారి కార్యదీక్ష, సేవా తత్పరత అనుపమానములు. మన స్టేజి మీదనున్న ఈ మంత్రిగారినుండి పుణికి పుచ్చుకున్నారా అనిపిస్తోంది. ఈ గురుశిష్యులిద్దర్నీ చిరకాలం చిరంజీవిగా వుండేట్లు ఆశీర్వదించమని భగవంతుణ్ణి వేడుకుంటున్నాను. దుమ్ము ధూళితోవున్న మన వూరికి సిమెంటురోడ్లు భాగ్యం ఎక్కడిది? మన ఛైర్మన్‌గారి చలవే! మన పట్నానికి ట్యూబులైట్లు విద్యుద్దీపాలు పెట్టిందెవరు? మన ఛైర్మన్‌గారే!' ఆలైట్లు ఒక్క పున్నమినాడే వెలుగుతాయని బహుశా మరచిపోయుంటాడా పెద్దమనిషి' చిన్నగా తనలో తను కామెంటరీ యిచ్చుకున్నాడు పంతులు. 'బీద విద్యార్థుల సత్రము ఎవరిచలువ!'


'ఎవరి చలువైనా అన్నతము మున్సిపాల్టికీ, సాధువులకీ ఆట పట్టుగావుండి పొరబాటునకూడా పోపువాసన వినిపించదనీ తెలీదు కాబోలా పెద్దమనిషికి' గొణుక్కున్నాడు పంతులు తనలో తను.

'అధికంగా రేషనుబియ్యం స్టోరులు లేచి ప్రజలకి అందుబాటులో వున్నాయి. ఆ చలువంతా యిూయనదే మన ఛైర్మన్‌గారిది!

'పీడిమొహం తగలెయ్యా! రేషను కొట్టులో బియ్యం తినేకంటే పస్తులుండడం మంచిదని నిన్న నాతోఅన్న పెద్దమనిషి ఈరోజా...ఏమిటి మతిదాని పోలేదు కదా' భగ్గున మండిపోతున్న హృదయాన్ని జోకొట్టాడు పంతులు.

'మన పట్టణంలో కాలేజీ వస్తుంది... వస్తుందని మురిసిపోయిన మనకి నిరాశ మిగిలిందని చెప్పడే ఈ పెద్ద మనిషి' పంతులు హృదయం గోలపెట్టింది.

ఆ పెద్దమనిషి ఛైర్మన్‌గార్ని మధ్య మధ్య మంత్రిగార్నీ ఏవేవో చెప్తూ పొగిడేస్తున్నాడు. అతని వాక్ప్రవాహానికి అడ్డులేనట్లుంది. అది స్వతసిద్ధమైన ఆవేశమో, లేక... ప్రభుత్వం నిషేధించినా పబ్లిక్ మార్కెట్‌లో తేరిగ్గా దొరుకుతున్నదాని ప్రభావమో! క్షణక్షణానికీ ఆ పెద్దమనిషి ఆవేశపడుతున్నాడు. అనేకం సందర్భ రహితంగా వున్నాయి. అసభ్య లక్షణాలున్నాయి. 'సభామర్యాద' అన్న పదాని కసలు అర్థం లేకుండా పోయిందక్కడ. ఉపన్యాసానికొక పద్ధతీ మొదలూ తుదీ లేదు. ఏదో మాట్లాడుతున్నాడు. మాట్లాడుతున్నాడనే కంటే వాగుతున్నాడంటే బాగుంటుంది. ప్రేలుతున్నాడంటే యింకా బాగుంటుంది. యిక వినలేక




పోయాడు పంతులు. భారంగా క్రణత నొక్కుకుని బయల్దేరాడు ఊహాలు విచి త్రంగా మదిలో మెదులుతున్నాయి.

ప్రజాస్వామ్యం ...ప్రజలదే అధికారం. ప్రజలే పాలకులు. నీతి న్యాయం, చట్ట పాలనాధికారంలో కన్నులు కనిపించవు. ప్రజలకోసం పాటుపడేకంటే పవిత్రత కోసం ఏడ్చేకంటే. జేబులు నింపుకోడం కోసం జాగరూకతతో నిమగ్నులయ్యారు. భగవంతుడు సృష్టించి కేవలం గాలి నీరుతో బ్రతుకుతున్న అనేకమంది, జీవులైనా నిర్జీవులుగా వుండి తిండిలేక మలమల మాడుతూ ఆకలిబాధకు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న అర్భకులని పించే బీద ప్రజలు వీళ్ళకి కనుపించరు. వీళ్ళ ఎత్తయినమేడల నీడల్లో తలదాచు కొంటున్న నిరాశ్రయులు, వాళ్ళకి కనుపించరు. ప్లిమత్ కార్లలో వెళ్ళిపోతున్న మహాంధులకి కుంటితో నేల దేకుతున్న నికృష్టజీవుడు కనిపించడు. పైవాళ్ళ చూపులు పైపైనే వుంటాయి. కష్టించి పనిచేసి అంతమాత్రమే ఫలితం పొంది నిరాశ చెందే శ్రమజీవులు వాళ్ళ దృష్టిలోకి రారు. రెక్కలుముక్కలు చేసుకొని ప్రకృతి మాతను మానవజీవితానికి కనుగుణమైన స్థితిలో రూపకల్పన చేస్తూ 'కేవలం కూలివాడి బ్రతుకుగా బ్రతుకుతున్న శ్రమ జీవుని బ్రతుకు గురించి ఒక్కసారి కూడా యోచించరే పెద్దవాళ్ళు. హుఁ...వాళ్ళకీ వీళ్ళకీ పొంతన కుదరదు. ఇవి రెండూ సమాంతర రేఖలు. యివి రెండూ అన్వ యించుకోవు. ఒకనాటికైనా ఆ సమాంతర రేఖలలో ఒకరేఖ వక్రరేఖగా మారాలి. మారుతుంది. అప్పటిదాకా ఈ అనుభ వాలు తప్పవు. ప్రజలే ఎప్పటికైనా దీన్ని తీర్చిదిద్దాలి.

'ఇంక ఆలోచించకు' బలంగా మనసును కట్టేశాడు పంతులు.

ఎదురుగా గోపాలస్వామిగుడి అరుగు మీద కనుపించాడు ఆచార్యులు. నవ్వుతూ పంతులి వాలకంచూసి అన్నాడు:

'జరిగిందేమిటి?' అని. అదే ప్రశ్న తిరిగి వేశాడు ఆచార్యుల్ని. పంతులు పేలవంగా నవ్వుకుని యిద్దరూ చెరోవైపు వెళ్ళి పోయారు.




నిజానికి తొండలు బల్లులు విష జీవులు కావు. అంటే వాటి కాటు వల్ల మనకు మరణం సంభవించదు (అంతేకాదు. బల్లిపడిన ఆహారం విషం అని ప్రతీతి ఉంది. అది కూడా శాస్త్రీయంగా రూఢి కాదు) కాని హెలోడెర్మ అనే అమెరికా తొండ మాత్రం విషజీవిగా చెప్పకోవాలి. ఇవి మెక్సికో ఆరిజోనా ఎడారుల్లో ఉంటాయి. దీన్నే 'గిలా మాన్‌స్టర్' అని అంటారు.

వీటి విషయంలో కొట్టవచ్చేట్టు కనబడేది, వాటి వర్ణవిశేషం. ఎరుపు, తెలుపు, నలుపు, నారింజపండు వర్ణాల పూసలవంటి నిర్మాణాలలో అలంక రింపబడిన అందమైన చర్మం దీని సొత్తు. కాని నడక వికారంగా ఉంటుంది. శరీరం పుష్టిగా కనబడు తుంది. తోక చాలా దుబ్బుగాఉంటుంది. ఈ తోకే దీని ఆహారం అన్నా తప్పు లేదు — కొరికి తింటుందని కాదు దానిలో క్రొవ్వు నిలవఉంటుంది. నెలల తరబడి ఆహారం లేకపోయినా దాని లోని క్రొవ్వు గ్రహించి గడిపేస్తుంది.

పాముకు విషం, పై దవడనుంచి వస్తుంది. కాని దీనికి క్రింది దవడ లోంచి స్రవిస్తుంది. పైగా విషం దంతాలలోంచి సునాయాసంగా ప్రయాణించేసే ఏర్పాటు. పాముల్లోలాగా లేదు. హెలోడెర్మ కరచినప్పుడు, తలక్రిందులుగా తిరుగుతేనే తప్ప, విషం గాయంలోకి సులభంగా ప్రవేశించదు. దీని విష ప్రభావం వల్ల మనుష్యులకుకూడా మరణం సంభవిస్తుంది.

ఇతరజీవుల గ్రుడ్లు తిని ఇది బ్రతుకుతుంది. తనుమాత్రం 10, 12 గ్రుడ్లుపెట్టి, గోతుల్లోఉంచి, సురక్షితంగా ఇసకతో కప్పి జాగ్రత పడుతుంది!

—జమ్మి కోనేటిరావు.



వారఫలం

27-6-1969 శుక్రవారం మొదలు
3-7-1969 గురువారం వరకు

మేషం: వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృషభం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. పోటీ వారిలో గౌరవం బాగా ఉంటుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. ఆందోళన కలుగు తుంది. వారం అఖరులో తిరిగి అనుకూలత లభిస్తుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిధునం: ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం అఖరులో అనుకోని చికాకులకు గురి కాగలరు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

కర్కాటకం: వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. పోటీవారితో మాట పట్టింపులు తగవు. ప్రయాణాలు కొంచెం శ్రమ మీద ఫలిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధు మిత్రులను కల్సుకొంటారు.

సింహం కొన్ని వ్యవహారాల్లో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆడంబరంకోసం వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు:— దైవకార్యాలు నెరవేరుతాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

కన్య: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. అర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. స్థిరాస్థి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

తుల: భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. పోటీ వారిలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయాణంద్వారా కార్యసాధన చేయగలరు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృశ్చికం: ఇదివరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన చికాకులు తొలగి పోతాయి. వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేయగలరు. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

ధనుస్సు: అన్ని వ్యవహారాల్లోను అకస్మికంగా చికాకులు యేర్పడతాయి. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. వారంమధ్యలో వ్యాపారంలో నూతనావకాశాలు లాభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

మకరం వృత్తిలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారంమధ్యలో అకస్మికంగా చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. అధికవ్యయం జరుగుతుంది. వ్యాపారంలోమీ ప్రయత్నాలు ఫలించగలవు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. వారం అఖరులో చికాకులు యేర్పడతాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు— బంధువులకు సహాయంచేస్తారు. శుభ కార్యాల విషయంలోఅభివృద్ధిని సాధించగలరు.

మీనం: వృత్తివ్యాపారాల్లో మీకార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ప్రయాణంద్వారా కార్యసాధన చేయగలరు. రావలసినడబ్బు సమయానికి అందగలదు. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

స్త్రీలకు—సంతోషకరమైన వార్తలను వింటారు. విలాస వస్తువులు కొంటారు.

—మహేష్

భూనందుని కథ



క్షేమేంద్రుని
బృహత్కథా
మంజరి కథలు
అనువాదం: తిరుమలరామచంద్ర

విభూతివసువు భూనందునితో పాటు కాశ్మీరదేశం చేరాడు. అక్కడ శారికా కూటం దర్శించి, యథావిధిగా పూజించాడు. వితస్తా నదీతీరానికి వెళ్ళాడు. తన మంత్రపు ఆవాలు చల్లాడు. నదీజలాల లోని పాతాళద్వారం తెరచుకుంది. దానిలో రాజుతోపాటు ప్రవేశించాడు.

ఐదునాళ్ళపాటు చీకటిలో నడవవలసి వచ్చింది. అయినా, వారు అలసట అని లెక్కచేయకుండా నడిచి, చీకటి గుహద్వారం దాటి పాతాళగంగను సమీపించారు. పాతాళ గంగ పాతాళలోకంలో వుండే నాగరాజయిన ఆదిశేషుని తెల్లటి కాంతిలాగ వెలిసి పోతూంది భూమిమీద ప్రచండమార్తాండ తాపానికి కరిగిపోయిన భర్గపర్వతం అట్టడుగు కరిగి పారుతున్నట్టు, స్ఫటిక శిలే ద్రవించి ఒక మొత్తంగా ప్రవహిస్తున్నట్టు, నయనానందకరుడైన చంద్రుడు కృష్ణపక్షంలో ఎక్కడికి వెళ్ళుతాడో కనుక్కుందామని వెదుక్కుంటూ పాతాళానికి వచ్చిన వెన్నెలవాక లాగను, రావణునికి భయపడిన లక్ష్మి తనకు తానై ఆలింగనం చేసుకోగా ఆనందించిన శేషశాయి అందాల నవ్వులలాగను వున్నది పాతాళగంగ.

అందరూ పాతాళగంగలో స్నానం చేశారు. అలసట తీర్చుకొన్నారు. తర్వాత చాలదూరం నడిచారు. అక్కడవారికి బంగారు తామరలు పూచిన వెండికొలను కనిపించింది గట్టుమీది చెట్లేమో రత్నాలవి. బంగారు పిట్టలు కలకల రావం చేస్తున్నాయి విధి అపూర్వ విన్యాస చాతుర్యం తెలిపే రంగురంగుల ఆకులతో ఆ చెట్లు చాల అందంగా ఉన్నాయి.

ఆ కొలను గట్టులోనే ఒక బంగారు మేడ వుంది. అది మేరు పర్వతం శిఖరంలా మెరిసిపోతూ వుంది. అక్కడ విభూతివసువు, భూనందుడు మొదలయిన వారంతా హాటకేశ్వర నామధేయుడయిన శివుణ్ణి బంగారు తామరలతో పూజించారు. అక్కడ వారికొక పగడపుచెట్టు కనిపించింది. దాని కొమ్మలు బంగారువి పెద్ద పెద్ద పండ్లు వేలాడుతున్నాయి. ఆ చెట్టు మరేదో కాదు; విఘ్నరాజయిన హేరంబుడూ ఆ పండ్లు ప్రసన్నాలు.

విభూతివసువు ఉమ్మలలో ఒకదా

శిశకొద్దీ ఒక పండు తెంపుకొని తిన్నాడు. వెంటనే రాయయిపోయాడు; రెండవవాడు తిన్నాడు; పండులాగ మారిపోయాడు. విభూతి వసువు తక్కిన శిష్యులను వారించాడు కష్టంమీద. సునంద మహారాజు కూడా వారిని నివారించాడు.

అక్కడినుండి వారంతా బయలుదేరి ముందుకు వెళ్ళారు. బంగారు ప్రాకారం వున్న ఒక పట్టణం అగపడింది. ఆ ప్రాకార ద్వారంముందు రెండు పొట్టేళ్ళు ఒకే రూపంగలవి వున్నాయి. అవి ఎవరెవరూ పట్టణంలో ప్రవేశించకుండా కుమ్మివేస్తాయి. విభూతి వసువు తనవద్ద వున్న మంత్రదండంతో ఆ పొట్టేళ్ళను చంపివేశాడు; అందరూ పుర ప్రాకారంలో ప్రవేశించారు

లోపలి నగరం రత్నాల అరుగుల ఇళ్ళతో, అరుగులమీద అందమైన బొమ్మలతో, వైడూర్యస్తంభాల మీద బంగారు జాలర్లతో, మెరిసి పోతున్న ఆయుధాలు పట్టుకుని భటులు కాపలా కాస్తున్న గోపురాలతో వెలిగి పోతూంది. విభూతి వసువు ఒక్కక్షణం మాణిక్యపు తీగల తోటలో విశ్రాంతి తీసుకొన్నాడు విఘ్న నివారణార్థం విఘ్నరాజును పూజించాడు.

ఇంతలో ద్వారం తలుపులు తెరచుకొన్నాయి. లోపలినుంచి చేటికలు గుంపుగ వచ్చారు. విభూతి వసువు వారిని అడిగి తెలుసుకొన్నాడు పట్టణ స్వర్గం ఏదని పట్టణం దానవకన్యలయిన ...దేనిది దానిలో ప్రవేశించారు ఆ పట్టణం మన్మథునికి రణక్షేత్రంలాగ వుంది. అక్కడ తామర కన్నుల దానవేంద్ర కన్యలు కనిపించారు. వారు మండలాకారంగా కూచుని ఏవో వినోద సల్లాపాలు చేస్తున్నారు వారి నిగనిగలాడే చెక్కుటద్దాలలో పరస్పరం ముఖాలు ప్రతిబింబిస్తున్నాయి.

అక్కడ సునందునికి తను స్వప్నంలో చూచిన కన్య కనిపించింది. ఆమె ధరించిన రత్నభూషణాలు ఆమె శరీరానికి ఆచ్ఛాదనంగా కనిపించాయి. ఆమె చెవిలో విలాసంగా పెట్టుకొన్న కలువపూవు ఆమె కడకంటి చూపు చెలువంలాగ, ఆమె మెడలో వేసుకొన్న ముత్యాలదండ ఆమె చిరునవ్వు కాంతిలాగ, ఆమె అలదుకొన్న అంగరాగం లావణ్యానికి పునరుక్తిలాగ కనిపించాయి. ఆమె దేహమనే ఉద్యానంలో వయోమదమనే నెమళ్ళు చిందులొక్కుతున్నట్టుంది. తారుణ్య తరంగాలతో విలాసమనే హంసలతో సరసమైన తరంగిణి లాగను ఉన్న ఆ మృగలోచనను చూచి భూనంద భూపతి మలాకమూరు ఆశ్చర్య పడ్డాడు. ఒళ్ళంతా చెమటలు పట్టాయి. దానిని చూడగా మన్మథుడు అతనికి అభిషేకం చేసినట్టుంది.

ఆస్వప్నసుందరి భూనందుని చూచింది. నెమ్మదిగా, మధురంగా దంతకాంతులతో నవపాతాల చంద్రికలను చూపుతున్నదా అన్నట్టుగా ఇలా అన్నది : 'దేవా, నాకోసం చాల శ్రమపడ్డావు క్షమించు అయినా, క్షమించమని అడగడం ఎందుకు ? సత్పురుషులు తప్పుచేసిన వారినికూడా అనుగ్రహ దృష్టితో చూస్తారు.' ఇలా అని ఆ సుందరి మన్మథుడు తక్షణం తన విల్లును కదలించినట్టు తన కనుబొమల విలాసంతో తనదాసీని ఆదేశించింది. తన స్వామిని ఇంగితం తెలిసిన ఆదాసి, అతనిని పాన్నక్రీడకోసం తామరకొలను తీరానికి పిలుచుకొని వెళ్ళింది.

అక్కడ భూనందునికి ఒక బావి కనిపించింది అది రక్తంతో నిండివుంది. దానిచుట్టూ మూలుగు పడి, తొక్కిసలాటలో బురదయి పోయింది. దానిచుట్టూ వున్న చెట్లకొమ్మలకు మనుష్యుల కళేబరాలు వ్రేలాడుతున్నాయి. ఆ దాసి ఒక రత్నాల గిన్నెను ఆ రక్తపుబావిలో ముంచి, 'తాగండి' అంటూ భూనందునికి ఆపాత్రను అందించింది.

భూనందుడు జుగుప్సతో ముడుచుకుపోయి, ఆ రక్తం తాగలేదు. 'తాగకపోతే అశుభం తప్పదు' అని ఆ దాసి చాలసార్లు చెప్పింది.అయినా, భూనందుడు ఆ పానీయం తీసుకోలేదు.

ఆ దాసీది రత్నపాత్రను అతని తలమీద కొట్టింది. అతనిని మరొక బావివద్దకు పిలుచుకొనివెళ్ళి, దానిలో తోసింది. అది మంచినీటిబావి. ఆ బావిలో మునిగిన రాజు భూలోకంలోవున్న కూర్మసారమనే సరోవరంలో తేలాడు. అంతా స్వప్నంలో కనిపించినట్టుగా అతనికి తోచింది. విధి ప్రాప్తమయినది అంతా తలుచుకొని, పశ్చాత్తాప పడ్డాడు. నీటిని ఘూత్కరిస్తూ గట్టుచేరాడు.

కాని, అసురపురికి వెళ్ళివచ్చినందువల్ల అతనిదేహం అపూర్వమయిన వాసనతో గుమ గుమ లాడింది—ఆ వాసనకు అతనిని తుమ్మెదలు ముసురుకొన్నాయి కామాగ్నికి నల్లబడిన బొగ్గు కణికలలాగ, మన్మధుని విల్లునుంచి వదలబడిన బాణాలలాగ అవి అతనిమీద పడ్డాయి. అతడు చేతులు ఎత్తి వాటిని తోలుతూనే వున్నాడు. కాని, అవి వదలలేదు.

అప్పుడొక మునికుమారుడు ఆ దారినిపోతూ ఇదంతా చూచాడు. దివ్యదృష్టితో నిజం గ్రహించాడు. అతనికి దయకలిగింది. 'రాజా, వైక్లబ్యం పొందకు. ఈ జింక తోలు తీసుకొని కప్పుకో. తుమ్మెదలు కుట్టవు నీవు ఒక్కపొద్దుండి సమదృష్టితో కారణత్రయిని (త్రిమూర్తులను) ఆరాధించలేదు. అందువల్ల నీకు విఘ్నాలు కలిగాయి. బ్రహ్మవిష్ణు మహేశ్వరులను అభేదదృష్టితో ఆరాధించడం వల్లనే, నీకు త్వరలో నీ ప్రియురాలయిన అసురకన్య లభిస్తుంది.' అని ఊరడించాడు.

భూనందుడు మునికుమారుని మాట విన్నాడు. అతడు చెప్పినట్టు చేశాడు; విఘ్నాలు తొలగి పాతాళలోకం చేరాడు. అక్కడ పూర్ణేందు వదన అయిన అసుర కన్యను కలుసుకొన్నాడు. మన్మథుడు అనుగ్రహించిన విలాస మహోత్సవంలో ఓలలాడాడు.

శరీరం నష్టం కాకుండా ఉంటే, ఎప్పటికైనా మనుష్యుల మనోరథాలను విధి పూరిస్తాడు. అందువల్ల పరితపించడం వ్యర్థం.

శ్రీదర్శనుడు మిత్రుడు ముఖరకుని మాటలు విన్నాడు. అతనికి మనస్సు కుదుటబడింది. మంచిబుద్ధివానిమాట, చిల్లగింజ మురికినీటిని తేర్చినట్టు కలత పడిన మనస్సును తేర్చుతుంది.

(ఇంకా వుంది)



ఒక్క వారంలో నా ముఖం ఎంతో స్వచ్ఛంగా, మృదువుగా అందంగా అయింది!

పాండ్స్ 7-రోజుల చారుచర్య

అమోఘంగా మార్చింది నా ఛాయను

వాడిపోయి కాంతిహీనంగావుండే నా ముఖాన్ని చూసుకొని నాకే విసువుపుట్టింది ఎన్ని ప్రయత్నాలు చేసినా లాభంలేదనిపించింది-సునిల్ నాకిచ్చే విందుకు 8 రోజులే గడువు నిరాశచేసుకున్నాను! ఇంతలో పాండ్స్ 7 రోజుల చారుచర్య ఎంత అమోఘంగా పనిచేసిందో అనిసునిత చెపుతూవచ్చేవిషయం అకస్మాత్తుగా జ్ఞాపకంవచ్చింది— ఒకసారి వాడిచూద్దామని నిశ్చయించుకున్నాను

చారుచర్య-దాని ప్రత్యేకత

ఒక్క వారంరోజులపాటు ప్రతీరోజూ రాత్రిపూట నా ముఖానికి పాండ్స్ కోల్డ్‌క్రీమ్ రెండేసిసార్లు పట్టించాను మొదటిసారి ముఖంమీద చేరిన దుమ్ము మేక్-అప్‌ను తొలగించడానికి పట్టించాను

రెండవసారి పట్టించడంలోనే ఉంది సౌందర్య రహస్యము

నా ముఖానికి రెండవసారి క్రీము పట్టించాను—ఇదే సౌందర్యానికి కిటుకు! క్రీము చర్మములోకి లోతుగా ప్రవేశించి సబ్బు నీరు శుభ్రపరచలేని ఇరుగుపడివున్న మురికిని తొలగిస్తుంది నా ముఖంలాగే నీదీ అతి సుకుమారంగా మృదువుగా జీవకళ ఉట్టిపడుతూవుంటుంది!

నిజంగా ఆనాటి ప్రత్యేకవిందు దిగ్విజయమే నా ముఖం అంతకళగా అందంగా ఎప్పుడూ చూడలేదని సునిల్ అంది! నాటినుంచి ప్రతీరోజూ రాత్రిపూట పాండ్స్ కోల్డ్‌క్రీమ్ రెండు సార్లు రాసుకోటం అభ్యాసం చేసుకున్నాను ఈ రాత్రే మొదలు పెట్టండి పాండ్స్ 7-రోజుల చారుచర్య మీ ముఖం కూడా మృదువుగా అందంగా అవుతుంది!





పాండ్స్ కోల్డ్‌క్రీమ్ -ప్రపంచంలో బాగా అమ్ముడుపోతూన్న చర్మాన్ని శుభ్రపరచే క్రీమ్

P 4958

చెస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమిత బాధ్యతలతో యు ఎస్ ఏలో స్థాపితము)

వెలుగు నీడలు



యలమంచిలి ఝాన్సీలక్ష్మి

సీరియల్

జ రి గి న క థ

రాజశేఖరంగారి ఒకే ఒక కూతురు అనుపమ. ఆయన మిత్రుని కుమారుడైన మధుని ఆదుకుని తన యింట్లోనే ఆశ్రయం యిస్తారు. మధుమూర్తి అనుపమ అభిమానాన్ని పొందుతాడు. రాధామాధవీయం నృత్యనాటికతో వారి అనుబంధం మరింత దృఢం అవుతుంది. విదేశాలనించి వచ్చిన అనుపమ బావ విజయకుమార్ వీరి అభిమానాన్ని సహించలేడు. మధుమూర్తి ఊరికి వెళ్ళిన అనుపమ అక్కడ మాధవిని చూసి అపార్థం చేసుకుంటుంది. జరిగింది వివరిస్తాడు మధు. విజయకుమార్ బారి నుండి అనుపమ శీలాన్ని రక్షిస్తాడు మధుమూర్తి. అనుపమ మధుల అనుబంధం విడదీయరానిదిగా రూపొందుతుంది. ఒకరి మనసు నొకరు తెల్సుకుని మరింత గాఢంగా పెనవేసుకుపోతారు. రాజశేఖరం గారు విజయకుమార్‌ని సమర్థించడం అనుపమకి బాధ కల్గిస్తుంది.

10

ఆ రాజశేఖరంగారా సాయంత్రం రాగానే విజయకుమార్ ఓ నెలరోజులు మన యింట్లోనే వుంటాడని చెప్పారు.

'ఎందుకు ? అత్తయ్య ఏమైంది ?' అన్నది అనుపమ అయిష్టతను కప్పి పుచ్చుకుని.

'ఎవరిదో పెళ్ళట! అదీగాక అదివరకు వున్న వూరిలో ఏవో రావలసిన బాకీలున్నాయట! వసూలు చేసికొని వస్తుందట !'

అంత సంపాదించుతూన్న ఆ సంసారంలో ఆ బాకీలు వసూలు కాకపోయినా వచ్చిన లోపమేమీ లేదు. కానీ ఈ ప్రయాణం వెనుక విజయకుమార్ ప్రోత్సాహం వున్నట్లు స్పష్టంగా తెలిసిపోయింది అనుపమకు. కానీ అది కేవలం ధనాశగాదని ఏదో నాటకానికి నాంది అని గ్రహించింది.

మరునాటి వుదయాన్నే 'విజయ్' ప్రత్యక్షమయ్యాడు. అనుపమకు అరికాలి మంట నెత్తికెక్కింది అతని వెకిలినవ్వు చూడగానే ముళ్ళమీద వున్నట్లుంది అతను ఎదురుగా వున్నంతసేపూ.

వచ్చినప్పటినుంచి 'అనూ ! తినూ!' అంటూ ఏదో ఒక పని కల్పించుకుని పిలుస్తూంటాడు.

అక్కడితో అనుపమ కెక్కడలేని చిరాకు పుట్టుకొస్తుంది.

'నీకేమైనా కావాలిస్తే నౌకరున్నాడు! పనీ పాటా లేకుండా కూర్చోలే దిక్కడ ఎవరూ !' అన్నది కోపంగా.

ఆమె కాలేజికి బయలుదేరగానే అతడూ సిద్ధమౌతాడు 'హాస్పిటల్‌కి టైమైపోయింది' అంటూ ఆ కారులోనే. కాని అది నిజంగాదని అనుపమకు తెలుసు. అందుకే ఆగ్రహంతో వూగిపోతుంది రెండు క్షణాలు. కానీ తండ్రినిచూసి మౌనం వహించుతుంది.

సాయంత్రం కాలేజినుంచి గేటుదగ్గరకు రాగానే 'కమాన్! అనూ!' అంటూ ప్రత్యక్ష మౌతాడు. చేసేదిలేక కారెక్కి కూర్చుంటుంది ముఖం ముడుచుకుని.

ఆరోజున వస్తూండగా దారిలో 'మధుమూర్తి' కన్పించాడు. అతడు ఎవరితోనో మాట్లాడుతున్నాడు. డ్రైవర్ని కారాపమంది అనుపమ, మధుమూర్తిని పిలిచి.

'హల్లో! రచయితగారూ! ఎలా వున్నారు ?' అంటూ ఆప్తబంధువులా పలుకరించాడు విజయకుమార్.

'ఇప్పటికి యిలా వున్నాం! తర్వాత సంగతి తెలుసుకుంటూనే వుంటారుగా మీరు !' సౌమ్యంగావున్నా ఆస్వరంలో ఏదో అవ్యక్తభావం ఆ డాక్టర్ని త్రుళ్ళిపడేట్లు చేసింది.

తర్వాత ఆ డాక్టరు నోరు మెదపలేదు! బుద్ధావతారంలా మౌనం దాల్చాడు. అనుపమ వదనం ఆనందంతో వికసించింది.

ఇంటిదగ్గర మధుతో మాట్లాడుతూన్నపుడుకూడా వాళ్ళమధ్యనే పెద్ద జడ్జిలా కూర్చున్నాడు విజయ్! అసహ్యంగా చూస్తూ అన్నదామె.

'కారులో అలా అన్నారేమిటి మీరు ? డిటెక్టివ్‌ని నియమించారా ఎవరైనా ?

'లేదు! లేదు! వేరే మరొకర్ని నియ

మించలేదు అనూ! స్వయంగా ఓ పెద్ద మనిషి బయులుదేరాడు! నా జీవిత రహస్యాన్ని కనుక్కొని 'పి. హెచ్. డి' తీసికోడానికి! పాపం! ఎంత శ్రమపడ్డాడో ఆయన? ఫలితం మాత్రం సున్నా అవుతుంది అని తెలుసుకోలేక పోతున్నాడు' అన్నాడు మధుమూర్తి వ్యంగ్యస్వరంతో వస్తూన్న నవ్వు నాపుకుంటూ.

'అదా సంగతి! నాన్నగారిక్కూడా తెలియబరచాడండోయ్ ఆ అపరాధ పరిశోధకచక్రవర్తి! మాధవక్కయ్యను గురించికూడా వివరాలు సేకరించాడెంత శ్రమపడ్డాడో పాపం!'

విజయకుమారే ఆ పనికి పూనుకున్నట్లు స్పష్టమైపోయింది అనుపమకు. అందుకే అతనివంక చూస్తూ అన్నది తిరిగి—

'ఇదేమిటి? బావా! ఈ రకం డిటెక్టివ్‌లని ఎక్కడైనా చూశావా నువ్వు?'

"చూడలేదే!" అంటూ వెంటనే తెల్లబోయిన వదనంతో లేచిపోయాడా డాక్టరు.

తరువాత మధుమూర్తి వివరంగా చెప్పాడు—

విజయకుమార్ పాలెం, వెళ్ళి తనను గురించి వాకబు చేసినట్లు. ఏలూరిలో తినడానిక్కూడా సరిపడినంత సంపాదించలేని అసమర్థుడోయ్! మధుమూర్తి! అదివరకటి వుద్యోగం మానివేశాడు చేయడం చేతగాక—అని నలుగురైదుగురితో చెప్పాడట.

'పాపం! ఎందుకంత అవ్యాజప్రేమ జనించిందో డాక్టరిగారికీ మధుమూర్తిపైన' అంటూ నవ్వాడతడు.

రాజశేఖరంగా రొచ్చేవరకూ వుండి ఆయనతోకూడా మాట్లాడి వెళ్ళిపోయాడు మధుమూర్తి.

విజయకుమార్ చేసిన నిర్వాహకమంతా తండ్రికి చెప్పింది అనుపమ ఆశ్చర్యంతో.


అన్నారాయన చిన్నగా నవ్వుతూ—

'మన విజయ్‌కి వయస్సుతోపాటు బుద్ధి పెరగడం లేదనుకుంటానమ్మా! పోనివ్వు! ఏదో లేనిపోని సమస్యల్ని సృష్టించుకోవడం ఈ వయస్సులో అలవాటే యువకుల్లో కొందరికి'

తండ్రి అంత తేలిగ్గా కొట్టివేయడం అనుపమ కేమాత్రమూ నచ్చలేదు. అతనికీ ఆయనకూ మధ్య వున్న బంధుప్రేమే ఆవిధంగా ఆయన మనస్సు నాకట్టుకుంటోందని తలచిందామె.

కానీ విజయ్ తన జీవితంలో ఓసుస్థిరమైన స్థానం సంపాదించుకోడానికే యిన్ని పాట్లుపడుతున్నాడని గ్రహించగానే ఆమె హృదయాన ఓమూల భయం అలలా లేచిపడింది.

ఆపైన మూడోనాడు అతనో వార్త



మోనుకు వచ్చాడు.

'మధుమూర్తి మాధవిని ఏలూరు తీసికొని వచ్చి హాస్పిటల్లో అడ్మిట్ చేశాడు' అంటూ.

అనుపమ ఆశ్చర్యపోయింది. మధుమూర్తి వున్నట్టుండి మళ్ళా మాధవినెందుకు హాస్పిటల్లో చేర్చాడో ఆమెకు అర్థం గాకుండా పోయింది. ఎక్కడెక్కడి వాళ్ళో ఎంత నిపుణతగల డాక్టర్లే పెదవి విరిచారని చెప్పిన మనిషి యిపుడు తిరిగి ఎందుకా విధంగా వైద్యం ప్రారంభించాడా అన్న సందేహం వచ్చింది.

మరునాడతడు వచ్చినా కావాలనే మాధవిని గురించి ప్రశ్నించలేదామె. అతడే అన్నాడు మధ్యలో —

'మాధవి పరిస్థితి మరీ అధ్వాన్నమై పోయింది. అనూ! అమ్మ ఎంత ఓపిగ్గా వున్నా అన్నం తినడంలేదు. పైగా ఒక్కొక్కసారి అక్కయ్యనూ, అమ్మనూ కొట్టబోతోంది. మ్యాడ్రాయిన్ స్పెషలిస్టు వచ్చాడట. కొన్నాళ్ళు మందు లిప్పించి చూద్దామని హాస్పిటల్లో జాయిన్ చేశాను. కొంత గాకపోతే కొంతైనా మనఃస్థిమితం వస్తుందేమో నన్న ఆశతో! ఏమిటో! అనుపమా! ... ఏం సమస్యలున్నాయి చూశావ్! మనిషిని పూర్తిగా మింగేయా లన్నట్లు చుట్టుముడతాయి ఒక్కొక్క సారి!' అంటూ అతడు సోఫాలో వెనక్కు వాల కళ్ళుమూసుకున్నాడు చిన్నగా నిట్టూర్చి.

అనుపమకెంతో జాలివేసిందతడిని పరిస్థితిలో చూస్తుంటే. వడిలోకి తీసికొని పసిబిడ్డలా లాలించాలన్నంతగా కదిలిపోయింది.

'అక్క సంసారంలో సుఖం శూన్యమై పోయింది. తన సంసారానికి అంతూ దరీ లేదు. ఆర్థికంగా ఏంతో కొంత కుదుట పడుతోందనుకుంటూండగా మరో దెబ్బ వచ్చిపడింది. ఏవిధంగా మనిషన్న యింత గంభీరంగా నిలబడి గలుగుతున్నారోయనే' అనుపమ భారంగా నిశ్వసించింది.

ఏమని ఆ బాధామయ జీవితాన్ని పూరించాలో తెలియకుండా పోయింది.

అయిదారు నిమిషాలవరకూ యిద్దరూ నిశ్శబ్దంగానే వుండిపోయారు,

'సరే! వస్తాను! మరి. ఇక్కడకు రావ

డానికే కుదరలేదు నిన్నటినుంచి! నాలు గైదు రోజులవరకు రాలేనేమో! ఏమీ అనుకోకు' అన్నాడతడు లేచినిలబడి.

అదివరకటిలా తానూ హాస్పిటలుకువచ్చి మాధవిని చూస్తాను అనలేకపోయింది వెంటనే. ఏదో నిర్వచింపలేని భావం హృదయాన కదులుతోంది.

అతడు వెళ్ళిపోయినా అలాగే నిల్చుండి పోయింది శిలావిగ్రహంలా.

'ఏమిటిది? నాలో అసూయ ప్రవేశించిందా? మాధవి చక్కబడగూడదనా తన కోరిక?! ఆమెను ద్వేషిస్తోందా? ఛా! ఛేమీగాదు. మాధవక్కయ్య మనిషిగా మారాలి! మరి...అపుడు— తన అనురాగ బంధం తెగిపోవలసిందేగా?! అయినా యిదేమిటి? అతనినుంచి మనస్సు మరలిరాదే?! ఈ విచిత్రమైన అనుబంధం ఏవిధంగా ముగుస్తుందో?!

ఆయనే మనుకున్నారో! ఇంతగా బయట పడి పోయానేమిటి? మాస్టారిముందు! శారదను చూడ్డానికి వెళ్ళగలిగినదాన్ని మాధవిని చూసిరాలేనూ? అంతమాత్రం విశాలంగా ఆలోచించలేక పోయానేమిటి? అంత సంకుచితమై పోయిందా మనస్సు ?!

మాస్టారేమి అనుకోరే! బావనుచూసినా బావతో మాట్లాడుతున్నా! ఆలోచనలు కెరటాల్లా లేచి పడసాగాయి.

రెండోనాడు మాధవిదగ్గరకు వెళ్ళింది అక్కడి దృశ్యం చూడగానే ఆమెహృదయం ఈర్ష్యతో చివురుటాకులా వూగిపోయింది. ముందుకు అడుగైనా వేయలేక పోయింది.

మధుమూర్తి, మాధవిని ఒడిలో పడుకో బెట్టుకుని మందు త్రాగించడానికి తల్లిలా లాలించుతున్నా డామెవంకే చూస్తూ, ఆమె తోడిదేలోకమన్నట్లు.

మాధవి మారాంచేస్తోంది పసిపాపలా—

'నే నసలు త్రాగను అయినా నేను మందెందుకు త్రాగాలి? నాకేమీవద్దు! ఆ...!! మరి మా బాబుని ఎత్తుకుంటావా?' అనగానే 'వూ' అన్నాడతడు. వెంటనే మందు తాగేసింది. ఆ రబ్బరు బొమ్మ నతని భుజంమీదవేసి జోకొట్ట సాగింది.

అనుపమ దగ్గరింది సన్నగా. మధు మూర్తి ఆ రబ్బరు బొమ్మను భుజాన వేసికొని యివతలకు వచ్చాడు.

'రా! అనూ! చూశావా? వీడు నా కొడుకట! జోలపాడాలట! మాధవికి నేనో పసిపాపడికన్నా హీనమైపోయాననుకో!' అన్నాడు నవ్వుతూ.

అనుపమ రేని నవ్వు తెచ్చుకుంది.

'ఎలా వుంది?' అంది హీనస్వరంతో.

తెచ్చిన పళ్ళు బల్లమీద వుంచగానే మాధవి ఓ 'యాపిల్' తీసికొని తింటూ అన్నది—

'ఎలావుంది పాపం! మీకు పిచ్చెక్కిందటగా! మొన్న!'

అనుపమ నవ్వేసింది. కానీ నిజంగా ఆమె మనఃస్థితి మాధవన్నట్లే వుంది. మధుమూర్తి సైగజేశాడు 'ఊ' కొట్ట మని. తలూపిందామె.

'అయితే మరెందుకొచ్చావిక్కడికి? ఇదిగో! మందులుమాత్రం తీసుకోకు! పిచ్చెక్కి పారిపోతారట! యింట్లోంచి! మా బావ అలాగే పారిపోయాడుగా! సరేగాని! మా అబ్బాయిని కాస్త ఎత్తుకో! మరీ ఏడ్పించుకుతింటున్నాడు. పోని! నువ్వం చేసుకో బాబు నికనుంచి! ఏం బావా? యిచ్చేయనా!' అంటూ మధుమూర్తివైపు చూసింది కన్నబిడ్డనే పెంపకానికిస్తున్నంత బాధగా.

'వద్దు! మాధవీ! అనుపమకు చేత గాదేమో పెంచడం!'

'ఏమిటీ? ఈ అమ్మాయి పేరు అను పమా! నేనప్పుడే అనుకున్నానులే! భలే! భలే! అదేం పేరు?! ఏయ్! ఇదిగో! నీకా పేరేమీ బావుండలేదసలు! 'మాధవి!' అని పెట్టేసుకో! ఏం? విన్పడిందా!'

'ఆ! మాధవీ! మా బావతో పోట్లాడు తున్నావటగా! అలా అయితే నేను వూరు కోను! తెలిసిందా!' అంటూ పెద్దగా కేక లేసింది మాధవి.

అనుపమా, మధుమూర్తి లిద్దరూ బొమ్మల్లా నిల్చుండిపోయారు. మళ్ళీ వెంటనే ఏడ్వడం ప్రారంభించింది, ఆ రబ్బరు బొమ్మను ఒడిలో వుంచుకుని.

'ఇదీ పరిస్థితి అనూ! మనస్సు పిచ్చెక్కి పోతోంది! చూస్తున్నావుగదా! పోనీ ఇంటి దగ్గరే వుంచుదామనుకుంటే అమ్మ ఎలా

బాధపడుతుందని భరించుతున్నాను!' అన్నా డతడు బాధగా నిట్టూరుస్తూ.

అనుపమకేం మాట్లాడాలో తోచకుండా పోయింది.

మాధవి ఏడుస్తూనే నిద్రబోయింది పసిపాపలా. తల క్రింద తలగడ సరిగా అమర్చాడతడు.

'డాక్టరుగా రేమంటున్నారు?' అన్నది అనుపమ.

'అయినక్కూడా ఆశలేనట్లే వుంది! పదిరోజులు చూద్దాం అన్నారు!' దిగులుగా వుందతని స్వరం.

ఎవరి సానుభూతినీ అర్థం చేసికోలేని మాధవి నిశ్చింతగా నిద్రబోతోంది. తన వలన ఓ జీవితాన సుఖం శూన్యమైపోయిందని ఆమెకెవరు చెప్పగలరు? చెప్పినా అందుకు తగిన పరిష్కారం చేసేంత ఓపిక కూడా లేదామెలో. అదివరకటికన్నా మనిషి సన్నబడింది.

'నన్నిక్కడ వుండి పొమ్మంటారా? ఊ నాల్గురోజులూ!' అన్నది అనుపమ.

'నువ్విక్కడ వుంటావా? చూస్తూనే ఎలా అంటున్నావసూ?! మాధవితో ఒక్క క్షణం వుండగలవా? అని నాసందేహం? అయినా నీకెందుకు అనుపమా? ఈ బాధంతా?'

'మరెవరికి కావాలి? అందుకు తగనంటారా?'

కించిత్ ఆశ్చర్యం గోచరించిందతని కళ్లలో.

'నీ హృదయం వున్నతమైంది అనూ! కానీ నలుగురూ అపార్థం జేసికుంటారు. సహృదయతని పంచడానిక్కూడా సులువుగా అంగీకరించదీ సంఘం! నీ మనస్సుకూడా సంఘర్షణతో నలిగిపోవడం భరించలేను!' అన్నాడు గంభీరస్వరంతో.

'ఎవరో ఏదో అనుకుంటున్నారని నన్ను నేను వంచించుకోలేను మాష్టారూ! మీతో పాటే నిలబడాలని నిశ్చయించుకున్నా నెపుడో!'

దీర్ఘంగా నిశ్వసించాడతడు.

'నేనేమన్నా నీ మనస్సుకు కష్టంగా వుంటుందిపుడు. నిర్ణయాలూ, నిశ్చయాలు చేసుకోవడం చాలా సులభం. కానీ ఆచరణలో వుంచినపుడు కలిగే కష్టనష్టాల్ని కూడా ఆలోచించుకోవాలి, నిన్ను నిరుత్సాహ పరుస్తున్నానని అపోహం జేసికో వద్దు. ఉన్న యదార్థాన్ని చెబుతున్నాను.

'ఉన్నతమైన ఆశయాలు వూహల్లో అందంగా వుంటాయి, ఆచరణలో అంత నొప్పించేవి వుండవు ఎంతగా వెదికినా.'

'జీవితమంటే ఏమిటసలు?' జిజ్ఞాసువులా ప్రశ్నించింది.

'ఎందుకిలా ప్రశ్నించావో నాకు తెలుసు. నా సమాధానాన్ని పట్టుకుని వాదనలో ఓడించగలవు. కానీ అనుభవాన్ని భరించలేవు!

చీకటి వెలుగుల సమ్మేళనమే జీవితం? సుఖాన్ని భరించగలంగానీ దుఃఖాన్ని జీర్ణించుకోలేం జీవితకాలమంతా.'

'అనుభవం అమృతమంత తీయనైనది గాదని మనస్సును వంచించుకోవడం మంచిదంటారా? అలా అయినపుడు అనురాగానికింత ప్రాధాన్యత ఎందుకిచ్చారు జీవితాన?' మరో మెట్టెక్కిందామె వాదనలో.

'సుఖంలోనూ దుఃఖంలోనూ జీవితం పైన ఆశ కల్పిస్తుందీ అనురాగ బంధం. ఓ విధంగా జీవితాన్ని శాసిస్తుంది! మరో వైపునుంచి లాలిస్తుంది.' అన్నాడతడు.

'అందుకే నాకు అడ్డు చెప్పవద్దంటున్నాను మాష్టారూ!'

తర్కవితర్కాలతో మధుమూర్తి నేదోవిధంగా ఒప్పించింది. ఉదయాన్నే లేచి స్నానపానాదులు ముగించుకుని మాధవి దగ్గరకు వచ్చేది. తొమ్మిది, తొమ్మిదిన్నర అవగానే కాలేజీకి వెళ్లేది మధుమూర్తికి చెప్పి.

తిరిగి సాయంత్రం ఆరుగంటల నుంచి ఎనిమిదింటివరకు మాధవితోనే గడిపేది.

మాధవి అంటూన్న పిచ్చిమాటల్లో ఎంతో అర్థం వున్నట్లనిపిస్తోంది.

'ఎంత దురదృష్టం దొర్లిందక్కయ్యా! నీ జీవితాన!' అంటూ వాపోయేది లోలోన.

అంత ఆవేదనలోన రగులుతున్నా విసుగన్నది ఏ మాత్రమూ కన్పించని మధుమూర్తిని చూసి ఆశ్చర్యపోయేది.

ఏ ఆశ అతని హృదయాన అమృతాన్ని వర్షిస్తూందోగానీ ఏనాడూ విరక్తి అతని ఛాయలకే వచ్చినట్లు కన్పించలేదామెకు.

అంతటి వేదనలోనైనా కొంతైనా విశ్రాంతి కోరని ఆ విచిత్ర వ్యక్తి ఆమె హృదయాన శాశ్వతమైన స్థావర మేర్పరచుకున్నాడు.


అనుపమ ఆవిధంగా మాధవి కోసమై వెళ్లడమూ రావడమూ విజయకుమార్ కేమాత్రమూ నచ్చలేదు. అందుకే అన్నాడా సాయంత్రం ఆమె బయల్దేరుతూండగా.

'చదువుని నిర్లక్ష్యం చేయడం నాకేమీ బావుండదు మామయ్యా!'

రాజశేఖరంగారికి మొదట అతడెందుకావిధంగా అన్యాపదేశంగా అన్నదీ అర్థం గాలేదు.

అనుపమకు అంతులేనంత కోపం వచ్చింది.

'నీతికీ, నియమాలకూ నీళ్లు వదులుకున్నవాళ్లు పశువులకన్నా హీనమని నా వుద్దేశ్యం' నిప్పురవ్వలా చురుక్కుమందా



వ్యంగ్యోక్తి.

ఆ డాక్టరి ముఖాన నెత్తురుచుక్క లేకుండా పారిపోయింది.

'నవ్వేళ్ళు తల్లీ! మరీ పసిపిల్లలై పోతున్నారమ్మా మీరిమధ్య!' అంటూ మృదువుగా మందలించారు మేనల్లుడినీ, కూతుర్నీ.

'మీరు చెప్పాలిగానీ ఎవరో బాధ్యతలేని వాళ్ళు ఏదో నోటికివచ్చినట్లుమాట్లాడ్డం నాకు నచ్చదునాన్నా!' ముఖం ముడుచుకుం దామె

కూతురి మనస్సు నొచ్చుకుందని గ్రహించారాయన.

'నువ్వేమీ పసిపిల్లవుగాదు గదా! నీకు తెలుసు తల్లీ! ఈ ముసలి తండ్రి మనస్సు సమస్యలనిక భరించలేదమ్మా! నీ మార్గం తిన్నదైందని మనస్ఫూర్తిగా అనుకున్నప్పుడు ఎన్ని అడ్డంకులు వచ్చినా ఆగిపోకు!'

హృదయానవున్న కొండంతభారం తొలగి నట్లు తేలిగ్గా ఊపిరి పీల్చుకుంది

'అనుపమకి ఆవేశం ఎక్కువ విజయ్! కానీ ఆవేశం ఎంతవున్నా హద్దుమీరి ప్రవర్తించదు. అందుకే అడ్డు చెప్పలేను' అన్నారాయన చిరునవ్వు నవ్వుతూ.

విజయకుమార్ మరో మార్గానికి మళ్ళించాడు సంభాషణని.

'నిజమే మామయ్యా! ఆమాట నేనూ ఒప్పుకుంటాను. కానీ జీవితం ఏమిటేది ఆ మధుమూర్తి మాట అంటే వేదవాక్కు అనుకుంటుంది. లోకం ఏమనుకుంటుందో నన్న భావమైనా రానీయదు అతడు కన్పించగానే విరిసిన పువ్వులా ఆనందంతో పొంగిపోతుంది. మన కుటుంబాల్లో అంత చనువుగా ప్రవర్తించడం బావుండదని అమ్మకూడా అంటోంది మొన్న.'

రాజశేఖరంగారికి నవ్వు వచ్చింది. రవ్వంతకోపమూ వచ్చిందా యువకుని అర్థంలేని విమర్శనా ధోరణికి. కానీ అనుభవాలెన్నో పండిన ఆయన హృదయం శాంతస్వభావాన్ని కోల్పోలేదా విమర్శకే.

మృదువుగా నవ్వుతూ శాంత స్వరంతో అన్నారాయన—

'మధుమూర్తి హృదయం సంస్కారం పండించుకున్న దీపంవంటిది విజయ్! జీవనపర్యంతం సవ్యమార్గాన నడవగలడు. మరొకర్ని నడిపించగలడు. అంతటి సహృదయుడు మధుర స్నేహమయుడు. అందుకే అనుపమ అతడంటే అంత గౌరవంగా చూస్తుంది. మనస్సున మల్లెల్ని పూయించ గల మధుర హృదయం అతనిది.

అనుపమ విషయంలో భయపడ వలసిన పనిలేదని అమ్మతో చెప్పు.'

విజయ్‌కుమార్ సిగ్గుతో మెదలకుండా వుండిపోయాడు.

ఆ రాత్రి అనుపమతో అన్నారాయన—

'బావ లోతుగా ఆలోచించ లేడమ్మా! యౌవ్వనం లోతుగా ఆలోచించ నీయదు. అదిగాక విదేశీయ సంస్కృతిపైన మోజు పెంచుకున్నాడు. అతనిమార్గాన అతడిని పోనివ్వు ఏదో చిన్నప్పటినుంచీ వున్న చనువుతో నిన్నలా అంటూ వుంటాడు — పట్టించుకోగూడ దంతగా.'

'నన్ను చనువుతో అన్నాడనుకోవచ్చు. మరి మాష్టార్నెందుకలా విమర్శిస్తాడు?' అన్నదామె కోపాన్ని అణచుకుని.

'నీపైన అంతులేని ప్రేమవుందమ్మా! కానీ నువ్వేమో ఎప్పుడూ 'మాష్టారి' చుట్టూరా వుంటావనీ, తనను నిర్లక్ష్యం చేస్తున్నావనీ భ్రమపడతాడు. అందుకే మధుమూర్తిని విమర్శించుతూంటాడు అసూయా ఈర్ష్యా ద్వేషాలతో.'

ఉన్న విషయాన్ని విప్పిచెప్పా రాయన. తండ్రి వుద్దేశ్యమేమిటో గ్రహించలేక పోయింది అనుపమ తన మనస్సునవున్న రహస్యాన్ని వెలికి తీయాలనే అలా అన్నాడని అనుకుంది లోలోన.

అందుకే మౌనం వహించింది. ఆ తర్వాత మాధవిగురించి మాట్లాడుకో సాగారు తండ్రీ కూతుళ్ళిద్దరూ.

'మాధవి మూలాన మధుమూర్తి జీవితం తీరం చేరుకోలేని నావ అయింది.' అన్నా రాయన.

'అలా ఎందుకవుతుంది నాన్నా? మాష్టారు తిరిగి పెళ్ళిజేసికో గూడదా?' తెలియనట్లు ప్రశ్నించింది.

'చేసుకోవచ్చు. కానీ ఓ భార్యవుండగా పెళ్ళిగావడం కష్టం అనుపమా!'

'ఆమె పిచ్చిదిగదా! ఉన్నా లేనిలో లెక్కేనాయె! అయినపుడేమంతకష్టంవుంది?'

'నీలాగే ఆలోచించదమ్మా లోకం. ప్రతి స్త్రీ ఎన్నో కలలుగంటుంది. తనభర్త అనురాగం తన స్వంతమే గావాలనీ, మరో కరికందులో పాలు వుండగూడదనీ, అదివరలో మరొకరు భర్త జీవితాన మసలిన స్మృతులతో మనస్సున ద్వేషం పెరుగుతుంది. ఏదో లోపం వున్నట్లు తనకు అందుతూన్న ఆనందం పరిపూర్ణం గానట్లు బాధపడుతుంది.

అయినా అంత విశాలంగా ఎవరాలోచించగలరు చెప్పు? ఏ తల్లిదండ్రులు ముందుకు రాగలరు? అంత సహృదయతతో ఎవ్వరూ తమ బిడ్డ నియ్యాలని సాహసించినా సాహించలేరు'

'చదువూ, సంస్కారంవున్న వాళ్ళయినా ముందుకు రారా నాన్నా? అంత సంకుచితంగా ఆలోచిస్తారంటారా?'

'చదువూ, సంస్కారం యివన్నీ ఆచరణలోకి రానంతవరకే నమ్మా! సంస్కారమని ఆనందాన్ని దూరం చేసుకోగల విశాల హృదయం యింకా మనలో అలవడలేదు. [illegible] సమస్యల పద్మవ్యూహంలోకి ఎవరుమాత్రం వెళ్ళాలనుకుంటారు? మరోస్త్రీని సహించుతూ, భర్త జీవితాన సుఖాన్ని పండించగల అనురాగ హృదయాలు వుండడం అరుదే! ఒకవేళ మాధవి తిరిగి మనలోకి రాగలిగితే? అప్పుడామె పరిస్థితి ఏమౌతుందో ఆలోచించు' అన్నారాయన.

తన మనస్సు నాయన గ్రహించలేదని తెలిసిపోయిందామెకు.

ఆ పైన ఏవిధంగా తండ్రితో సంభాషణ సాగించాలో తెలియకుండా పోయింది. ఈ సమస్యకు పరిష్కారం లభించదేమో, తనకిక నిరాశ తప్పదేమో, తండ్రి మనస్సుని నొప్పించవలసే వస్తుందేమో! అన్న సంశయాలతో అనుపమ హృదయం వుయ్యాలలా వూగిపోయింది.

ఆ రాత్రంతా అదే వూహలతో క్షణమైనా నిశ్శాంతిలేకుండా పోయింది. విజయ్ కుమార్ పట్ల మరింత ద్వేషం పెరిగిపోయిం దామె మనస్సున. రాహువులా అడ్డుపడుతున్నా డనుకుంది. 'తండ్రితో ఏమైనాచెప్పి మధుమూర్తిపై ద్వేషాన్ని సృష్టించుతాడేమో! ఎంతకైనా తగిన వాడే!' అనుకుంది కక్షతో.

(ఇంకా ఉంది)

దేవునిపై నమ్మకముంటే



ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

దేవునిపై భక్తి వున్నంతమాత్రాన నిజమైన దైవభక్తులమని అనుకోరాదు. విశ్వాసం గట్టిగా ఉండాలి. 'అన్నిటికీ ఆ దేవుడే వున్నాడు. మన సంగతి అతడే చూచుకుంటాడు' అనే ధీమా వుండాలి. అలా వున్నప్పుడు తగిన సమయంలో ఆయనే అడ్డువడతాడు.

కొద్దికాలం గృహస్థుగావుండి సంతానవంతుడై కూడా లౌకికాలమీది వ్యామోహం విడిచి, తపస్సాధన మూలంగా తాను తరించి, ఇతరులకు సదుపదేశాలుచేసి ముక్తిమార్గానికి తెచ్చిన మహనీయుడు రామతీర్థస్వామి! ఆయన ఒకప్పుడు భార్యాపుత్రులతోనూ, ఆప్తమిత్రుల తోనూ కూడా హరిద్వారం మీదుగా హృషీకేశ్ వెళ్ళి, అక్కడ గంగాతీరాన ఉన్న ఒక పర్ణ కుటీరంలో బస చేశాడు. అక్కడ ఉండడానికి కారణం వానప్రస్థాశ్రమం ఎలా వుంటుందో గమనించాలనే కోరికే!

పూర్వకాలంలో రాజులు వృద్ధాప్యం వచ్చినపిమ్మట తమ కుమారులకు రాజ్యం అప్పగించి భార్యలతో కూడా అడవులకు పోయి మునివృత్తిని అవలంబించి కాలం గడిపేవారు. ఇలా వుండడమే వానప్రస్థం. రామతీర్థస్వామి ఈ పద్ధతిలోనే కట్టుగుడ్డలతో బయలుదేరాడు. ఒక పైసాకూడా దగ్గర ఉంచుకోలేదు. కాని ఆయన మిత్రులు మాత్రం కొంత సొమ్మను తీసుకు వచ్చారు. ధనం లేకపోతే తమకు కావలసిన వస్తువులు ఎలా వస్తాయి? తగుమాత్రపు భోజనానికైనా పైకం కావలసినదే కదా! ఈ ఆలోచనతోనే వారు కొంత పైకాన్ని తెచ్చారు.

ఈ సంగతి స్వామి తెలుసుకున్నారు.

ఆయన మిత్రులతో ఇలా అన్నారు—

'మిత్రులారా! మనం వానప్రస్థాన్ని అనుసరించడానికి వచ్చాము. వానప్రస్థులు వనానికి వచ్చినప్పుడు ఇంటినుంచి డబ్బూ దస్కమూ తీసుకొని రారు. తమ యోగక్షేమాలకు పరమేశ్వరుడే కర్త అనే పూర్తి నమ్మకంతో ఉంటారు. మనంకూడా అలాటి నమ్మకంతోనే యిక్కడికి వచ్చాము కదా! మీరు మీవద్ద పైకం వుంచుకుంటే మీ సౌకర్యాలను మీరే చేసుకొనగలమనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అంటే—భగవంతుడిమీద ఆధారపడకుండా మీరు మీ మీదనే ఆధారపడుతున్నట్లు అర్థమవుతుంది. దీనివల్ల మీకు పరమేశ్వరుడి మీద పూర్తి నమ్మకం లేనట్లు స్పష్టపడుతుంది. మన వద్ద డబ్బు వుంచుకుంటే అది మన భక్తిలోని లోపానికి తార్కాణమవుతుంది. అందువల్ల మీరు మీవద్దనున్న పైకాన్ని వెంటనే గంగలో పారవేసి, అన్నిటికీ ఆ పరాత్పరుడే ఉన్నాడనే నమ్మకంతో ఉండండి' అని.

స్వామి మాటలను విని ఆయన మిత్రులంతా తమ దగ్గర వున్న పైకాన్ని గంగానదిలో పారవేశారు. స్వామి ముఖంలో ప్రసన్నభావం తొణికిసలాడింది.

అందరి హృదయాల్లోనూ నైర్మల్యం ఏర్పడింది.

స్వామి నిశ్చలుడై భగవద్ధ్యానంలో నిమగ్నుడైనాడు.

మధ్యాహ్నం అయింది.

అందరి కడుపులూ ఆకలివల్ల నకనకలాడాయి. భోజనం దొరికే మార్గం కనబడలేదు.

స్వామిమాత్రం నిశ్చలుడై ధ్యానంలోనే మునిగి ఉన్నాడు. ఆయన వద్దకు వెళ్లడానికి ఎవ్వరూ సాహసించలేదు.


అలాటి సమయంలో యాత్రికుల సదుపాయాలను గమనించే అధికారి రామనాథ బాబు అక్కడికి వచ్చాడు.

అదే ఆయనస్వామిని తొలిసారి చూడడం!

అతడు స్వామిని దూరంనుంచి చూచేసరికి, స్వామి తేజస్సూ, స్వరూపమూ ఆయనను ఆకర్షించాయి. స్వామిమీద రామనాథబాబుకు గొప్పభక్తి ఏర్పడింది.

ఆయన వెంటనే వారికి కావలసిన భోజన సామగ్రిని ఏర్పాటుచేశాడు. అంతే కాదు. రామతీర్థస్వామీ, ఆయన బంధుమిత్రులూ అక్కడ ఎంతకాలం వుంటే అంతకాలమూ సదుపాయాలు జరిగే ఏర్పాటు చేశాడు.

భగవంతునే నమ్ముకుని ఉన్నవారికి ఎలాటిలోటూ కలగదు. ●



మనసు ఉన్న ఆడది



■ విజయ మళ్లీ నన్ను పలుకరిస్తుందనీ, ఆ విషయమే ప్రస్తావిస్తుందని నేను అనుకోలేదు.

నిన్న సాయంత్రంనుండి నేను ఏమిటో నాకు తెలియదు. ఆ విషయం వారికికూడ చెప్పలేదు. చెప్పాలనే ఉందిగానీ, నాకే అర్థం గావటంలేదు ఎందుకు చెప్పలేక పోయానో.

ఇది నా బలహీనత అని నేననుకోలేను. కానీ, నిన్నరాత్రి ఆ విషయం వారితో చెప్పాలనుకోవడం, నా నోటిలో తడి ఆరిపోవడం రెండూ ఒకటేసారి జరిగాయి.

* * *

ఆరోజు సాయంత్రం ఆరింటికే ఇంటికి వస్తానన్న ఆయన ఎనిమిదికికూడ రాలేదు. సినిమాకు వెడదామని ఆయనే అన్నారు— చూసి చూసి ఏడింటికి బట్టలు మార్చాను.

ఎనిమిదింబావుకు వారు వచ్చారు.

అసలు అలాటి సమయంలో— అంటే, వారు ప్రపోజ్ చేసింది వారివల్లే డ్రాప్ అవడంలాంటి సమయాలలో, వారేవచ్చి ఎందుకలా జరిగిందో విశదంగ చెప్పేవారు నేనేం సీరియస్‌గ తీసుకోకపోయినా. ఆనాడు అదేం చిత్రమోగానీ, వచ్చిన పావుగంట వరకు నేను అనే మనిషిని ఉన్నాననే పట్టించుకోలేదు. వచ్చి బూట్లు విప్పి, కుర్చీలో కూర్చొని, డైలీ చదువుకోవడం ప్రారంభించారు. ఆనాటి వారి ప్రవర్తన కొద్దిగ విచిత్రం అనిపించినా, ఆఫీసులో గొడవ పడ్డారేమో అని అనిపించిందినాకు.

నే నిచ్చిన టీ తాగారు.

'అన్నపూర్ణా!' ఖాళీగ్లాసు తీసుకొని నిష్క్రమిస్తున్న సమయంలో వారన్న మాటలు సరిగ వినిపించుకోలేదు నేను. మళ్లీ చూశాను వారికేసి.

'నిజం అన్నపూర్ణా! నన్ను సస్పెండ్ చేశారు.' మాన్పడిపోవడం అనే పదానికి ఆనాడర్థం తెలిసింది నాకు.

ఎందుకు? ఎలా? అనేదడగాలనే ఊహే నాకు తట్టలేదు.

'లంచం తీసుకొన్నాననే ఆరోపణతో నన్ను సస్పెండ్ చేశారు.'

సానుభూతి తెలియజేయాల్సిన సమయమది. కానీ వారిని ఓదార్చటంకన్న నన్ను నేను ఓదార్చుకోవటం ముఖ్యం, ఏమనాలో, ఏంచేయాలో తెలీలేదు నాకు.

'బ్యాంకులో డబ్బెంత ఉంది?'

'దాదాపు అయిదువందలేమో' అన్నాను నేను.

'ఉహూ!'— క్షణకాల నిశ్శబ్దమే, కానీ ఎంత భయంకరం!

'రేపటినుండే...'

వారు తలవంచుకు మాట్లాడుతున్నారు. నాకు చాల బాధనిపించింది. కట్టుకొన్న భార్యదగ్గర తలవంచుకొని మాట్లాడవలసిన ఖర్మ ఏమిటో నా కర్థంకాలేదు.

'ఖర్చు తగ్గించు అన్నపూర్ణా! మళ్లీ...' వా రెంతగ బాధపడుతూ

అన్నారో నాకు తెలుసు! బాధను పంచుకోవాల్సిన అగత్యం నాకు ఉన్నా ఎలా పంచుకోవాలో అర్థంకాక, పంచాల్సిన బాధ్యత వారిపైనే ఉందని సంతృప్తి పడ్డాను.

తర్వాత మెల్లిగ వారే, కారణాలు అన్నీ చెప్పారు.

రెండునెలల తర్వాత ఇంట్లో డబ్బయిపోయింది. మా ఇంటికిరాసి తెప్పిస్తానన్నాను.

'ఏమని రాస్తావ్?' అని అడిగారు.

'ఇదీ పరిస్థితి అని రాస్తాను' అన్నాను నేను.

'వద్దు అన్నపూర్ణా! ఆ పని మాత్రం చేయకు ప్లీజ్' అన్నారు వారు. సస్పెండ్ అయిన తర్వాత ఆయన నావద్దకూడ ఏదో పీలవుతునే ఉన్నారు.

తర్వాత అనిపించింది—అత్తవారింటి వద్ద చులకన అవటం ఎవరికిష్టం ఉంటుంది? ఆరోజే ఎక్కడినుంచో డబ్బు తెచ్చి ఇస్తూ 'ఇది లంచంకాదు అన్నపూర్ణా!' అన్నారు.

నాముఖం పాలిపోయింది. ఏమీ అనలేకపోయాను.

మనిషిని పరిస్థితులెంతగ లొంగదీసుకుంటాయో తెలిసివచ్చింది నాకు.

* * *

కొన్నాళ్ళ తర్వాత, రిపోర్టు వచ్చింది. ఆరోపణ నిజంగ బుజావు చేయబడలేదు గనుక, సస్పెన్షన్ ఉత్తర్వును ఉపసంహరించుకోవాలని నిర్ణయం చేయబడింది.

మర్నాడు ఆఫీసుకువెళ్ళారు. ఒక మోస్తరుగ ఆ ఒక్కరోజులోనే కోలుకోగలిగారు. అయినా ఇంకా ఆ ఛాయలు పూర్తిగ సమసిపోలేదు.

నెలరోజులు గడిచిపోయాయి. ఈనెల దినాలలో వారు పేపర్లో కనిపించిన ప్రతి పోస్టుకు అప్లయి చేశారు. ఎందుకో అడగాలనే ఉత్కంఠను చంపుకున్నాను నేనే.

* * *

ఈ రోజులలో పరిచయమయింది విజయ నాకు.

షాపింగ్ సెంటర్‌లో జరిగిన పరిచయం విజయ మా ఇంటికి రావటంతో ధృఢతరం అయింది. ఇంటి విషయాలు కష్టసుఖాలు చెప్పుకొనే పరిస్థితి కూడ వచ్చింది.

తర్వాత ఒక రోజున ... వారికి ఏదో కంపెనీలో ఇంటర్వ్యూకు కాల్‌వచ్చింది. నాతో చెప్పారు, మంచి ఉద్యోగమని.

ఆ విషయం, ఈ విషయం చెబుతూ విజయతో ఈ విషయం చెప్పాను. కంపెనీ పేరు తెలుసుకొని చాల సంతోష పడింది.

'ఆత్మీయులకు సాయంచేసే అవకాశం రావటం అదృష్టంకదూ అన్నపూర్ణా! మావారు ఇంటర్వ్యూ బోర్డులో మెంబరు. ఈపోస్టు ఖచ్చితంగ మీవారిదే' అంది విజయ.

విజయ స్నేహాన్ని ఈవిధంగా ఉపయోగించుకోవడం ఇష్టంలేకపోయినా, కాదనలేకపోయాను..వారితో ఆవిషయం చెప్పాను. చాల ఇబ్బందిగ అన్నారు— 'చూడు అన్నపూర్ణా! నా కన్న అధికులైనవారు వస్తే, వారేంకావాలి చెప్పు అన్నపూర్ణా! అందరికీ విజయవంటివారే స్నేహితులవుతారా? అయినా ఈ స్నేహాన్నిలా కలుషితం చేసుకోక్కు' అన్నారు. 'మనిషి స్వశక్తిమీద ఆధారపడటం అభిలషణీయం, నాకది ఇష్టంకూడా, వెళ్లి మీ విజయతో చెప్పిరా ఇలా రికమండేషన్ వద్దని. మర్చిపోకు' అన్నారు.

విజయతోడి ఈవిషయం చెప్పేసరికి కృంగిపోయింది. నాకే నచ్చచెప్ప యత్నించింది.

నాకు ఒళ్ళుమండింది. నాభర్త విషయంలో నీకింత బాధేం అన్నాను. తెల్లబోయింది విజయ.

వారితో ఈ విషయం చెప్పాను నేను—తృప్తిగ నిట్టూర్చినా, 'స్నేహానికి నీళ్లొదులుకోవటం మంచిది కాదు' అన్నారు. నిజమే ననిపించింది నాకు 'అంత మంచి స్నేహితురాలు, ఆత్మీయత పంచుకొనే వ్యక్తి దొరకడం అదృష్టం అన్నపూర్ణా! ఇలాటి సాయం చేయగలము, చేద్దాము అనే ఊహ రావడమే అపూర్వం' అన్నారువారు.

నాకు నిజమే ననిపించింది.

* * *

నాలుగు రోజుల తర్వాత, విజయ మళ్లీ నన్ను పలకరించినా, ఈ విషయం ప్రస్తావిస్తుందనుకోలేదు నేను.

మావారు ఉద్యోగానికి సెలక్టయ్యారట.

నాకు ఈ వార్త నిశ్చయంగ సంతసం కలిగించిన మాట నిజమే గానీ, విజయకీ విషయం ఎలా తెలిసిందో, భర్త తనంత తనే ఫలానా ఆయన ఈ పోస్టుకు సెలెక్టయ్యారని భార్యకి చెప్పరనే గ్యారంటీ ఊహతో ఉన్న నాకు పెద్ద సమస్య అయింది.

తర్వాత మావారు ఆ ఉద్యోగంలో చేరిపోయారు.

* * *

నేను, విజయ కూర్చొని ఆ గదిలో మాట్లాడుకొంటున్నాము ఆ రోజు. ఆ గదిలోకి చరచరా వచ్చేశారు వారు ఆ సమయంలో. గబుక్కున విజయ లేచి, చరచరా వెళ్లిపోయింది—నేను పిలుస్తున్నా వినిపించుకోక. విజయ ప్రవర్తన అర్థంకాక ఆలోచిస్తున్న నన్ను వారే ఈలోకంలోకి తెచ్చారు.

'విజయ అంటే ఈవిడేనా?'

'ఔను గానీ, అప్పుడే వచ్చేశారేంటి?' అన్నాను నేను.

'ట్రైన్‌లో ఏలూరుక్కు వెళ్ళాలి—రాత్రికి. బట్టలు వగయిరా సర్దమని చెప్పడానికి వచ్చా! వారం దాటుతుంది తిరిగి రావటానికి' అన్నారు.

వారం రోజులు! గుండెల్లో రాయి పడింది.

వారంరోజులు వంటరిగ ఈ ఇంట్లో... నాకు సమస్య అన్నది చెప్పాను వారితో.

'విజయ ఉంటుందిగా!' అన్నారు.

ఎందుకో ఎబ్బెట్టుగ అనిపించింది నాకు.

* * *

వారం తర్వాత తిరిగి వచ్చారు వారు. ఆ రోజుకు విశ్రాంతి తీసుకొని మర్నాడు ఆఫీసుకు వెళ్లిపోయారాయన. ఏమీ తోచక తిరుగుతోంటే వారి డైరీ కనిపించింది. ఎందుకో చదవాలనిపించింది. కానీ అది తప్పు.

ఇతరుల డైరీ చదవడం తప్పు.

కానీ వారు నాకు 'ఇతరులు' కారు.

పేజీలు తిప్పాను. ఆఫీసు విషయాలు, రంగురంగుల ఆలోచనలు. ఒకచోట విజయ పేరు కనిపించింది. ఆత్రంగ చదివాను.

'విజయ మళ్లీ కనిపించింది' అంతే.

నా మనస్సు నరికట్టుకోలేకపోయాను. డైరీ చదవకపోయినా బాగుండేది!

తెరిచి ఉంచిన డైరీని మూయాలనే ఊహ తట్టలేదు నాకు—'అన్నపూర్ణా! డైరీ చదివావా?' అని అడిగేవరకు.

నా బదులు తెరిచి వుంచిన డైరీయే జవాబిచ్చింది.

'చాల పెద్దపని చేశావ్ అన్నపూర్ణా! అనవసరంగ హైరాన పడకు.' అని నారన్నా కానీ నేను హైరానపడుతునే ఉన్నాను.

మనసు ఉన్న ఆడది

అన్నారు రాత్రి భోజనాలదగ్గర ఆ ప్రసక్తి తేవడానికి ప్రయత్నించాను.

'విజయ మీ కింతకుమునుపే తెలుసా?'

ప్రశ్న ఇంతసూటిగ వస్తుందని అనుకోలేదు గాబోలు, ఆశ్చర్యపోయారు.

నవ్వుతూ, క్షణం తర్వాత అన్నారు—'అవునుగానీ, దీన్ని దేనికి ఉపోద్ఘాతం చేయకు.'

* * *

రెండు రోజులక్రితం తీసుకొన్న నిర్ణయాన్ని ఈవేళ అమలుచేయాలి. ఫలిత మెలా ఉన్నాసరే!

వారు ఆఫీసుకు వెళ్లిపోయాక, వారి పెట్టె తీశాను. డైరీలలో 52 డైరీ మాత్రం లేదు. 53 ది తీశాను. పేజీలు తిప్పాను.

జనవరి! జరగకూడనవన్నీ జరిగాయి క్రితం సంవత్సరం. అందుకే డైరీని కాల్చి వేశాను. చాలహాయిగ ఉంది...

ఎవరో తలుపుతట్టారు. విజయనుకుని వెళ్లి తలుపు తీశాను. వారు!

లోపలికిరాగానే అంతా అర్థమయింది వారికి—'అయితే, డైరీలన్నీ చదివావన్న మాట.'

వారెంత నిగ్రహం చూపుతున్నారో అర్థమయింది నాకు.

'లేదండీ!'

'నోర్ముయ్.' నాచెంప పేలిపోయింది. 'చేసే వెధవ పనికి తోడు లబద్ధం కూడా.' అంటూ వెళ్లిపోయారు.

'ప్రక్కమీద వాలిపోయి ఎంతసేపు ఏడ్చానో నాకు తెలియదు. సాయంత్రం తలుపుతట్టిన చప్పుడుకు తలుపు తీశాను. వారే!

'ఏడ్చావా? ముద్దూ—తప్పుకదూ!' కంఠంలో బాధ కనిపిస్తోంది.

హఠాత్తుగా వారి వక్షానికిచేరి వెక్కి వెక్కి ఏడ్వసాగాను నేను. వారు నన్నలా వక్షానికి చేర్చుకునే అన్నారు—'ఏడువకు అన్నపూర్ణా! చెయ్యద్దన్నది ఎప్పుడూ చెయ్యకుమరి' అన్నారు.

'నిన్ను కొట్టినందుకు నేనెంతగ బాధ పడుతున్నానో తెలుసా? పశువులాగ ప్రవర్తించానుగదూ!'

నా తలమీద టప్మని నీటిచుక్క పడింది. తలెత్తి చూశాను.

వారికంట్లో కన్నీరు.

భర్త కంట్లో నీరు చిలికించ గలిగిన స్త్రీకి నిష్కృతి లేదు.

* * *

రాత్రి భోజనాలదగ్గర అన్నారు మళ్లీ—'నేను వద్దన్నది మానెయ్ అన్నపూర్ణా! అనవసరంగ మనసుల్ని పాడుచెయ్యకు. ఇన్నాళ్లకు చేయిచేసుకున్నాను."

'నన్నడిగితే నేచెప్పేవాడినేగా నీకు విజయ ఎవరో!' అన్నారు.

అడగాలనిపించినా అడగలేకపోయాను నేను.

* * *

తెల్లగ తెల్లవారింది.

వారు ఎందుకో ఆఫీసుకు సెలవు పెట్టారు. మధ్యాహ్నంపూట విజయ రావడం అలవాటు.

వీధిగదిలోనే వారు కూర్చుని పేపరు చదువుకుంటున్నారు. ఎవరో వస్తున్నసడి వినిపించింది నాకు.

ఓరవాకిలిని తోసి లోనికివస్తున్న విజయ, మావారినిచూసి తత్తరపడింది.

మావారుకూడ లేచారు. ఒక చేతో పేపరును పట్టుకొని నిలబడ్డారు.

వారిని చూడగనే వెనక్కు వెళ్లిపోబోయింది విజయ.

'విజయ లక్ష్మిగారూ !'

చటుక్కున వెనక్కి తిరిగింది విజయ లక్ష్మి—

'రండి, వెళ్లిపోతున్నారేం ?'

మావారి ఈ ఆహ్వానికి ఆశ్చర్యపోయింది విజయ.

మౌనంగ లోనికి వచ్చింది విజయలక్ష్మి.

లోనికి రాగానే మావారు అడిగారు విజయను—'జ్ఞాపక మున్నానా ?'

తల ఊపింది, జ్ఞాపకం ఉన్నారన్నట్లు.

'చూడండి, అన్నపూర్ణకు మీరు కొంచెం చెప్పాలి—మీరు నాకేమవుతారు ?'

తెల్లపోయింది విజయ.

నా మనసులోని ప్రశ్న అంత ఖచ్చితంగ మాటలలోకి అనువదించ గలిగినందుకు మావారికి నే నెంతో ఋణపడ్డా ననిపించింది.

'అన్నపూర్ణకు ఏదో...పోనీలెండి, మీరు చెప్పండి, మీరు నాకేం అవుతారో ?'


సూటిగ అడిగిన ప్రశ్నకు జవాబివ్వ లేక పోయింది విజయ.

నాకు తల తీసేసినట్లున్నా, ఓర్చుకో గలిగాను—నిజం తెలుస్తోంది.

'మీరు నాకేం అవుతారు ?'

మళ్లీ అడిగారు.

'చెప్పండి — మరేమీ అనుకోకండి ఇలా అడుగుతున్నానని, కారణం నాకన్నా బాగా



అన్నపూర్ణ చెప్పగలదు మీకు...పోనీలెండి నాకు చెప్పకపోయినా, అన్నపూర్ణకయినా చెప్పండి.'

మావారు వెళ్ళిపోయారు.

క్షణం తర్వాత ఆ విషయం తెలిసింది మా ఇద్దరికీ.

తేరుకుంటూ అంది విజయ — 'అన్నపూర్ణా! ఏమిటిది!'

నేనుమాత్రం ఏమని చెప్పను?

నోట మాటరాక, వెళ్ళి డైరీ తెచ్చి విజయ ముందుంచాను.

చదువుకొంది — 'విజయ మళ్ళీ కనిపించింది.'

డైరీ మూసి, తిరిగి నాకిచ్చేస్తోంటే, ఒక ఫోటో పడింది. తీసిచూశాను—అది విజయది!

తిరగేసి చూశాను — వెనక ఏమీ రాసిలేదు.

'ఊ, ఇదా సంగతి!' అంది విజయ సాలోచనగా.

అంతా అర్థమయినట్లుంది విజయకు.

మెల్లగ చెప్ప నారంభించింది—

'అన్నపూర్ణా! మీవారు నాకు దాదాపు అయిదేళ్ళ క్రితమే తెలుసు అసలు ఒక విధంగ నీకన్న ముందు నేనే ఈ ఇంటి యజమానురాలిని కావాల్సింది — అర్థమయిందిగదూ!'

నాకేమీ అర్థంగాలేదు.

నా ఇంటికి విజయ యజమానురాలెలా అవుతుంది.

విజయ కలగంటోందా ?

నవ్వుతూ, తల ఊపుతూ అంది విజయ —'లేదు— కలలుకనే వయసు ఇపుడు దాటిపోయిందనుకుంటా! కలలుగనే వయసులోనే నాకు మీవారు తెలిసారు.'

విజయలక్ష్మి వాక్యంకన్నా ముందు నా గుండె ఆగిపోయింది.

విజయను మావారు ప్రేమించారా?

ఊహే అయినా, నాకు ముచ్చెమటలు పోసాయి.

ఛీ!...

'నిజం అన్నపూర్ణా! పరిచయం కూడ సరిగ జరగకనే, నేను మీవారికి అన్యాయం తలపెట్టాను. ఏ ఆడదీ బహుశా ఏ మగవాడికీ అంత అన్యాయం తలపెట్టి ఉండదు. కానీ నాకు గత్యంతరం లేకపోయింది. ఏంచేయను చెప్పు?'

మనసు ఉన్న ఆడది

నాకంతా తికమకగ ఉంది: 'ఏ ఆడదీ ఏ మగవాడికీ చేయనంతటి అన్యాయం ?'

ఏమయి ఉంటుంది అది?

గుండెలుతీసిన బంటు విజయలక్ష్మి.

ఊహూ, కాదు, మావారే!

అసలిన్నాళ్లూ మావారికి — అమాయకంగా అదోలా కనబడే— ఆయనకు ఒక కథ కూడ ఉందని నాకు తెలియదు.

నేనది ఊహించలేకపోయాను.

ఇప్పుడో—

మావారికొక కథ!

కథలో కథానాయికి కూడ ఉంది!

హృదయం అంతా ఆవేదనతో, అశాంతితో కలవరపడ నారంభించింది.

ఈ విజయలక్ష్మితో మావారికి 'సంబంధం' ఉన్నట్లు తెలిస్తే—హు ! ఈవిడ గారిని తనతో మాట్లాడనిచ్చేదా ? తన గుమ్మం యెక్కనిచ్చేదా?

ఈవేళ—పైగా నా యింటికి వచ్చి— ఈ యిల్లు నీ కన్న ముందు నాది కావాల్సింది అనగలిగిందంటే...

మొత్తానికి ఈ తప్పిదం అంతా నాదే! ఎవరూ ఎదురు చెప్పలేని నిజం ఇది!!

ఉన్నట్లుండి విజయ భుజంమీద తట్టడంతో ఆలోచనలన్నీ ఆగిపోయాయి. అసహ్యం వేసింది— ఆప్యాయంగ భుజం మీద చేయివేసి, అదాటున గోతిలోకి తోస్తే నారంటే నాకసహ్యం.

భయం కూడా !

'వింటున్నావా అన్నపూర్ణా ! నిజమే ! మీవారు ముందుగ నావారు కావాల్సినవారు.'

ఛీ! ఎలా అంటోంది—పరాయి స్త్రీ మొగుణ్ని తన మొగుడుగ ఎలా తలుచుకోగలుగుతోంది?

ఒళ్లు జలదరించింది నాకు.

'ఈనాడు తలచుకుంటుంటే నాకూ ఆశ్చర్యం వేస్తోంది — ఆనాడు నాకంతటి ధైర్యం, అంతటి తెగువ ఎలా వచ్చాయో? కాని అంతటి తెగువ వెనుక ఉన్న ఒక చిన్న మచ్చ నన్ను ఇంకా కలవరపరుస్తూనే ఉంది. మీవారికి నేను చేసిన అన్యాయం క్షంతవ్యం కాకపోయినా, ఒక విధంగా నేనలాగే ప్రవర్తించాల్సి వచ్చింది. ఏం చేయను! అన్నపూర్ణా!' అంది విజయ.

నాకు అసలు మాట్లాడ బుద్ధికాలేదు.

నవ్వుతూ అంది విజయలక్ష్మి —

'నీకు యిలాగ చెపితే బహుశా అర్థం కాకపోవచ్చు. విశదంగ చెబుతాను విను.'

క్షణం ఆలోచించి, గతం అంతా గుర్తుకు తెచ్చుకుంది కాబోలు, దానికి గుర్తుగ దీర్ఘంగ నిశ్వసించింది విజయలక్ష్మి.

'ఎక్కడ మొదలుపెట్టాలో తెలియడం లేదు గాని, ఖచ్చితంగ ఇది నా పెళ్లిరోజున బయటపడింది—నాకు ప్రసాదరావంటే చాల యిష్టం.' అంది విజయలక్ష్మి.

తటాలున అడిగాను — 'ప్రసాదరావెవరు ?'

నవ్వుతూ జవాబిచ్చింది — 'నా భర్త పేరు ప్రసాదరావు. ప్రసాదరావంటే నాకు చాల యిష్టం. ఈ ఇష్టాన్ని ప్రేమ అని నువ్వంటే నా కభ్యంతరం లేదు. కానీ ఈ యిష్టాన్ని యింట్లోవాళ్లకు యెలా తెలియజెప్పాలో అర్థం కాలేదు నాకు. అతడు మాకన్న తక్కువ కులస్థుడని మా యింట్లోవాళ్లు నిరాక్షేపణీయంగ ఆక్షేపించేవారు. అందుకే భయపడ్డాను నేను. మా యింట్లోవాళ్లకు నేను తెలియపర్చలేదు.

'అపుడు పరిచయం అయింది — పరిచయం అని అనకూడదేమో కానీ, ఇంకే మనాలో నాకు తెలియడం లేదు — వయసు దాటిపోతోందంటూ—శుద్ధ అబద్ధం అది, నా వయసు అప్పటికి పద్దెనిమిదేళ్లు అంతే! ఊ, తొందరచేసి. పెళ్లి చేయాలనుకున్నారు. అనుకోవడం తడవుగ దొరికిన మీవారికి నన్ను చూపించారు, పెళ్లి తతంగంతో. పెళ్లిచూపుల తర్వాతేగా అంతా ఉన్నది అనే భావంతో పెళ్లి చూపులకు అంగీకారం వ్యక్తపరిచి, వకౌవంగా దాన్ని కానిచ్చాను.


'నా ఊహ ప్రకారం మీవారికి నేను నచ్చనంత మాత్రంలో పెళ్లి జరిగిపోతుందా అనే అనుకున్నాను నేను. పైపెచ్చు పీటలమీది పెళ్లికూడ ఆగిపోవడం మనకు తెలియని విషయమూ కాదు, అందుకే ఎక్కడో ఓ చోట గొడవజరిగి, పెళ్లి ఆగుతుందని ఆశించిన నేను చివరిదాకా ఆశాభంగం పొందుతూనే వచ్చాను.

'రేపు పెళ్లనగా ప్రసాదరావు అన్నాడు వెళ్లిపోదాం అని. ఆరాత్రి ఆలోచనలతో సతమతమయి చివరకు మీవారు వారితరపు చుట్టాలూదిగిన విడిదిమీదుగనే వచ్చేశాను నేను. అంతే— ఆ తర్వాత ఏం జరిగిందో నాకు తెలియదు—బహుశా మర్నాడు పొద్దున్నే నాపోకడ తెలిసి ఉంటుంది అందరికీ — గుండెలు బాదుకుంటూ అమ్మానాన్న ఏడ్చి ఉంటారు— అంతే!'

విజలయలక్ష్మి ఆడదికాదేమో ననిపించింది నాకు ఆ క్షణంలో. మనసు మమత అంటూ ఏదైనా ఉండిఉంటే—'గుండెలు బాదుకుంటూ మా అమ్మానాన్నా ఏడ్చి ఉంటారు'—అని అనగలిగేది కాదు!

'కానీ, అన్నపూర్ణా! ఆనాడలా చేశానె కానీ, మీవారిని అనవసరంగ బాధపెట్టానని బాధపడ్డ క్షణాలు ఎన్నో ఉన్నాయి. కానీ ఏంచేయను? ఆ అన్యాయాన్ని ప్రతిఘటించ గలగడానికే ఏదో ఉపకారం చేయాలనిపించేది నాకు—యధాలాపంగ పరిచయం అయిన నీవు, వారి ఇల్లాలివే అని తెలిసిన తర్వాతనే నీతో మరికొంచెం స్నేహంగ ఉండటం—మొన్న అనుకోకుండా లభించిన ఆ అవకాశాన్ని మావారికి విడమర్చిచెప్పి, వినియోగించుకోగలగటం జరిగింది—నాకు చాల తృప్తిగ ఉంది అన్నపూర్ణా!— మీవారికి నేను చేసినది అన్యాయమే కానీ, నేను మీకు మీవారికి మనస్తాప నివారణకోసం కొంత ఉపకారం కూడ చేయగలిగాననే తృప్తి నాకీనాడెంతగనో ఉంది—నన్నర్థం చేసుకోగలవుగదూ అన్నపూర్ణా!' అంది విజయలక్ష్మి.

నేనేకాదు, మనసుఉన్న ఆడదెవరైనా విజలక్ష్మిని అర్థం చేసుకోగలరనిపించింది ఆక్షణంలో నాకు. ●



భర్తను లొంగదీసుకోవడము ఎలా?

పరిమళా సోమేశ్వర్

భర్తలు మూడు రకాలని యింతకు పూర్వం చెప్పేను. అందులో మొదటిరకం భర్తలు (మూగి భర్తలు)ను లొంగదీసుకోవటమనే సమస్యే లేదనీ, ఆ ప్రవృత్తికి అలవాటు పడటం తప్ప భార్యకు వేరు శరణ్యంలేదని కూడా చెప్పేను. ఇక మిగిలిం దల్లా చిటపట భర్తలు, సాధింపు భర్తలూను. ముందు వారిలోని ఈ చిటపట తనాన్ని, సాధింపును తగ్గించటం కన్నా ముఖ్యం, వారిని భార్య...ఒక పురుషుడిగా, భర్తగా ఎలా లొంగదీసుకోవాలో చెప్తాను

భర్తను లొంగదీసుకోవటంలో ఫస్టు స్టెప్ — అతనిని తన సౌందర్యంతో ఆకట్టుకోవటం. ఈ విషయం వినగానే చాలామంది ఆడవాళ్ళు పెదవి విరిచేస్తారు —నాకు తెలుసు.


'అద్భుతమైన సౌందర్యంగల స్త్రీల మొగుళ్ళు ఎంతమంది వేశ్యావాడలు పట్టి తిరగటంలేదూ?' అనేస్తారు వెంటనే.

కాని సౌందర్యం అంటే ముఖముక్కు తీరు పొందికగా ఉండటమే కాదు. ఆ సౌంద ర్యానికి మెరుగులు దిద్దే ఆకర్షణకూడా ఉండాలి స్త్రీలో. ఐతే యీ ఆకర్షణ అనేది చాలావరకు మానసికమైన ప్రయ త్నాలవల్ల, సౌందర్యసాధనాల (టాయిలెట్ సామాన్లు వగైరా)వల్ల లభించేదని నా ఉద్దేశ్యం.

చాలామంది ఆడవాళ్ళు ఎంత అందంగా ఉన్నప్పటికి, తమ సౌందర్యంతో భర్తను ఎలా ఆనందింపజేయాలో గ్రహించటం చేతకానంత అమాయకంగా ఉంటారు. మరోరకం ఆడవాళ్ళు (ముఖ్యంగా చదువు కున్న నాగరిక స్త్రీలు) ఎంతసేపూ తమ కృత్రిమమైన అలంకరణతో, వేషధార ణతో బయటివాళ్ళను ఆకర్షించాలని తాపత్రయ పడుతుంటారు తప్ప ఆ అందం భర్త ప్రశంసకు పాత్రమై, అతని

భర్తని లొంగదీసుకోవడంలో మొదటి మెట్టు

అతనిని ఆందచందాలతో ఆకట్టుకోవటం



ఆనందంలో ధన్యమవ్వాలన్న ఆలోచనకి తావీయరు. ఇలా అజ్ఞానంవల్ల కొందరూ, మూర్ఖత్వంవల్ల కొందరూ ఎంత అందంగా ఉన్నప్పటికీ భర్తను చేజేతులా దూరం చేసుకుంటూంటారు ఆడవాళ్ళు.

సౌందర్యానికి ముఖ్యమైన అవసరం పరి శుభ్రత. పేరంటాలకు పార్టీలకు ఎంతో ఆడంబరంగా అలంకరించుకుని పోయే కొందరాడవాళ్ళను కనుక వంటయింట్లో చూసేమంటే ఝడుసుకుని చావల్సిందే! అందులో కొందరు రాత్రి కలలోకి కూడా వచ్చి బాధించేంత భయంకరంగా ఉంటారు.

చాలామంది ఆడవాళ్ళు యింట్లో ఉన్న సమయంలో ఎలా ఉన్నా చెల్లిపోతుం దనుకుంటారు. 'భర్తగా కట్టుకున్న మొగుడు ఎలా ఉన్నా భరించకేం చేస్తాడు?' అనుకుంటారు మరికొందరు. ఇది చాలా తప్పు అభిప్రాయం. ఏరకమైన ప్రవృత్తి గల మగవాడైనాసరే తన భార్య పరి శుభ్రంగా, అందంగా ఉండాలని కోరు కుంటాడు మనసులో.


సౌందర్యోపాసన అనేది ప్రతిపురుషుడి అంతరాంతరాల్లోనూ నిత్యి వెలిగే జ్యోతే! ఐతే కొందరి విషయంలో అది జ్వాజ్వల్య మానంగా ప్రకాశిస్తుంటుంది. మరికొందరి విషయంలో నివురుగప్పిన నిప్పులా ఉంటుందా భావం. పురుషుడిలోని యీ సౌందర్య పిపాసను తీర్చగల స్త్రీ దాంపత్య జీవితంలోని ముప్పాతిక సుఖాన్ని చూర గొన్నట్టే!

ఐతే సౌందర్యానికి హద్దెక్కడ? అందానికి నిర్వచనమేమిటి? అని కొందరు ప్రశ్నించవచ్చు. నిజమే అందాన్ని నిర్వచించ లేం. దానికి అవధులు కల్పించలేం. కాని సౌందర్యమంటే— యింతకు ముందు నేను చెప్పినట్లు కనుముక్కుతీరు పొందికగా ఉన్నంతమాత్రాన చాలదు. ఈశ్వరుని సృష్టిలోని ప్రతి వస్తువూ, ప్రతిప్రాణీ అందమైనదే! ముఖ్యంగా మనుషులలోని యీ అందాన్ని ద్విగుణీకృతం చెయ్య టానికి, బహిర్గతం చెయ్యటానికి కొంత సాధన సంయమనం అవసరం.

మీ మనసు నిర్మలంగా ఉంటే, మీకు మీ భర్తపైన అచంచలమైన ప్రేమ ఉంటే ఆ నైర్మల్యమే, ఆ ప్రేమే మీ ముఖంలో ప్రతిఫలించి మిమ్మల్ని అద్భుతమైన సౌందర్యవతిగా మార్చివేస్తుంది.

మీ ముఖం ఎంత వంకరగా వున్నా, మీ ముక్కు ఎంత అసహ్యంగా ఉన్నా మీనోరు





ఎంత వికృతంగా ఉన్నా మీరు ప్రేమగా 'ఆరాధనగా మీ భర్తను సమీపిస్తే ఆయన మిమ్ము కాదనలేదు. నువ్వు కురూపివి అన లేదు.

సరే యిదంతా—ఆధ్యాత్మికం.


ఇక లౌకికంగా ఆలోచించినా సౌందర్య సాధనాలకు ఈ రోజుల్లో లోటేం లేదు. ఎన్నో రకాల పౌడర్లు, క్రీములు, సెంట్లు తయారవుతున్నయ్ — స్త్రీలపాలిట కల్ప తరువుల్లా. వాటిని అవసరమైనంతవరకు (శృతి మించకుండా) వాడుకుని మీ సౌంద ర్యానికి మెరుగులు దిద్దుకోవచ్చు.

పగలల్లా పని సమయంలో ముఖ్యంగా ఆదివారాలు మీ భర్త యింట్లో ఉండే టైములో సాధ్యమైనంత పరిశుభ్రంగా ఉండటానికి ప్రయత్నించండి. వంట చేసే సమయంలో మరీ జిడ్డోడుతుంటే ఒకటికి రెండుసార్లు సబ్బు పెట్టి ముఖం తోము కోండి. 'నా భార్య ఎంత పని చేస్తున్నా ఎప్పుడూ వాడని పువ్వులా కలకలలాడు తుంటుంది' అనుకోవాలి ప్రతి భర్త.

అలాగే సాయంత్రం అయేసరికి ప్రతి

భర్తని...?


రోజూ తప్పనిసరిగా తెల్లచీర కట్టుకునే అలవాటు చేసుకోవాలి. 'ఆ రెండు నిమి షాలూ కళ్ళు మూసుకుంటే పోయె నా అందం చీకట్లో ఆయన చూడొచ్చేడా ?' అనుకుంటూ చాలామంది స్త్రీలు కుళ్ళు బట్టలతో, మసి చేతులతో, మట్టికాళ్ళతో భర్త చెంతకు జేరుతూంటారు. కాని సెన్సిటివ్‌గా వుండే మగవాడు అలాంటి భార్యను ఎన్నటికీ ప్రేమించలేడు—పైగా



అసహ్యించుకుంటాడు.

దేవాలయంలోకి వెళ్ళేముందు మీరు ఎంత శుచి, శుభ్రంగా ఉండాలని భావి స్తారో, భర్త సన్నిధికి వెళ్ళే సమయంలో కూడా అంత శుభ్రంగా, పవిత్రంగా వుం డాలి. 'క్లీన్లీనెస్ ఈజ్ ది గాడ్లీనెస్' అన్న సూక్తి వినే వుంటారు. పరిశుభ్రత అనేది దైవత్వానికి గల దగ్గర దారుల్లో ఒకటి. ఆ సంగతి మర్చిపోకండి.

ఇంక పోతే కబుర్లు చెప్పినంత సులు వుగా పనులు జరగవు కష్టపడి ఎలాగో సాయంత్రం పూటకని రెండు జతల తెల్లని దుస్తులు కొనుక్కున్నా వాటిని శుభ్రంగా, తెల్లగా ఉంచుకోవడం కూడా ఒక సమస్యే.



మీరుకొన్న తెల్లచీరను గనుక వరసగా నెలరోజులు పనిమనిషిచేత ఉతికించేరంటే ఆపైన అది నిజంగా మీరు కొన్న తెల్ల చీరో, లేక వెలిసిపోయిన బూడిదరంగు చీరో మీరే గుర్తుపట్టలేనంత అధ్వా న్నంగా తయారవుతుంది దాని స్వరూపం.

అందువల్ల శ్రమ అనుకోకుండా తెల్ల బట్టలను మీరే స్వయంగా ఉతుక్కో వాలి. మధ్యాన్నంపూట పక్కింటావిడతో ఆ అమ్మను గురించి, యీ అమ్మని గురించి ఆడిపోసుకునే బదులు ఆ టైమును యిలాటి పనులకు వినియోగిస్తే అన్ని విధాలా శ్రేయస్కరం.


తరువాత మల్లెల రోజులైతే తప్పని సరిగా మీ ఆయనను బెల్లించో, బెదిరించో మల్లెపూలు తెచ్చేట్టు చెయ్యండి.

'చారణా' పెడితే పాతిక పువ్వులుకూడా ఉండవు దండలో' అని మీ ఆయన కనుక విసుక్కున్నట్లయితే వాడుకగా ఓ పూలమ్మిని మాట్లాడుకుని రోజూ రెండణాల పువ్వులు కొనుక్కోవాలి. విడి పూలు చౌకగా లభించటమేకాక వాటిని దారంతో కడూ మీ ఆయన వచ్చేవేళకు చల్లగాలిలో, చక్కగా అలంకరించుకుని కూర్చున్నారంటే--- ఆ మనోహర దృశ్యాన్ని చూసి ఎంతటి జడుడైనా కదిలిపోక మానడు. మాటలకందని ఆనందం, విచిత్ర మైన సంతృప్తీ... యిలాటి చిన్న చిన్న సంఘటనల్లోనే జనించి భార్యాభర్తల అనుబంధాన్ని మరింత బిగువుచేస్తయ్. అలాకాక ఉదయంనుండి ఆఫీసు ఫైళ్లతో




విసిగిపోయి, సాయంత్రపు స్వేచ్ఛా వాయువులలోకి వచ్చేక ఆఫీసుల్లో పనిచేసే ఉద్యోగినులు, కాలేజీ అమ్మాయిలు, తెల్ల కోట్లు వేసుకునే మెడికల్ విద్యార్థినులు మొదలైన వయ్యారి భామలను, సుకుమారులను చూసి యింటికి రాగానే భార్య కనుక రేగిన జుట్టుతో, మట్టిగొట్టుకు పోయిన బట్టలతో, జిడ్డుమొహంతో ఎదురయిండంటే ఎంత ధర్మరాజుకైనా తిక్కరేగక మానదు. కనుక మానసికమైన సౌందర్యమేకాక శారీరకమైన ఆకర్షణలను కూడా ప్రతిభార్యా సదా కాపాడుకోవాలి అప్పుడు భర్తను లొంగదీసుకోవటమనే మహాప్రయత్నం చాలావరకు సులభ సాధ్యమవుతుంది.

(వైవారం: భర్తని లొంగదీసుకోడంలో రెండవ మెట్టు)





గోపాలం రంగుల కలలు



అందే గోపాలకృష్ణమూర్తి

గోపాలం ప్రేమించాడు. జనరల్‌గా ప్రేమించినవాళ్ళు మితంగా భోజనం చేస్తారు. ఇంకా మితంగా నిద్రపోతారు. మిగతా సమయాల్లో ఎక్కువగా ఆలోచిస్తుంటారు. రాత్రుళ్ళు చందమామను చూసి విసుక్కుంటారు. నిద్రపట్టక సతమతమవుతుంటారు. పొరబాటున కునుకు పడితే చాలు—కలలు కనేస్తారు!

అందరికిలాగానే ప్రేమ గోపాలాన్నికూడా ఎఫెక్ట్ ఇచ్చింది. అంచేత మితంగా పెరుగన్నం మాత్రమే భోంచేసి, అసలు నిద్ర రాక, చందమామను చూసి కసురుకుంటూ, విపరీతంగా ఆలోచిస్తూ, సతమతమైపోతూ, పొరబాటున మాగన్నుగా కునుకు తీశాడు. అంతే—వరసగా రెండు కలలు—టెక్నికలర్ కలలు—కనేసాడు.

ఒకరోజు గోపాలం అలా పూలబాటమీద నడుచుకొంటూ, 'జియా, బేకరార్ హై' ఈలపాట వేసుకొంటూఉంటే, అక్కడే సందు మొదట్లో—తీరుబడిగా కూర్చున్న బ్రహ్మదేవుడు 'రావోయ్ గోపాలం—రా, రా' అని ఆప్యాయంగా పిలిచాడు. మరీ బ్రహ్మదేవుడుగదా, బావుండదని—'వ్హాట్ సార్, తీరిగ్గా ఏదో సృష్టించే ఏర్పాటులో ఉన్నట్లున్నారు?' అన్నాడు గోపాలం. 'ఏం చేయమంటావ్ గోపాలం! భూలోకంలో చూస్తే నా ఆటలు సాగనీయకుండా ఈ సోకాల్డ్ మినిస్టర్లంతా కట్టుగట్టి ఎర్ర ముక్కోణాలతో కార్నేసుకు తిరిగేస్తూ, బర్త్ కంట్రోల్ చేసిపారేస్తున్నారు. ఇక నేనేం సృష్టించగలను అక్కడ? నేను సృష్టించిన ఈ మనుషులు నాకే 'ఎర్త్' పెట్టేస్తుంటే, ఈ భూలోకంమీద అసహ్యం పుట్టుకొస్తుంది. అందుచేత అదిగో ఆ చంద్రలోకంలో సృష్టి ప్రారంభిద్దామని, నా శాయశక్తులా ప్రయత్నించి, ఈ వేళ తెల్లారుఝామున ఓ అమ్మాయికి రూపకల్పన చేసాను. భూమ్మీద నేను ప్రవేశపెట్టిన 'ఈవ్' కంటే కొన్ని కోట్లరెట్లు సౌందర్యవతిగా ఈ అమ్మాయిని సృష్టించగలిగాను. రేపోమాపో ఈ మానవులు ఆ చంద్రలోకంలో నివసించే ఏర్పాట్లు చేసుకొంటున్నారుగదా, వాళ్ళక్కడికి వెళ్ళేసరికి ఈ 'బాలిక'ను చూసి అసూయ చెందాలి. నా సృష్టి ఎంత గొప్పదో చూసి వాళ్ల కళ్లు అంటుకుపోవాలి! అంచేతనే భూలోకంలో సృష్టించినంత విరివిగా ప్రాణులను అక్కడ సృష్టించను. ఎంచి ఎంచి, తూచి తూచి, మితమైన జనాభాను మాత్రమే అక్కడ ప్రవేశపెడ్తాను. ఇంతకీ, నా కొత్త సృష్టి చూసేవా?' అన్నాడు బ్రహ్మదేవుడు.

'లేదు సార్, నాకేం కన్పించడం లేదు.

ఏదీ ఆమె?' ఆశగా గోపాలం నోరుతెరచి నిల్చుండిపోయాడు.

బ్రహ్మదేవుడు నవ్వేడు. ఆ నవ్వులోంచి ఏదో వెలుగు ప్రసరించింది. వెలుగులో ఏదో రూపం అలా అలాగ్గా పెరిగి ఆగి పోయింది. బ్రహ్మ చేయెత్తి ఆశీర్వదించాడు. చేతిలోనుండి వెలువడ్డ వెలుగు కిరణాల చివర కనులు మిరుమిట్లు గొలిపే సౌందర్యరాశి! అయితే ఒకటి—ఆమెలో చలనం లేదు!

కాస్సేపు విస్తుబోతూ నిల్చుండిపోయిన గోపాలంవైపు గర్వంగా చూసేడు బ్రహ్మ. 'ఆఁ, ఈమెలో చలనం లేదని కంగారు పడమాకోయ్ గోపాలం! పేరుపెట్టిపిలిస్తే గాని ఈమె కదలదు, మెదలదు. ఆ పేరు అతి మధురంగా ఉండాలి. అతి సున్నితంగా ఉండాలి! అందానికి మారుపేరుగా ఉండాలి! ఆలోచించి చెప్పు. ఈమె కా పేరు నచ్చితే వెంటనే చలనం వస్తుంది. అప్పుడు నువ్వేం కోరుకుంటే అది ఆమే ఇస్తుంది! చూస్కో మరి, ఛాన్సు!' — అన్నాడు నవ్వుతూ.

గోపాలం ఉద్ధృతంగా ఆలోచించాడు. తను చదివిన కథల్లో జగదేకసుందరీ మణుల పేర్లన్నీ వల్లెవేసికొన్నాడు. బాగా ఆలోచించి 'ఆఁ!' అని ఎగిరి గంతేసాడు. 'చెప్పవోయ్, చెప్పు!' అన్నాడు బ్రహ్మ, మందస్మిత వదనారవిందంతో.

'మోనలీజా!' అన్నాడు గోపాలం. 'ఛ!' అన్నాడు బ్రహ్మ. 'నువ్వు కూడా శంకర్ జైకిషన్లలాగ కాపీ కొడ్తావనుకోలేదోయ్ గోపాలం! ఆ పేరు 'డావిన్సీ' తను చిత్రించుకొన్న కళాఖండానికి పెట్టుకొన్న పేరు. దానిని నా సృష్టికి—నా ప్రత్యేకమైన, ప్రాణప్రదమైనసృష్టికి పెట్టమంటావా? సెర్లే! అదీకాక, ఆ పేరు భూలోకంలో చాలామందికి ఉన్నది. మీ సినిమా హీరో దేవానంద్ అనే అతనున్నాడు చూసేవా—'

'ఆఁ, చూసేన్సార్, నా ఫేవరెట్ హీరో! అతని పిక్చర్లు నేను ఒక్కోటి నాలుగైదుసార్లు చూస్తాను. 'గైడ్' నాలుగుసార్లూ, 'జ్యూయల్ థీఫ్' ఆరు సార్లూ—'

'ఇదిగో నీ సొద నీదేగాని, నా మాట విననంటావ్, నేచెప్పేది పూర్తిగా విని ఆనక నీ సొద మొదలెట్టు!' కోప్పడ్డాడు బ్రహ్మ.

'సారీసార్, కానీయండిసార్ మీ హరి కథ!' వినయంగా అన్నాడు గోపాలం, చేతులు కట్టుకొని వంగుని.

'వోయ్, మరి విన్లెయ్యకు! మీ దేవానంద్ వాళ్లావిడ్ని 'మోనా' అని పిలుస్తాడు. ఆపేరుతెచ్చి ఇక్కడ పెట్టడాన్కి నాకిష్టం లేదు. అలాగే 'లీజా' అనే పేరు కూడా చాలామంది ఆంగ్లో ఇండియన్ ఆడపిల్లలకుంది. అటువంటి పేర్లు నాకక్కర్లేదు. ఇంతవరకూ ఎక్కడా ఆపేరు ఉండి ఉండకూడదు. పైగా, నా ఈ అపూర్వసృష్టికి అన్నివిధాలా సరిపోయినదై ఉండాలి! రెండో ఛాన్సు తీస్కో—' అన్నాడు బ్రహ్మ.

గోపాలం ఆలోచనలో పడ్డాడు. కాస్సేపొయ్యాక ఆనందంగా 'సార్ సార్!' అన్నాడు. 'ఛ, అదేం పేరోయ్?' 'సార్ సారా'—సర్వర్‌లాగాను! నువ్వింత ఛండాలమైనపేరు...'

'అబ్బెబ్బే—అది పేరు కాదు సార్! మిమ్మల్ని పిలిచాను అంతేగానీ...'

'అయితే ఏవిటో చెప్పు!'

'మరి...నాకు తోచినప్రకారం చెబుతాను! తవరేమీ కోంపడకూడదు—ఒకవేళ బాగోప్పోతే!' జంకేడు గోపాలం.

'ఫర్వాలేదు కానీయ్!' అభయమిచ్చేడు బ్రహ్మ.

'చూడండి, తవరీ సృష్టిని తెల్లారుఝామునే చేసేనన్నారుగదూ, అందుచేత సింబాలిక్‌గా—అంటే—ఉషఃకాలంలో సృష్టించబడింది గనుక—పాపపేరు 'ఉషశ్రీ' అనో సింపుల్‌గా 'ఉష'అనో... అబ్బే కంగార్లేదు, తమరి అభిప్రాయం సెలవీయండి!' అన్నాడు గోపాలం ఒబ్బిడిగా నిల్చొని.

బ్రహ్మదేవుడు ఆలోచనలో పడ్డాడు! కాస్సేపు సతమతమై 'నాకు సమ్మతమైనా ఆమెకు నచ్చలేదు గావును. అందుచేతనే చలనం రాలేదు. అయినా గోపాలం! ఆపేరు భూలోకంలో ఎంతోమందికి ఉన్నది. ఎన్నోకథలలో అచ్చయింది. అందుచేత వేరేపేరు సజెస్టు చెయ్. నీ పనివాడితనం నిరూపించుకో. తీస్కో మరోక్కఛాన్సు! ఆఖరిఛాన్సు! గుర్తుంచుకో గోపాలం! ఇంతవరకూ ఆపేరు మానవ మాత్రులెవరికీ ఉండి ఉండకూడదు. ఆపేరు వినబడగానే నా ఈ 'అపురూపమైన సృష్టి'న చలనం రావాలి! అప్పుడే అది సరైన పేరని భావించగలను—బ్రహ్మ మౌనం వహించాడు.

ఊహించడం ప్రారంభించాడు గోపాలం 'ఈ సుందరికి పేరు ఊహించడం ఇంత కష్టమా? ఊహాకందనిపేరు వేరే ఏదైనా ఉంటుందా? బ్రహ్మదేవుడి ఊహకే అందని పేరు ఈ సుందరికి పెట్టడం తనవల్ల సాధ్యమా? ఈమె కేవలం ఊహాసుందరేనేమో! ఔను, ఔను...' ఊహించుకొంటున్న గోపాలం ఒక్కపెట్టున 'ఊహా సుందరీ!' అని అరిచాడు!

ఎక్కడో వెయ్యిసితార్లూ, వెయ్యివీణలూ, మ్రోగినశబ్దమైంది!

ఎక్కడ్నించో కోటిమల్లెలూ, కోటి సన్నజాజులూ రాలి పడినయ్!

ఎన్నోచామంతులూ, మరెన్నో సంపెంగలూ చిరునవ్వులు చిందించినయ్!

ఎక్కడ్నించో—చిరుగజ్జెల సవ్వడి! మంచుపొగ, తుమ్మెదల ఝుంకారం! గోపాలాన్కి గుండె జల్లుమన్నది. సంభ్రమాశ్చర్యాలతో అప్రతిభుడై అలాగే నిల్చుండిపోయాడు.

ఊహాసుందరి సున్నితంగా నడుస్తూ, బ్రహ్మదగ్గర్కి వెళ్లి, 'గుడ్‌మార్నింగ్ డాడీ!' అన్నది వయ్యారంగా.

'సృష్టింపబడి క్షణమైనా కాలేదు; నువ్వుకూడా అప్పుడే ఆంగ్ల ధోరణిలోనే హాయలు పోతున్నావా తల్లీ!'అన్నాడు 'ఊహ' తలను నిమురుతూ.

'యస్ డేడీ, నన్ను చంద్రమండలానికి పంపుతానన్నారు గదా, అక్కడికొచ్చే అమెరికన్సు మరి నాతో అదే భాషలో మాట్లాడ్తారుగదా అని, ఇప్పట్నించే అలవాటు చేసుకొంటున్నాను' అన్నది ఊహ వినయంగా.

'నాకంటె ఎక్కువ దూరదృష్టి ఉందమ్మా నీకు! ఎంతైనా నువ్వు నా సృష్టివి కదా! సరే, చూడు; అతను ఎవరో తెల్సుగదా?' అన్నాడు బ్రహ్మ గోపాలాన్ని చూపెడుతూ.

'పొండి డేడీ, మరీ విన్లేస్తున్నారు. నన్ను సృష్టించింది మీరైతే నామకరణం వారేగదా!' అంటూ చీరకొంగు బొటన

క్రేలికి అదేపనిగా చుట్టేసుకో సాగింది 'ఊహ'.

'నీకు నచ్చినపేరుతో పిలిస్తే అతనికి నచ్చినదేమైనాసరే ఇచ్చేస్తానని అభయ హస్తమిచ్చేనమ్మా. దానిని నీద్వారానే అతనికి ఇప్పిసాను. కోరుకొమ్మను ఏం కావాలో!' అన్నాడు బ్రహ్మ.

'ఊహ' గోపాలంవైపు క్రీగంట చూసి, జడి ప్రక్కన జేరిపోయింది. "ఇదేవిటమ్మా—అడుగు ఏం కావాలో కోరుకొమ్మను!" బుజ్జగిస్తూ అన్నాడు బ్రహ్మ.

'ఊహ' ఓసారి మళ్ళీ గోపాలంవైపు చూసి, 'ఠపీ' మని కళ్ళుదించేసుకొని, మెళ్ళోని వజ్రాల పతకాన్ని చప్పరించేస్తూ, "ఊఊఁ, వేనడగను బాబూ!" అన్నది.

"చూడు గోపాలం, అమ్మాయి సిగ్గుపడుతుంది. నువ్వే చెప్పోయ్ ఏంకావాలో!" అన్నాడు నవ్వుతూ, బ్రహ్మ.

అంతే! గోపాలం ముడేసుకు పోయాడు. కుడిచేతిని ఎడమచేతితో పెనవేసేసి, ముకుళించుకుపోయి, కుడిచేతి బొటనవ్రేలిని నోట్లో పెట్టేసుకొని, దాని గోరుని తినేయసాగాడు. గోపాలంజుట్టు కళ్ళమీద పడిపోయింది. కళ్ళు జాలిగా, ప్రేమగా, గోముగా ఊహాసుందరికేసి చూసినయ్.

"అదేవిటోయ్, అలా శివతాండవం చేసేస్తున్నావేమిటీ? అరె, అలా అయిపోతున్నావేమిటీ?" — ఏవీ అర్థంకాక అడిగాడు బ్రహ్మ.

గోపాలం రంగుల కలలు

"హిహిహీ!" అన్నాడు గోపాలం అదే భంగిమలో..

"హిహిహీ!...హీ!! సీ...సిగ్గేస్తుంది సార్!" అని కాళ్ళలో బ్రేకులేసుకుంటున్నట్టుగా క్రింద పడిపోయాడు.

"అదేమిటోయ్ మరీ అంత సిగ్గు! లే లే. కోరుకో!" అన్నాడు బ్రహ్మ.

కాస్సేపైపోయాక తేరుకుని "అడిగేయమంటారా మరీ? అన్నాడు"

"తప్పకుండా. ఐ విల్ గివ్ ఎనీథింగ్ యూ వాంట్!" అన్నది ఊహ.

"హిహీ! ఐ...ఐ వాంట్..."

"ఆగిపోయారేం? ... అడగండి ..." ముందుకు వచ్చేస్తూ అన్నది ఊహ:

"ఐ వాంట్— ఊహాసుందరీ!" —

కళ్ళంటుకున్నాయ్ బ్రహ్మకి! సిగ్గుతో కుంచించుకుపోయి బ్రహ్మదగ్గర్నా వెళ్ళిపోయింది ఊహ. మౌనం వహించాడు బ్రహ్మ.

"ఏం మాస్టారూ! ఆడినమాట తప్పే ఆలోచనలో ఉన్నట్టున్నారు. అసలే మా భూమ్మీద మీకు పూజలెవరూ చేయరు. మీరు పాప్యులర్ దేవుడుకాదు. అందులోనూ మీరు విలాసంగా మానవులను సృష్టించడాన్కి వీల్లేకుండా ఎర్ర ముక్కోణాల జీవులు వీరవిహారం చేస్తున్నాయ్. ఇప్పుడు ఆడినమాట తప్పేరని తెలిస్తే కనీసం మీ పేరు తలచే సాధువుకూడా ఎవరూ ఉండరు అయిదు నిముషాలు టైమిస్తున్నాను. 'ఊహ'ను నాతో పంపేయండి"

"బ్లాక్‌మెయిల్ చేస్తున్నావా గోపాల! నీకిది అన్యాయం అనిపించడంలేదూ? నా అపూర్వ సృష్టిని నీతో భూలోకాన్కి తీసుకుపోతావా? మరేదైనా కోరుకో నాయనా!"

"ఇంకా నాలుగు నిమిషాల వ్యవధి మాత్రమే ఉన్నది!" గోపాలం హెచ్చరిక.

"నిన్ను చూస్తుంటే భస్మాసురుడి కథ జ్ఞాపకమొస్తున్నది గోపాలం. నా మాట విను—"

"వినను నాకు టైములేదు."

"కావల్సిస్తే వాచీ ఇస్తాను!"

"ఛీ బోడి విట్నూ మీరూను! వేగం ఊహను నాతో పంపండి—"

"తల్లీ, వెళ్తావామ్మా?" జాలిగా ఊహవైపు చూసాడు బ్రహ్మ.

"ష్యూర్ డేడీ! ఐ లైక్ హిమ్, ఐ...లవ్ హిమ్!" అంటూ చెంగున గెంతి గోపాలం చెయ్యిపట్టుకున్నది.—ఊహాసుందరి

స్తంభించి పోయాడు బ్రహ్మ! "వయసులో ఉన్న కుమార్తెలు ఎంతటి కృతఘ్నులు! కనిపెంచిన తల్లి తండ్రులను క్షణంలో కాలదన్ని, కన్నుపడిన వాడితో, కలసిపోయి, కిలకిలమంటూ—"

"వస్తాం డేడీ!"— ఊహ.

"వెళ్ళొస్తాం మామయ్యగారూ!"— గోపాలం.

ఆలోచనల నాపుకొంటూ జెట్టాపట్టాలేసుకొని ఛెంగున గెంతుకుంటూ వెళ్ళిపోతున్న ఊహని, గోపాల్నీ చూస్తూ అలానే కూర్చుండిపోయాడు బ్రహ్మ.

"చూడు ఊహా, నిన్ను 'ఊహా ఊహా' అని పిలిస్తే, మా భూలోకంలో చాలా ఆర్టిఫిషియల్‌గా ఉంటుంది. అంచేత 'సుందరీ సుందరీ' అని పిలుస్తాను, సరేనా!" అన్నాడు గోపాలం 'ఊహ' ముంగురులను సవరిస్తూ.


"నువ్వెలా పిల్చినా నాకిష్టమే గోపాల్!" అంటూ ఊహ గోపాలం బుగ్గమీద 'ము-' పెట్టుకొని పరుగెత్తింది కవ్విస్తున్నట్టుగా.

"సుందరీ — సుందరీ!" అంటూ అరుస్తూ అనుసరించాడు గోపాలం.

* * *

"సుందరీ—సుంగూ — సుం ద రీ!"

"రాస్కెల్, లే! పదింబావయింది,




మీ యిగుళ్ళ పూర్తి రక్షణ కోసం

బినాకా

టూత్ బ్రష్

ఒక్క బినాకా టూత్ బ్రష్‌లకు మాత్రమే గుండ్రటి కొసలు వుంటాయి. సిబావారిచే ఎంతో నిపుణతతో రూపొందించ బడ్డాయి. ఇగుళ్ళను గాయ పరచవు. ఏమాత్రం హాని చెయ్యవు బినాకా టూత్ బ్రష్‌లు ఎన్ని రకాలని? మీయింట్లో ప్రతి వాళ్ళకీ. ఎవరికి కావలసిన టూత్ బ్రష్ వాళ్ళ కోసంవుంది!



C I B A Cosmetics

సుందరి గుర్తుకొచ్చింది నీకు?'' అంటూ రూమ్మేట్ 'వాసూ' వీపుమీద చరిచాడు, గోపాలాన్ని.

'అబ్బ — ఉండరా,' బద్ధకంగా లేచాడు గోపాలం, వాసుని తిట్టుకుంటూ.

'ఈవేళ ఆదివారంగా, నువ్వు కలలు గంటున్న సుందరి 'బర్త్‌డేపార్టీ' సాయం త్రమే! లేచి ఇప్పట్నుంచి తయారవ్వు'

'అబ్బా!' అనుకొని ఒళ్ళు విరుచు కొన్నాడు గోపాలం

* * *

గోపాలం రంగుల కలలు

'మీరు నన్ను పార్టీకి పిల్చేరంటే నిజంగా కలో నిజమో తేల్చుకోలేకపోయాను మెనీ హేపీ రిటర్న్స్ ఆఫ్ ద డే మిస్ సుందరీ!' అంటూ చిన్న బహుమతి నందించాడు గోపాలం.

'థేంక్యూ వెరీమచ్' అంటూ చుట్టు ప్రక్కల వాళ్ళను లాంఛనంగా పరిచయం చేసింది.

''ఐయామ్ సారీ గోపాలమ్—నా పార్టీకి చీఫ్‌గెస్ట్‌ని మీకు పరిచయం చేయడం మర్చిపోయాను రండి—చీఫ్ గెస్ట్‌ని మొన్ననే అమెరికానించి తెప్పించేను అక్కడ డాక్టరేట్ తీసుకుని నాపార్టీకి హాజ రయేందుకు కంగారు కంగారుగా వచ్చేసే డాయన చూడు ఆనంద్, ఈయన గోపాల్ అని నా స్నేహితుడు. మాంఛి ఏక్టివ్ ఫిగర్. ఈయన డాక్టర్ ఆనంద్. పుడు తూనే నా మీద అన్ని హక్కులూ కొనేసు కున్నాడు. అంటే మా బావ అన్నమాట. నేనంటే పడి ఛస్తాడు. ఏం బావా, అవునా?'' అంటూ గడగడలాడించి సుందరి.

'హౌ డు యు డూ?' అంటూ చేయి ముందుకు జాచాడు డాక్టర్ ఆనంద్. గోపాలానికి స్పృహ లేదు!

* * *


స్పృహ వచ్చేసరికి గోపాలం ప్రక్క గోదనుండి లేవలేకపోయాడు. రెండురోజుల క్రితం నిజంగా జరిగినదంతా మళ్ళీ కలలావచ్చి కలతపెట్టింది రెండు రోజుల నుండీ నిద్రాహారాలుమాని, జుట్టురేపేసు కొని, గోళ్ళు పెంచేసుకొని, తినేసిన మూలంగా విపరీతంగా నీరసించి పోయాడు గోపాలం.

'కలకూ నిజానికీ ఎంత తేడా? తన మొదటి బంగారుకలలో తను ప్రేమించు న్న సుందరి ఊహాసుందరిగా ప్రత్య క్షమై, తనను ఊహాలోకాలలో విహరింప జేసి, 'వాస్తవం'లో 'బావ'ను పరిచయం చేసి, అధఃలోకాలకి విసరివేసి తను మాత్రం హాయిగా వెళ్ళిపోయిందే!' అనుకుని కుమిలిపోయాడు గోపాలం.

'మొదటికల నిజమై, రెండోది నిజంగా 'కలై'పోతే ఎంత బావుణ్ణు!' అనుకొని అంత విచారంలోనూ ఆప్టి మిస్టిక్‌గా ఆలోచించేడు.

'ఛీ! జీవితంలో ఎప్పుడూ కలలు కన కూడదు కనినా ఆశలు పెంచుకోకూడదు. ఇంతెందుకు, ప్రేమించకపోతే ఏ గొడవా ఉండదు. అందుచేత అసలు ప్రేమించనే కూడదు!'—రెండు 'రంగుల కలల' నీతిని సులభంగానే గ్రహించి, తెంపలేసుకొన్నాడు గోపాలం.


'ఇదుగో గోపాలం, సుందరి 'వెడ్డింగ్ కార్డ్' పంపింది' అంటూ రూమ్మేట్ అందించిన శుభలేఖను చూస్తూనే 'సుందరీ!' అంటూ తలగడలోకి తల దూరేసుకొన్నాడు గోపాలం! ●



సాంకేతిక సమాచారాన్ని సేకరించడానికి అపోలో-8 ప్రయోగానికి ముందు పశ్చిమ జర్మనీ ప్రయోగించిన రాకెట్ హీయోప్. భూమిచుట్టూ తిరిగే ఈ రాకెట్‌లోని సౌరఘటాన్ని చిత్రంలో చూడవచ్చు.

—(యు. పి. ఎస్—డాడ్.)

చంద్రముని చక్కట్లు



ఆంగీరస

గగనతలంలో అసంఖ్యాకాలుగా కానవస్తున్న గ్రహాల్లోనూ, నక్షత్రాల్లోనూ మనకు ముఖ్యమైనవి సూర్య చంద్ర గ్రహాలు రెండే. సూర్యుడు పగలు వెలుగునిచ్చే దివాకరుడు; చంద్రుడు రాత్రిని ప్రకాశింపజేసే నిశాకరుడు! చంద్రుడులేని రాత్రి ఎన్ని నక్షత్రాలున్నా రాణించదు. సూర్యుడు తీక్ష్ణకిరణుడు; అతనివైపు తేరిపారి చూడలేము. చంద్రుడెంతో చల్లనివాడు. అతన్ని చూడాలనే అనిపిస్తుంది అందరికీన్నీ.

ఈ ఆకర్షణను అనుసరించే అతని పేర్లు ఉన్నవి. చంద్రుడనేపేరు—ఆహ్లాదాన్ని కలిగించేవాడు—చది ఆహ్లాదనే అనే ధాతువుల్ల ఏర్పడింది. కర్పూరంవలెనే చల్లదనాన్ని కూర్చడం వల్ల చంద్రముడనేపేరు వచ్చింది. అతడు చల్లగా ఉండడానికి కారణం ఏమిటో? చంద్రుడు పాలసముద్రంలో పుట్టాడు. అందువల్లనే అబ్జుడు—నీటిలో పుట్టినవాడు అనే నామధేయం కలిగింది. నీళ్ల యొక్క పుష్పమే చంద్రుడని 'చంద్రమావా అపాం పుష్పం' అనే వేదవాక్యం తెలియజేస్తూ ఉన్నది.

మన కావ్యాల్లోనూ, ప్రబంధాల్లోనూ కృతికర్తలు తమర్ని గురించిగాని, కృతిభర్తలనుగాని గురించి చెప్పేటప్పుడు '......వంశపయః పారావార రాకా సుధాకర...' అని చెప్తూ వుండడం కద్దు. పాల సముద్రంలో పూర్ణచంద్రుడు ఉద్భవించినట్లు ఆ వంశంలో వీరు పుట్టారని అర్థం. చంద్రుడితో పోలిక గొప్పదని వారి అభిప్రాయం. అందానికి చంద్రుడు పేరు పొందాడు అందువల్లనే అందకత్తెలైన స్త్రీల ముఖాన్ని చంద్రుడిలో పోలుస్తారు.




తక్కిన గ్రహాలకంటె చంద్రుడు మనకు చాలా దగ్గరగా వున్నాడు చాలా అందంగా కనబడలాడు. పసిబిడ్డలు చంద్రుణ్ని 'చందమామ రావే, జాబిల్లి రావే' అని సంతోషంగా పిలుస్తారు

ఒక విచిత్రమైన కథ కూడా వుంది. శ్రీరాముడు చిన్నప్పుడు చంద్రుణ్ణి దగ్గరకు రమ్మని పిలిచాడట! అతడు రాలేదు. రాముడు బిక్కమొగం పెట్టి 'ఆ చంద్రుడిని తన దగ్గరకు రప్పించాలనీ, అతనితో ఆడుకుంటాననీ తల్లితో చెప్పాడు. పాపం! కౌసల్య ఏం చేస్తుంది? మెల్లగా, మరి పింతాలు పెట్టింది. రాముడు తన పట్టుదల విడవలేదు. ఇక ఏముందీ! 'బాలానాం రోదనం బలం' కదా! ఆ విధంగా తన శక్తిని ఆ బాలుడు చూపాడు దశరథుడికి ఈ వార్త అందింది. అతడు మంత్రిని పిలిపించి, శ్రీరాముని ఏడ్పు మాన్పించే ఉపాయం ఆలోచించమన్నాడు. మంత్రి ఒక్క క్షణం మాత్రం ఆలోచించి ఒక పెద్ద అద్దాన్ని తెప్పించి, చంద్రుని ప్రతిబింబం అందుపై పడేటట్లు నిలిపాడు. శ్రీరాముని ఏడుపంతా పోయింది కిల కిల నవ్వుతూ, ఆ చంద్రుని ప్రతిబింబంతోనే ఆడుకున్నాడు లేకపోతే చంద్రుడిని మనదగ్గరకు తెప్పించడం కాని, చంద్రుడిదగరకు మనం వెళ్లడంకాని సాధ్యమా?

విరహులకు చంద్రుడు విరోధి; బాధ కలిగించేవాడు అతనిమీది కోపంకొద్దీ విరహావస్థలో ఉండిన దమయంతి పగ సాధించడానికి ఒక ఉపాయం ఆలోచించినట్లు నైషధ కావ్యంలో సంస్కృతంలో శ్రీహర్షుడూ, తెలుగులో శ్రీనాథుడున్నూ చెప్పారు. శ్రీనాథుని అనువాదం యిదీ—

'గీ. ప్రాణసఖులార! వెన్నెల బయలి కిపుడు
మించుటద్దంబుఁ గోలయుఁ గొంచు రండు;
చోరుఁ డల చంద్రుఁ డద్దంబు సొచ్చి నపుడ
పంచనములేక వ్రేయుఁడీ పొంచియుండి'

దమయంతి చెలికత్తెలతో అన్నమాట యిది! అద్దాన్ని తీసుకొనివచ్చి వెన్నెలలో పెట్టమన్నది; చంద్రుడు ఆ ఆదర్శంలో ప్రతిబింబించినప్పుడు కర్రతో చావగొట్టమన్నది ప్రతిబింబాన్నయినా బాధించి కసి తీర్చుకున్న తృప్తిని పొందాలని ఆమె అభిప్రాయం!



భూలోకంవలెనే చంద్రాది లోకాలలో ప్రాణులు వున్నట్లూ, మహర్షులు తమ తపోయోగశక్తులవల్ల ఆయా లోకాల్లో సంచరించి వస్తూవున్నట్లూ మన పురాణాలనుబట్టి తెలుస్తూఉన్నది. అవన్నీ అభూత కల్పనలని చెప్పేవారూ, అపహాస్యం చేసేవారూ ఉన్నారు అయినా — తత్త్వం తెలుసుకొనే దృష్టితో—తక్కినవాటికంటె దగ్గరలోఉండే చంద్రమండలానికి వెళ్ళే ప్రయత్నం ఎందుకు చెయ్యకూడదు ? అనే ఆలోచన చాలా ఏళ్లనుంచి ఇప్పటి విజ్ఞానశాస్త్రవేత్తలలో నిపుణులైనవారికి కలిగింది. మొదట్లో కొంత అవధిని నిర్ణ

'ప్రశ్నావళి' శీర్షికకి ప్రశ్నలను పంపేవారు కవరుమీద స్పష్టంగా 'ప్రశ్నావళి.' ఆంధ్ర సచిత్ర వార పత్రిక, మద్రాసు — 1.' అని వ్రాయకోరుతున్నాము. — సం॥

చంద్రమునిచక్కట్లు

యించి 1980 ప్రాంతంలో చంద్ర మండలంలో మానవుడు ప్రవేశించడం సాధ్యపడవచ్చునని అనుకొన్నారు కాని నిరవధిక పరిశోధనలవల్లనూ, యంత్రాల నిర్మాణంవల్లనూ ఆ కాల పరిమితి తగ్గించబడుతూ వస్తున్నది ఈ విషయంలో ముఖ్యంగా అమెరికా దేశీయులూ, రష్యనులూ పోటాపోటీలుగా — తమ సాహసోపేతాలయిన ప్రయోగాల మూలంగా చాలా వరకూ కార్యాన్ని సాధించగలిగరు. అంతరిక్షనౌకల్లో ప్రయాణంచేసి, భూమండల గురుత్వాకర్షణశక్తిని అతిక్రమించి, నౌక నుంచి బయటికివచ్చి రోదసిలో విహరించి తిరిగి తమ నౌకను చేరుకోవడం, చంద్రమండలం చుట్టూ పరిభ్రమణ చెయ్యడం, తిరిగి నియమిత స్థానంలో అంతరిక్షం నుంచి భూమిమీదికి దిగడం చాలా అద్భుతమైన విషయాలు! ఈ మధ్య కొన్ని నెలల క్రితం అమెరికనులు చేసిన పరిశోధనలవల్ల రోదసీయాత్రవల్ల 1970 ప్రాంతంలో మానవుడు చంద్రమండలంలో ప్రవేశించడం సాధ్యమవుతుందని తెలిసింది కాని, అంతటితో ఊరుకోలేదు శాస్త్రజ్ఞులు! ఈ జూలై మాసంలోనే చంద్రమండలంలో ప్రవేశించడానికి నిర్ణయించారు.

అద్భుతమైన విషయం ఏమిటంటే — రోదసీ నౌక నుంచి వేరుపడిన చంద్రనౌక చంద్రమండలం చుట్టూ తిరగడమే కాకుండా చంద్రో పరితలాన్ని యాభయి కిలో అడుగుల ఎత్తునుంచి పరిశీలించి



ఛాయాచిత్రాలను గ్రహించింది. వాటిని బట్టి చంద్రుడిలో పెద్ద అఖాతాలున్నట్లూ, వాటిలో పెద్ద పెద్ద గుండురాళ్ళున్నట్లూ కూడా తెలిసింది

ఈ విషయాన్ని — చంద్రుడిలో గండి వుండడాన్ని మన మహాకవులే ఊహించారు. అల్లసాని పెద్దనామాత్యునిమను చరిత్రలో వరూధిని చంద్రుణ్ణి నిందిస్తూ

'త్రిపుర సంహార మొనరించునపుడు
హరుడు
బండి కల్లుగ నీమేను గండి చేసె'

అని అంటుంది ఇదివరలో — ఇది కేవలం కవి కల్పితమని అనుకొన్నాము గాని, యిప్పుడు యదార్థమై కానవస్తున్నది.

చంద్రనౌక తన కార్యాన్ని సాధించి తిరిగి వచ్చి రోదసీ నౌకలో ప్రవేశించడం గొప్ప విషయం! అలా జరగదేమో, చంద్రనౌక తన లక్ష్యాన్ని తప్పి పాతాళలోకానికి పోతుందేమో అని చోదకుడు కొంత కలతపడినా, ఆ రీతిగా కాకుండా కార్యక్రమం సవ్యంగానే జరిగింది


ఈ అద్భుతకార్యాన్ని అతి ధైర్యసాహసాలతో — తమ ప్రాణాలకు కూడా తెగించి సాధించిన రోదసీ వీరులు సెర్నన్, థామస్ స్టాఫర్డ్, జాన్‌యంగ్ అనే అమెరికనులు! వారి 'అపోలో-10' రోదసీ నౌక ఈ విజయాన్ని సాధించి తిరిగి భూమండలంలో క్షేమంగా తన నిర్ణీతస్థానాన్ని చేరుకుంది. ఎంతో ఆప్యాయంగా వారికి స్వాగతం యిచ్చిన బంధుమిత్రుల ఆనందానికి అంతం లేకపోయింది. వారికే కాదు యావత్ ప్రపంచానికీ ఆనందమే! మృతులై తిరిగీ జీవించినట్లుగానే అందరూ భావించారు. చంద్రమండల యాత్రా ప్రయత్నంలో రష్యాకంటె అమెరికాయే పురోగమిస్తున్నది.

అనుకున్న ప్రకారం అమెరికన్లు జూలయిలో చంద్రమండలంలో ప్రవేశిస్తే ఎన్నో విషయాలు తెలియవచ్చు. అక్కడ ప్రవేశించి, సురక్షితంగా తిరిగి భూమండలం చేరుకుంటే వారు మహత్తర — మానవాసాధ్యమైన కార్యాన్ని సాధించినట్లు రుజువవుతుంది.

అంతేకాదు — ప్రకృతి రహస్యాన్ని భేదించినట్లూ అవుతుంది.

ఆ శుభసమయాన్ని మానవలోకం ఎదురుచూస్తున్నది. ●

సీరియల్



బ్రతుకు బాట

పి. సత్యవతి

జరిగిన కథ

మాధవరావు, రఘుపతి, సుమిత్ర అన్నపూర్ణమ్మగారి సంతానం. తండ్రి చనిపోవడంతో కుటుంబభారమంతా మాధవరావుమీద పడుతుంది. మాధవరావు భార్య ఇందుమతి కొడుకు విశ్వనాథం సంసారాన్ని ఈదుకుంటూనే తమ్ముడు రఘుపతి, చెల్లెలు సుమిత్ర పెళ్ళిళ్ళు చెయ్యాలని సంబంధాలు చూస్తాడు. కాని, దూరంగా వుండి చదువుకుంటున్న రఘుపతి కులాంతర వివాహం చేసుకుంటున్నట్లు రాస్తాడు. దాంతో మాధవరావు కృంగిపోతాడు. మాధవరావు అంగీకారంతో సుమిత్ర కాలేజీలో చేరుతుంది అక్కడే ఆమెకు కుముదినితో పరిచయమవుతుంది తల్లి చావు బ్రతుకుల్లో వున్నప్పుడు భార్యతోసహా చూడ్డానికి వచ్చిన రఘుపతిని నిరివేసినట్లు చూస్తారు.

5

'ఇవ్వాళ నువ్వు మా ఇంట్లో వుండి తీరాలి!' అన్నది కుముదిని, సుమిత్ర చెయ్యిపట్టుకుని కారులోకి నెట్టి.

మధ్యాహ్నపు ఎండ ఎర్రగా వుంది.

పరీక్షలు పూర్తిచేసేసిన అమ్మాయిలు హాపీగా మాట్లాడుకుంటూ, మెల్లిగా వెళ్లిపోతున్నారు.

'తప్పకుండా వుంటాను.' అన్నది సుమిత్ర నవ్వుతూ.

'పరీక్షలన్నీ బాగా వ్రాసినట్లేనా?' అన్నది కుముదిని స్టీరింగ్ తీసుకుని, డ్రయివర్ని వెనక్కి పంపించి.

'నాకింకా బ్రతకాలనివుంది డియర్! అందుకే పరీక్షలు బాగా వ్రాశాను దయవుంచి తిన్నగా ఇంటికి చేర్చు—'

'బావుంది, నీకేం భయం అక్కర్లేదు—నేను చాలా రోజులనుంచీ డ్రయివింగ్ నేర్చుకుంటున్నాను...అయితే ఫస్ట్‌క్లాస్ ఇప్పుడా?' అన్నది కుముదిని

'నేనేం ప్రొఫెషనల్ కోర్సెస్‌లో చేరబోవడం లేదుగానీ, ఇందులో క్లాసువస్తే బి.ఏ. లో స్కాలర్‌షిప్ సంపాదించుకో వచ్చునని ఆశ!' అన్నది సుమిత్ర కిటికీలోనుంచీ బయటికి చూస్తూ.

'నాకూ అలాంటి కోర్సులు చదవాలనే ఉత్సాహం లేదు సుమిత్రా. జాలీగా బి.ఏ చదివేసి యూనివర్శిటీకి పోదామని ఉంది'

'ఈలోపున మీ బావగారు స్టేట్స్ నుంచి వస్తే ఫుల్‌స్టాప్—'

'లేదు సుమిత్రా! నేను చదువు పూర్తి చేసుకుని కానీ పెళ్లిచేసుకోను. అంత వరకూ ఆగే ఓపిక ఆయనకి లేకపోతే ఇంకెవర్నైనా చేసుకుంటాడు. మేమేం తాంబూలాలు పుచ్చుకోలేదుగా!' అన్నది కుముదిని! అలా అన్నప్పుడు ఆ అమ్మాయి ముఖంలో గాంభీర్యం చూసింది సుమిత్ర.

'ఎవరికుండే కష్టసుఖాలు, సమస్యలు వాళ్లకుంటాయి!' అనుకుంది

'వేసవిలో ఇక్కడ వుంటావా? ఎక్కడికైనా పోతావా?' అన్నది మళ్లీ—

'అక్క బెంగుళూర్లో వుంటోంది కదా! వేసవిలో రమ్మని వ్రాసింది. అమ్మా, నేనూ వెళ్లాలనుకుంటున్నాం. అన్నయ్యా, నాన్నగారూ చెల్లెళ్లూ ఇక్కడే వుంటారు. నెక్స్టు యియర్ వాళ్ళు వెడతారు. అందరం ఒక్కసారే వెడితే వాళ్లకి యిబ్బంది కదా!'

'అవును—' అన్నప్పుడు సుమిత్రకి విమల జ్ఞాపకం వచ్చింది. అమ్మపోయాక విమల ఒకసారి ఉత్తరం వ్రాసింది కానీ అందులో తనని రమ్మని వ్రాయలేదు. అక్క పెళ్లయ్యాక తను ఏ నాలుగైదుసార్లో వెళ్లివుంటుంది అక్కడికి. తను రావడమేకానీ, ఎవర్నీ పిలవదు విమల.

కొత్తగా పెళ్లైన తమ్ముడినీ, మరదల్నీకూడా పిలవనేలేదు.

'ఏమిటి ఆలోచిస్తున్నావు! నువ్వు విశాఖపట్నం వెడతావా! చిన్నన్నయ్య దగ్గరికి!' అనడిగింది కుముదిని.

'నేను వెడితే పిల్లలుకూడా బయలుదేరతారు నావెంట. వాళ్లందర్నీ పంపడానికి వదినె ఒప్పుకుంటుందో లేదో!' అన్నది సుమిత్ర

'నీకంతా ఎటాచ్‌మెంట్ ఎక్కువ! అందుకే అందరికీ నువ్వంటే మక్కువ!' అంటూ కారు ఆపేసింది కుముదిని. ఉద్యోగమేకాకుండా ఆస్తిపాస్తులు కూడా వుండడంవలన ధనవంతులకుండే హంగులన్నీ వున్నాయి వాళ్లకి. అద్దెకుంటున్నా చాలా పెద్దది ఇల్లు— గదులూ పెద్దవే అన్ని వసతులూ వున్నాయి కుముదిని నాన్నగారి గదిలో గోడలకి అమర్చిన పెయింటింగ్స్, బీరువాల్లో సర్దిన పుస్తకాలు, ఆయన సంస్కారాన్ని చాటుతున్నాయి. మొత్తం మీద ఇల్లంతా అధునాతనంగా, అందంగా వుంది. మనుష్యులుకూడా స్నేహంగా చనువుగా మాట్లాడారు త్వరగా వెళ్లిపోవాలన్న సుమిత్ర సాయంత్రందాకా వుండిపోయింది.

'మీరు వుండండి— సినిమాకి పోదాం' అని మారాం చేశారు కుముదిని చెల్లెళ్లు

'మా వదినె భయపడుతుంది— చెప్పకుండా ఎలా రావడం!' అంది సుమిత్ర.

'ఆవిడతో చెప్పే వెడదాం. మళ్లీ మిమ్మల్ని మాకారులో దిగపెడతాం—' అని పట్టుపట్టారు వాళ్ళు.

సినిమాలంటే పెద్ద ఇష్టమూ, అయిష్టమూ లేవు సుమిత్రకి. చూస్తే తలనొప్పి రాదు. చూడకపోయినా బాధలేదనే తత్వం.

'ఈ సాయంత్రం నీతో ఎన్నో చెప్పాలనుకున్నాను. వీళ్ళు సినిమా అంటూ మొదలెట్టారు.' అన్నది కుముదిని జడ అల్లుకుంటూ.

'నీకూ సమస్యలున్నాయా!' అన్నది సుమిత్ర, ఆశ్చర్యంగా.

'మనుష్యులందరికీ వుంటాయి—'

'మరి సినిమా ఎందుకూ! చక్కగా వీధివాకిలి ముందు వున్న అశోక చెట్లని చూస్తూ జాజిపందిరి క్రింద కుర్చీలు వేసుకుని కూర్చుని కబుర్లు చెప్పుకుందాం—' అన్నది—

'మా చెల్లెళ్ళు డిసప్పాయింట్ అవుతారు— వెళదాం—' అన్నది కుముదిని.

'నీవదిన పర్మిషన్ తీసుకుని ఈ రాత్రి మా యింట్లో వుండిపోకూడదమ్మా?'

'అలాగే కుముదినీ! తప్పకుండా!' అని అంగీకారం తెలిపింది సుమిత్ర.

డాబామీద జాజిపందిరి క్రింద మంచాలు వేశారు పక్కనగా. వెన్నెలతో పోటీపడి మెరుస్తున్నాయి జాజిపూలు. ఎన్నో సంవత్సరాలుగా దాచుకున్న పరిమళమంతా ఆరోజే వెదజల్లుతున్నట్టున్నాయి.

సినిమాచూసి అలసిపోయిన చెల్లెళ్ళు నిద్రపోయారు. తోడుగా పడుకున్న తల్లీ వంటావిడా నౌకరూ ఎప్పుడో నిద్రపోయారు—

'మా బావ అదో తరహామనిషి—' అన్నది కుముదిని నాందీ ప్రస్తావనగా—

'అంటే!'

'నా అభిప్రాయాలకీ అతని భావాలకీ బోలెడు తేడా వుంది—నాకన్న వయస్సులో ఏడేళ్ళు పెద్దకాబోలు. విరుడే వెళ్ళాడు స్టేట్స్‌కి.

'అసలే పీలగా వుంటావు చదువు— చదువు అంటూ హెల్త్ పాడు చేసుకోకు— నువ్వు చదువుకుని ఏం చెయ్యాలి కనుక! ఇంగ్లీషు ధారాళంగా మాట్లాడగలిగితే చాలు— నువ్వు కాన్వెంట్‌లో చదివిన పిల్లవాయె! నే నొచ్చేసరికి ఎలా వుండాలో తెలుసా! ముద్దబంతి పువ్వులా వుండాలి!' అన్నాడు వెళ్ళేటప్పుడు.

అతనామాటలు అంటూ వుంటే నా కెందుకో భయం వేసింది సుమిత్రా. అప్పుడే ఒక విధమైన పట్టుదలకూడా కలిగింది. ఏమైనాసరే నేను చదవదలచినంతవరకూ పూర్తయితేగానీ పెళ్ళిచేసుకోకూడదని—చిన్నప్పటినుంచీ మేం పెళ్ళి చేసుకోవాలని పెద్దల సంకల్పం. అందుకే అతను చదువుకోడానికి నాన్న చాలా హెల్ప్‌చేశారు! రెండేళ్ళల్లో అతను తిరిగి వస్తాడు. రాగానే పెళ్ళంటూ పట్టుబడతాడు. అప్పుడేమిటి చెయ్యడం?' అన్నది కుముదిని—'కొంతకాలం ఆగమని చెప్పు—'



'అతను వ్రాసేఉత్తరాలెలా వుంటాయో తెలుసా? ఎప్పుడూ అమ్మాయిలనుగురించే. సుగవాళ్ళతో సమానంగా త్రాగి క్లబ్బులో డాన్స్‌చేసే ఆ అమ్మాయిలను గురించి— వాళ్ళ అవయవ సౌందర్యాన్నిగురించి— ఒక్కొక్కసారి అవి చదువుతుంటే నాకు అసహ్యం వేస్తుంది—నేను చాలా పొడిగా వ్రాస్తాను జవాబులు—'

'చదువుమీద ఎక్కువ ఆసక్తి లేదు కాబోలు!' అన్నది సుమిత్ర.

'ఎందుకులేదూ! అతను చాలా శ్రమపడతాడు. బాగా చదువుతాడు. కానీ అతని అభిరుచులే నాకు గిట్టవు—తీరా అతనొచ్చాక నేను కాదంటే నాన్న బాధపడతారు!'

'ఎప్పటికైనా అతన్ని పెళ్ళిచేసుకో వలసిందేకదా! ఎంతకాలం తప్పించుకుంటావ్!'

'నాకు తప్పించుకోవాలని లేదు సుమిత్రా! చదువు పూర్తిచేసుకుని ఏదైనా వ్యాపకం పెట్టుకుని పూర్తిగా అతని ప్రపంచంలో కాకుండా కొంత స్వేచ్ఛగా బ్రతకాలని వుంది!'

'అమాయకంగా' పెద్దపెద్ద కళ్ళతో ఏమీ ఎరగనట్లు నవ్వుతూవుండే కుముదిని ఎంత లాజికల్‌గా మాట్లాడగలదు?' అని ఆశ్చర్యపడింది సుమిత్ర.

పైకి కనిపించే వ్యక్తికీ, లోపలవుండే వ్యక్తికీ చాలా తేడా వుంటుంది. ఈ ద్వంద్వాలు చాలా మందిలో వుంటాయి—

'నాకు సంవత్సరం క్రిందట ఇలా ఆలోచించేశక్తిలేదు సుమిత్రా! ఈమధ్యనే కలిగింది కొంత నీ స్నేహంవలనా, కొంత నాన్నగారి పుస్తకాల ప్రభావంవలనా,' అని నవ్వింది కుముదిని.

'మీ నాన్నగారు చాలా విశాల హృదయం కలవారు కుముదినీ—ఆయన నిన్ను తప్పకుండా అర్థం చేసుకుంటారు—నువ్వేమీ బాధపడకు — బెంగుళూరు వెళ్ళి వేసవి చల్లగా గడిపిరా!' అన్నది సుమిత్ర, రెప్పలు మూతపడుతూ వుండగా!

'అవును— నాకూ అదే విశ్వాసం!' అన్నది కుముదిని ఆకాశంవంక చూస్తూ.

'మీ నాన్నగారినడిగి ఈవేసవిలో చదువుకోడానికి మంచిపుస్తకాలు యిప్పించు—మళ్ళీ జాగ్రత్తగా యిచ్చేస్తాను' అన్నది సుమిత్ర.

'ఓ! దానికేం తప్పకుండా!' కుముదిని నవ్వింది.

*   *   *

సాయంత్రంవరకూ ఫెళ్ళునకాసిన ఎండ వున్నట్లుండి మాయమైపోయి ఆకాశం నల్లబడి పోయింది. ప్రపంచం చీకటై పోయింది. ఆఫీసులో దీపాలు వేసుకున్నారు గుమాస్తాలు గాలికి కిటికీరెక్కలు టపటప మని తలలు బాదుకుంటున్నాయి.

'వర్షంవస్తే కిటికీల్లోనుంచి జల్లు వడుతుంది—పైగా మనం కొంప చేరడం చాలాకష్టం— ఫైళ్ళు మూసేస్కుండి బ్రదర్స్ — అని హుకుం జారీ చేసేసాడు హెడ్‌గుమాస్తా—మాధవరావు ఉసూరుమని నిట్టూర్చి, ఫైళ్ళు విరుచుకుని లేచి నిలబడ్డాడు.

'మీ ఇల్లు మరీ దూరం కాబోలు—వేగం వెళ్ళు మాధవరావ్!' అన్నాడాయన మళ్ళీ—ఇంకొక ఏడాదిలో విశ్రాంతి పుచ్చుకోబోతున్న ఆయనసీటు తనకి రావాలని నాలుగేళ్ళనించీ కలలు కంటున్నాడు మాధవరావు—అందుకే ఆయనంటే అభిమానం మాధవరావుకి.

పెళ్ళిజరిగిన క్రొత్తలో ఆషాఢపట్టి క్రింద అత్తగారు యిచ్చిన పాత హంబర్ సైకిల్ నధిరోహించి ఇంటిదోవ పట్టాడు. వాహనం పదిబారలు సాగిందో లేదో టపటప మంటూ పెద్ద పెద్ద చినుకులు నెత్తిన పడ్డాయి. మరోనిమిషం పోయాక కుండపోతగా వర్షంపడటం మొదలైంది. ఒక పెంకుటింటిముందు సైకిల్ ఆపుకుని చూరుక్రింద నిలబడ్డాడు. ఇల్లు పాతది. చూరులోనుంచీ నీళ్ళు కారుతున్నాయి. ఇంట్లో విద్యుత్తు లేదు కాబోలు, సన్నని వెలుగు కనపడుతోంది కిటికీలోనుంచీ—అప్పుడు సాయంత్రం ఆరుగంటలే అయినా రాత్రి పదిగంటలకి మల్లె వుంది వాతావరణం.

మాధవరావుకి కాళ్ళునెప్పి పుడుతున్నాయ్ గాని వర్షం ఉధృతం తగ్గనేలేదు. వుండీ వుండీ ఆకాశం చీలిపోతూన్నట్లు మెరుపులు; మిన్నువిరిగి ముక్కలై నేల కొరిగినట్లు ఉరుములు. తలుపుతట్టి లోపలికి వెడదా మనిపించింది, కానీ, ధైర్యం చాలలేదు. గంటన్నర నిలబడిన తరువాత ఎవరో స్త్రీ తలుపుతెరుచుకుని బయటికి వచ్చింది:


'ఎవరది?' అన్నది కంగారుగా.

'నేను ఆఫీసునుంచీ ఇంటికి బయల్దేరాను—త్రోవలో వర్షం తగులుకుంది!' అందుకని చూరుక్రింద నిలబడ్డాను—' అన్నాడు మాధవరావు.

చీకట్లో ఆవిడముఖం కనపడలేదు మాధవరావుకి.

'హారేయ్ బాబీ! బ్యాటరీలైటు ఇలా తీసుకురా!' అని కేకేసింది ఆవిడ. వెంటనే పదహారేళ్ళ కుర్రాడొకడు లైటు తీసుకువచ్చి మాధవరావుమీద ఫోకస్‌చేశాడు. అతని వాలకాన్నీ, వానలో తడుస్తూన్న సైకిల్‌నీ పరీక్షచేసిన తరువాత, 'వచ్చి లోపలకూర్చోండి—వర్షంతగ్గాక వెళ్ళచ్చు' అన్నది ఆవిడ. దీపం వెలుగులో ఆ ముఖం పరిచితమైనదిలాగే కనిపించింది అతనికి. సందేహిస్తూ ఆగిపోయాడు.

'పరవాలేదు రండి' అని మళ్ళీ పిలిచింది,



బ్రతుకు బాట

వున్నది ఒకటేగది. అందులోనే వంట—భోజనాలు, పడకలు, అక్కడే బట్టలు కుట్టే మిషన్. పిల్లవాడు చదువుకునే టేబిల్. గదిచూస్తే అక్కడవుండే మనుష్యుల ఆర్థిక పరిస్థితి అవగాహన అవుతోంది.

లాంతరు పెద్దదిచేసి టేబిల్‌మీద పెట్టిందిఆవిడ. వయస్సు నలభై వుండవచ్చు. పాతచీరె కట్టుకుని ముతకజాకెట్టు వేసుకుంది. నుదుట తిలకంలేదు. వెంట్రుకలు దువ్వుకుని ముడి వేసుకుంది. చేతులకి గాజులు లేవు.

'మీ ఇల్లెక్కడో చెప్పారుకాదు!' అన్నది కుర్చీ తుడిచి మాధవరావు దగ్గరకు జరిపి.

'సత్యనారాయణ పురంలో —' అన్నాడు కూర్చుని తల తుడుచుకుంటూ.

'ఇప్పుడు అంత దూరం వెళ్ళాలన్న మాట —!'

ఆ గొంతు ఎక్కడో విన్నట్లేవుంది. కాదు—ఆగొంతు తను విన్నప్పటి గొంతు కాదు. చాలా మార్పులు వచ్చాయి. లాంతరు వెలుగులో ఆవిడ ముఖాన్ని మళ్ళీ పరీక్షగా చూశాడు. కాలంతెచ్చిన మార్పు స్పష్టంగా కనపడుతూన్నా, గతించిన సౌందర్య వైభవం తాలూకు స్మృతిచిహ్నాలు అక్కడక్కడా మిగిలేవున్నాయి ఆవిడ ముఖంలో—ఉత్కంఠను ఆపుకోలేక, 'మీరేమిటో—తెలుసుకోవచ్చునా? మిమ్మల్ని ఎక్కడో చూసిన జ్ఞాపకం!' అన్నాడు.

ఆవిడ చకితురాలై వెనక్కితిరిగి, 'నా పేరు సుబ్బలక్ష్మి—మాది మొదటినుంచీ నూజివీడు—ఆర్థిక పరిస్థితుల మార్పును బట్టి రకరకాల యిళ్ళల్లో నివాసం చేస్తున్నాను—' అన్నది నిర్లిప్తత నిండిన కంఠంతో.

'నన్ను గుర్తుపట్టారా?' అన్నప్పుడు మాధవరావు కంఠం వొణికింది.

'మీరు —మీరు—' తడబడుతూ ఆడిగింది.

'నేను మాధవరావును — ఇరవైఏళ్ల నాడు మనం ప్రక్క ప్రక్క ఇళ్లల్లో వుండేవాళ్ళం—' కిటికీలోనుంచీ బయటికి చూస్తూ నెమ్మదిగా అన్నాడు.

'మీరా?'

ఆవిడగొంతులో ఆవేదన, ఆశ్చర్యం, సంతోషం, విచారం అన్నీ ఒక్కసారిగా కదలడం గమనించాడు మాధవరావు. కోపం లేదు అనికూడా గుర్తించి ధైర్యం తెచ్చుకుంటూ, 'మిమ్మల్ని ఇలా చూస్తాననుకోలేదు' అన్నాడు పశ్చాత్తాపంతో.

'మనం అనుకున్నవన్నీ జరగవు—చూశారుగా ఇదీ నా జీవితం — పగలంతా ఈ మిషన్ కుడుతాను— అబ్బాయి ఫిఫ్త్‌ఫారం చదువుతున్నాడు—ఇదే మాకు జీవనాధారం—'

'నీకెప్పుడు పెళ్ళయింది? భర్త ఎలా పోయాడు? నీకేం ఆస్తిలేదా!' మొదలైన ప్రశ్నలన్నీ కంఠంలో కదిలాయిగానీ ఒక్కటీ బయటికి రాలేదు. 'ఇదంతా నీవల్లనే నిజంగా నీవల్లనే' అని ఆవిడ అంటుందేమోనని ఆశించాడు. ఆవిడ ఆమాట అంటే ఎంత బావుండును! అనికూడా అనుకున్నాడు. కాని సుబ్బలు—కాదు సుబ్బలక్ష్మి ఆ మాట అనలేదు—

కొంచెంసేపు మౌనంగా వుండిపోయి 'మీకెంతమంది పిల్లలు? అమ్మగారు బావున్నారా?' అనడిగింది.

'అమ్మపోయింది. ముగ్గురు పిల్లలు—ఒక అబ్బాయి—ఇద్దరమ్మాయిలు—మా చెల్లెలు బి. ఏ. చదువుతోంది—తమ్ముడికి పెళ్ళైంది. విశాఖలో వుంటాడు—' అని చెప్పేసి ఇక చాలా? అన్నట్లు చూశాడు.

కుర్రవాడు చదువుకోడం మానుకుని తమనే గమనిస్తున్నాడని తెలుసుకుంది కాబోలు, 'చదువుకో బాబీ!' అని హెచ్చరించింది.

'ఈ ఇంటికి అద్దె ఎంత?' అన్నాడు, ఏదో ఒకటి అనాలని.

'పదిహేను రూపాయలు కట్టడం చాలా కష్టంగావుంది—' అన్నది...

'మిషన్ కుట్టగావచ్చిన కొద్దిపాటి డబ్బులో తిండీ, కుర్రవాడి చదువూ అన్నీ జరగాలన్నమాట.' మాధవరావు ఆవిడవైపు జాలిగా చూశాడు.

బయట వర్షం ఉధృతం తగ్గింది. సన్నగా జల్లుపడుతోంది.

'కాసేపు కూర్చోండి—తడిసిపోతారు—' అన్నాడు బాబీ మాధవరావు ఉద్దేశ్యం కనిపెట్టి.

'ఏ స్కూల్లో చదువుతున్నావ్ బాబూ నువ్వు!' అన్నాడు మాధవరావు.

'ఎస్కె. పి. వి. వి.'

'మా అబ్బాయికూడా అక్కడే—వాడు ఫిఫ్త్‌ఫారం చదువుతున్నాడు. నీకు తెలిసే వుంటుంది. వాడిపేరు విశ్వనాథం—' అన్నాడు ఉత్సాహంగా.

'ఎవరు? పి. విశ్వనాథమేనా?'

'అవును— కంపోజిట్ మాథ్మాటిక్స్ తీసుకున్నాడు—'

'ఓ! నాకు బాగా తెలుసండీ—సత్యనారాయణ పురంనుంచి వస్తాడు. నాకు తెలీని ప్రాబ్లెమ్స్ చెబుతూ వుంటాడు—' బాబీ వుత్సాహంగా చెప్పాడు.

సుబ్బలక్ష్మి తలవంచుకుని జాకెట్టుకు గుండీలు కుడుతూ కూర్చుంది...

వర్షం తగ్గేవరకూ బాబీతో మాట్లాడి 'నేను వస్తానండీ!' అని లేచాడు మాధవరావు—

'మంచిది!' అన్నది సుబ్బలక్ష్మి ఏమీ పట్టనట్టు తలవంచుకుని.

'జరిగిందంతా మర్చిపో సుబ్బులూ—నన్ను క్షమించు—నీకు చాలా అన్యాయం జరిగింది—నీ కేదైనా సాయం కావాలంటే అడుగు—' అని చెప్పాలని అతని హృదయం ఆరాటపడింది. కానీ ఆ అవకాశం ఆవిడ అతనికి యివ్వలేదు—కనీసం తాను వెళ్తున్నప్పుడుకూడా ఆవిడ లేచి బయటికి రాలేదు. చిత్రమైన ఆలోచనలు నిండిన మనస్సుతో ఇంటిత్రోవ పట్టాడు మాధవరావు. అతని మనస్సులోని భావాలన్నీ ఎవరితోనైనా చెప్పుకోవాలనే ఆతృత కలిగింది. వెళ్ళగానే తువ్వాల అందించి మాట్లాడిన సుమిత్రతోనూ, భోజనం పెట్టి ఎదురుగా పీటవేసుకుని కూర్చున్న ఇందుమతితోనూ చెప్పాలని మనస్సు తొందర పడింది. తమాయించుకున్నాడు. సుబ్బలక్ష్మికి ఏదైనా సహాయం చెయ్యాలనే సంకల్పం దృఢతరమైంది. ఎలా? ఏవిధంగా సహాయం చెయ్యగలడు!

'ఏమిటండీ దీర్ఘాలోచన? రహస్యమా?' అని హాస్యమాడింది భార్య.

వివాహమైనప్పటినుంచీ తనకే సమస్య వచ్చినా ఆమెతో చెప్పకుండా వుండేవాడు కాదు అతను.

నిజానికి ఏ సమస్యలకైనా పరిష్కారాలు తనకన్నా ఆమె బాగా ఆలోచించ గలదు. కానీ ఈ సమస్య వేరు. అపార్థానికి దారి తీసే అవకాశం యిందులో చాలా వుంది.

అతనికి ఎంతసేపటికీ నిద్రపట్టలేదు. బారెడు జడకి కుప్పెలు వేసుకుని పువ్వుల పరికిణీ, ఓణీ వేసుకుని ఛెంగున గెంతే సుబ్బులు కదులుతోంది కళ్ళముందు. చెంపకు చారెడుకళ్ళు, నున్నటి బుగ్గలు, పొత్తుగా మెత్తగా నల్లగా వుండే అందమైన జుత్తు, నవ్వే పెదవులు—సుబ్బు అంటే ఎవరు యిష్టపడరు?

రోజూ కిటికీలో అద్దం పెట్టుకుని తల దువ్వుకుంటూ ప్రక్క పెరట్లో నీళ్ళు తోడుతూన్న సుబ్బుల్ని చూస్తూ నిలబడి పోయేవాడు. చేతులనిండుగా మట్టిగాజులు గల గల లాడించుకుంటూ తిరిగేదిసుబ్బులు. విమలకోసం అప్పుడప్పుడూ వచ్చేది. వరండాలో తననిచూసి టక్కున ఆగిపోయి వెనక్కి తిరిగేది!

యుక్తవయస్సులో మనస్సెప్పుడూ మృదువుగా వుంటుంది. అందమైన ఆలోచనలు చేస్తుంది. జాలితో కరిగిపోతుంది. ప్రేమతో పరుగులు పెడుతుంది. ఆవేశంతో ఎగిరిపడుతుంది. సుబ్బులుకు తండ్రి పెళ్ళి చేయలేక పోతున్నాడనీ, వాళ్ళ కుటుంబం గడవడమే కష్టంగావుందనీ చెప్పేది విమల. అలా చెప్పినప్పుడు మాధవరావు 'నేను కట్నంలేకుండా సుబ్బుల్ని చేసుకుంటాను' అనాలనుకునేవాడు, అనలేక పోయేవాడు.

ఓ రోజు మధ్యాహ్నం విమల అమ్మా ఎక్కడికో వెళ్ళారు. తనొక్కడే వున్నాడు ఇంట్లో. సుబ్బులు విమలకోసం వచ్చి వెనుదిరిగి పోబోయింది.

'సుబ్బులూ నీతో మాట్లాడాలి. ఆగు—' అన్నాడు.

'మీతో మాట్లాడితే మాఅమ్మ తిడుతుంది' అమాయకంగా అనేసింది సుబ్బులు.

'ఫర్వాలేదులే—కూర్చో—'

'చెప్పండి—వినేసి పోతాను—' గుమ్మం దగ్గర నిలబడి దిక్కులుచూస్తూ అడిగింది.


'నేనంటే నీ కిష్టమేనా?' ఏం మాట్లాడాలో తెలీక అలా అడిగాడు.

'ఏమో నాకేం తెలుసు! నే వెడతాను—' భయంగా కదిలింది సుబ్బులు.

'నిన్ను నేనేం చెయ్యను—ఇలాకూర్చో' చెయ్యి పట్టుకుని కుర్చీలో కూర్చోపెట్టి, 'నిన్ను పెళ్ళిచేసుకోవాలనుకుంటున్నా నిజం చెప్పు—నేనంటే యిష్టంలేదూ?' అనడిగాడు ధైర్యంగా.

ఆ అమ్మాయి తనవంక విస్ఫారిత నేత్రాలతో చూసింది కొంచెంసేపు. తరువాత కళ్ళనిండా నీళ్ళు నింపుకుని, వొంగి తన పాదాలను కళ్ళకద్దుకుని పరుగెత్తుకువెళ్ళిపోయింది.

(ఇంకా ఉంది)



“నైన్ మల్ ది అఫీసర పరేక్షా”
లేక
అయ్యో బాబోయ్! అంత డబ్బెక్కడిది?

రాజస్థాన్ (జాలోర్ ప్రాంతం)లో ఏర్పడిన కాటకానికి దేశంలో అన్ని మూలల నుంచీ రాజస్థాన్ ముఖ్యమంత్రి సుఖాడియాకు విరాళాలు వచ్చాయి. బగోరా (జాలోర్ జిల్లా) కు చెందిన నైన్‌మల్ ఫూంజాజీ షా అనే అతను ఇరవై అయిదు లక్షల రూపాయలు (నగదట.) ముఖ్యమంత్రికి యిచ్చాడు.

ఎవరీ నైన్‌మల్!

25 లక్షలు విరాళంగా యివ్వగలిగిన యీతని ఆర్థిక స్థోమత ఎంతటిది సన్మార్గ సంపాదన డబ్బేనా! ఇంత డబ్బు యిచ్చిన యీ వ్యక్తిని గురించి ప్రభుత్వానికి, ఆదాయపు పన్నుశాఖకి తెలియజేయడం న్యాయంకాదా అన్న విషయాలు ఆనంద సౌరభ్యంలో వున్న మంత్రిగారికి తట్టనే లేదా? లేక వ్యక్తిగత స్నేహంవల్ల యీపాటి అనుమానం రాలేదా!

కానీ దేశం గొడ్డుపోలేదు.

ఆరాలు తీయనే తీశారు.

జాలోర్‌కి చెందిన బగోరాలో పుట్టి, బొంబాయిలో స్థిరపడి వ్యాపారంలో పైకి(?)వచ్చిన నైన్‌మల్ ఫూంజాజీషా 32 ఏళ్ళ మార్వాడీ యువకుడు. కడు ధనవంతుడే గాక రాజస్థాన్ రాష్ట్రంలోనూ ఇతర రాష్ట్రాలలోనూ మంత్రులతోనూ మిక్కిలి పెద్దవారితోనూ స్నేహమూ, సంబంధమూ వున్న వ్యక్తట. ఇతనికి దుబాయ్‌లో ఓ బాంకులో 67 కోట్ల, 67 లక్షల 77 వేల 80 రూపాయలు వుందట.

బాబోయ్ అంత డబ్బే! ఇంత ధనమే!!

నైన్‌మల్, అతని తండ్రి కొన్నేళ్ళ క్రితం వ్యాపార నిమిత్తం బొంబాయి చేరారట. నైన్‌మల్ తండ్రి కామాఠీపుర అనేచోట వ్యభిచార గృహాలు నడిపేవాడట. ఇంతేగాక భవనాలు తీసుకుని విడివిడి రూములుగా అద్దెలకు యిచ్చేవాడట. నైన్‌మల్ మాత్రం వడ్డీ వ్యాపారం చేసేవాడట. అతని తమ్ముడు చంపాలాల్, అతనూ కలిసి ‘నైన్‌మల్ చంపాలాల్ కంపెనీ’ అనే సంస్థను పెట్టారట. నైన్‌మల్ వడ్డీ వ్యాపారమూ, భూమి తనఖాల వ్యాపారమూ గాక, బంగారం— వెండి వ్యాపారం కూడా చేసేవాడట. అయితే యిది ఏ రకం వ్యాపారమో మాత్రం యింకా అధికార పూర్వకంగా తేలలేదు. విదేశీవస్తువులను మన దేశంలో అమ్మడానికి, మన దేశంలోనివి విదేశంలోకి పంపడానికి యీాయన విదేశీద్రవ్యం తీసుకునేవాడనీ, ఇలాటి మొత్తమే జనవరి నెలలో అతనిపేర దుబాయ్‌లో ఒక బాంకులో చేర్పబడినదనీ అంటున్నారు.

కొన్ని నెలల క్రితం 2 కోట్ల రూపాయలు ఖరీదుచేసే 1,92,281 వాచీలు స్మగుల్ చేయడం, 14 లక్షలు ఖరీదుచేసే 14,100 వాచీలు పట్టుబడడం— యీ రెండూ నైన్‌మల్‌కు సంబంధించినవే అన్నారు. ఈ 14 లక్షల వాచీలు బొంబాయి జూహూ బీచ్‌లో పట్టుకున్నారు. ఇంతేగాక ఏప్రియల్ 9 న పట్టుకున్న 9.5 లక్షల విలువచేసే 10,054 వాచీలు (దేశ్‌ముఖ్ లేన్‌లోని ఫెర్నాండిస్ భవనంలో) యీ నైన్‌మల్ కేసుకు చెందినవే నంటున్నారు. విదేశీ గడియారాలు మనదేశంలో అమ్మితే అతనికి 200 శాతం లాభం వస్తుందట.

దుబాయ్‌లో జనవరిలో అతని ఎకౌంటులో చేర్పబడిన 67,67,77,080 రూపాయలూ ఎక్కడివంటే అతనసలా ప్రశ్న వినిపించుకోవటం లేదట. నైన్‌మల్ ఫూంజాజీ కేవలం వ్యక్తి కాదనీ ఒక సంస్థ అనీ అంతా అనుమానిస్తున్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వం తీసిన ఆరాల ఫలితంగా కోర్టు విచారణ జరిపి 15 లక్షల జామీనుమీద విడుదల చేయబోతే ‘అతన్ని వదిలిపెడితే సాక్ష్యులను—ఆధారాలను— సాక్ష్యాలను అవలీలగా మార్చివేయగలడు’ అని ఆ ప్రభుత్వం వాదించి నెగ్గింది. ప్రస్తుతం ఫూంజాజీ ఆజాద్ మైదానం పోలీసు స్వాధీనంలో వున్నాడు.

ఇతని వివరాలింకా తేలాల్సినవి చాలా వున్నాయి.

ఇతను దానకర్ణుడేగాక—

కుబేరుడూ కూడాను.


అంత డబ్బు ఎక్కడ్నుంచి వచ్చింది!

అలనాటి కుబేరుడికి మాత్రం ఎక్కడిది!

కర్ణుడన్ని దానాలు ఎలా చేశాడు.

ఏమిటో... ఈ యీాల ఎవర్ నైన్‌మల్!

— [illegible]



మూర్తి, డి. ఆర్. హిండాన్.

ప్ర: మీకు పుట్టుకతో అందం వచ్చిందా, వయస్సులో అందము వచ్చిందా?

జ: పుట్టుకతో వచ్చిన అందానికి వయస్సు మరింత అందాన్ని అందించింది.

ప్ర: మీ జీవితంలో (నటి అయి) యింకా సాధించవలసినది ఏమి?

జ: నా జీవితంలో (నటిగా) నేను యేం సాధించానని, సాధించాల్సినది మున్ముందే వుంది.

ధనంజయపాత్రో, బరంపురం.

ప్ర: ఏమండీ, మానవుడు అంధుడుగా ఎప్పుడు మారిపోతాడు?

జ: అహం హద్దులు మీరినప్పుడు

ప్ర: అల్లరిగా వుండే అమ్మాయిలు పెళ్లి అవగనే బుద్ధిమంతురాళ్ళుగా ఎందుకు మారిపోతారు?

జ: వాళ్ళను అల్లరి చేసే జతగాడు దొరికినందువల్ల.

ఎస్. డి. కాదర్‌వలి, ఆకివీడు.

ప్ర: చిత్రపరిశ్రమను జాతీయం చేయాలనే సూచనతో తమరు ఏకీభవించగలరా? ఇలా చేయుటవలన పరిశ్రమకు లాభమా? నష్టమా?

జ: జాతీయం చేసినా, చెయ్యకపోయినా నాకు వచ్చే నష్టం యేం లేదండీ.

ఎవడో హాస్యబ్రహ్మ పట్టాల మీద
'అరటి పండు తొక్క వేసాట్ట -
రైలు పట్టాలమీంచి జారి
పడిపోయింది రా





పి. ఎస్. ప్రసాద్, క[illegible]

ప్ర: మీరు పద్మశ్రీ నాగేశ్వరరావు, పద్మశ్రీ ఎన్. టి. రామారావుగార్ల ఆతలో నాయికగా ఎన్ని చిత్రాలలో నటించారు? వాటి పేర్లు చెప్తారా?

జ: పద్మశ్రీ నాగేశ్వరరావు గారితో సురేష్ మూవీస్ చిత్రంలోనూ, శ్రీధర్ మూవీస్ చిత్రంలోనూ నటిస్తున్నాను. పద్మశ్రీ రామారావు గారితో "శ్రీ కృష్ణ పాండవీయం", "పరమానందయ్య శిష్యుల కథ" చిత్రాలలో నటించాను. ప్రస్తుతం "భలేతమ్ముడు", "ఏకవీర" పి. ఎస్. ఆర్. పిక్చర్స్ జానపదంలో నటిస్తున్నాను.

ఫి. వి. రెడ్డి, చండిఘర్—3 (ఐ. ఏ. ఎఫ్.)

ప్ర: మీ అభిమాన సైనికులకు మీరు ఎలాంటి ఎన్‌కరేజ్‌మెంట్ యిస్తారో తెలుసుకోవాలని వుంది?

జ: దేశాభిమానాన్ని ఎప్పటికప్పుడు గుర్తుచేసుకుంటూ, దేశాన్ని విద్రోహుల బారినుండి తప్పించడమే ధ్యేయంగా పెట్టుకోమని చెప్పడమే నేను నా అభిమాన సైనికుల కిచ్చే ప్రోత్సాహం.

వి. సురేంద్రరెడ్డి, కానాపూర్.

ప్ర: మీ మాతృభాష తమిళమా, తెలుగా, కన్నడమా?

జ: ఇవేవి కావు. మళయాళం నా మాతృభాష.

బి. ఎస్. ఆర్. సి. ప్రభు, కాకినాడ.

ప్ర: వచ్చేజన్మలో ధనం కావాలంటే ఈ జన్మలో డబ్బు దానం చేయాలి. వచ్చే జన్మలో విద్యావంతులవాలంటే ఈజన్మలో విద్యాదానం చేయాలి. అలాగే వచ్చే జన్మలో సౌందర్యం కావాలంటే ... ఈ జన్మలో యేం చేయాలి?

జ: మనం ఏం కావాలంటే వస్తుందంటే, యేమయినా చెయ్యొచ్చు. కానీ ఏదయినా వారి వారి పూర్వజన్మ పుణ్యఫలితంగానే జరుగుతుందని నమ్మేవాళ్లలో నేనొకతెను.


బహుమతి పొందిన ప్రశ్న

పి. వెంకటకృష్ణమనాయుడు, మునగపాక.

ప్ర: స్త్రీ మొదటి కానుపులో ఎన్ని కష్టాలు అనుభవించినా, అవన్నీ వెంటనే మరచి యింకా యింకా సంతానం కావాలి అని కోరుకుంటుంది, ఎందుచేత?




జ: "మాతృత్వం" లోని మహిమ సుమండీ.



'జరిగినకథ' లో కృష్ణ, జగ్గయ్య.

అతగాడి తల్లి. ప్రేయసి జానకమ్మ. కానీ ఉద్యోగిగా తన బాధ్యతను నిర్వర్తించాలిగా. ఏమి చెయ్యాలోనని ఆలోచిస్తున్న సమయంలో శ్రీ కాంతారావు అక్కడికి వచ్చారు. కాంతారావు ఎవరు? ఆయనకూ ఉరికంబంవద్ద నిలబడివున్న స్త్రీలకు యేమిటి సంబంధం? అనేది ప్రశ్నలకు నవభారత్ కంబైన్స్ 'ఉక్కు పిడుగు' సమాధానమిస్తుంది. ఈ చిత్రాన్ని ప్రేక్షకులనాకర్షకంగా వుండడానికి తగిన మసాలాను దర్శకుడు శ్రీ జి. విశ్వనాథం జొప్పించి, మిమ్మల్ని మెప్పించే ప్రయత్నాలను చేస్తున్నారు. శ్రీ మహతి వ్రాసిన కథకు, శ్రీ



'విజయరాముడు' లో రాజసులోచన.

కాంతారావు ఎవరు?

వాహినిలోని మరో ఫ్లోర్‌లోకి వెళ్ళాను. పెట్టుచుట్టూ జనం మూగి వున్నారు. శ్రీమతి శ్రీరంజని, కుమారి విజయలలిత ఉరికంబం దగ్గర నిలబడి వున్నారు. శ్రీ సత్యనారాయణ వారిద్దర్నీ ఉరితీసేం

సినిమా

దుకు వుద్యుక్తుడై ఆవేదనతో ఒక అడుగు వెనక్కు వేసాడు. అలా సత్యనారాయణ వెనుకంజ వెయ్యడానికి కారణం వారిద్దరూ



'రాజసింహ' లో కాంతారావు, వాణిశ్రీ.

టూరి సంభాషణలను సమకూర్చారు. శ్రీయుతులు కాంతారావు, రాజనాల, రాజబాబు, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, సాలిపాళ, రాజశ్రీ, విజయలలిత, విజయశ్రీ, రాధిక మరియు శ్రీరంజని, విహానాకుమారి ముఖ్యపాత్రలను ధరిస్తున్న ఈ చిత్రానికి శ్రీ మధు ఛాయను, శ్రీ కోదండపాణి సంగీతాన్ని, శ్రీ నారాయణరావు దుస్తులను నిర్వహిస్తున్నారు. ఈ జానపద చిత్రాన్ని శ్రీ ప్రకాశరావు, శ్రీ సుధాకరరెడ్డి నిర్మిస్తున్నారు.

* * *

రికార్డింగు థియేటర్లో శ్రీ బాం

సుబ్రహ్మణ్యం పాడిన పాటను మీకు తెలియ చేస్తున్నాను.

'ఈ కాలంలో ఆడవారు యింతేలే భామా' అంటూ హీరో కృష్ణ, పుష్పాంజలి చిత్రాలయా వారి తొలిచిత్రానికిగాను శ్రీమతి విజయనిర్మలవద్ద పాడే యీ పాటను శ్రీ వీటూరి వ్రాశారు. శ్రీ కోదండపాణి సంగీతాన్ని వినిపించారు. శ్రీ అయ్యన్ మూర్తి దర్శకత్వం నిర్వహించే యీ సాంఘిక చిత్రాన్ని శ్రీ జిలాంభాషా నిర్మిస్తున్నారు.

మడికట్టుకున్న కాంచనని చూసి మతిపోగొట్టుకున్న కృష్ణ

వాహినినుండి భరణికి బయల్దేరాము. అక్కడ విజేతావారి 'జరిగిన కథ' షూటింగును చూశాను. నేను యేం చూశానో మీకు చెప్తాను.



'ముహూర్తబలం' లో జ్యోతిలక్ష్మి.

అది డ్రెస్సింగురూము. అద్దం ముందు శ్రీ కృష్ణ నిలబడి తలదువ్వుకుంటూ వుంటారు. కుమారి కాంచన ప్రసాదం పళ్లెం తీసుకుని అతనున్న గదిలోకి వచ్చింది.


కాంచన : ఏమండీ?

కృష్ణ : ఏమండీ?

(చిరునవ్వు విసురుతూ) కాంచన : ప్రసాదం. (పళ్లెం చూపుతుంది.)

కృష్ణ : ప్రసాదం... బాగుంది.

కాంచన : తినకుండానే.



'భలేరంగడు' లో నాగేశ్వరరావు, వాణిశ్రీ.

కృష్ణ: తినాలా ... కళ్లారా చూస్తే చాలదూ—(కృష్ణ ఒక అడుగు ముందుకు వేస్తాడు. కాంచన ఒక అడుగు వెనక్కు వేస్తుంది.)


కృష్ణ : తడితల ... మడికట్టు... పెద్దబొట్టు ఆ చిరునవ్వు.

కాంచన : (సిగ్గునభినయిస్తూ) అబ్బ దూరం... మడి.

కృష్ణ : దూరంగావుంటే...అందుకునేదెలా?

కాంచన: ఏమిటండీ...మీకు మతేమన్నా పోతుందా?

కృష్ణ : ఆ !పోయింది. ఈ రూపంలో నిన్ను చూడగానే పూర్తిగా పోయింది.



'మామంచి అక్కయ్య' లో కె. ఆర్. విజయ, బేబి రాణి.

నాయిష్టదేవత నాకు ప్రత్యక్షమైంది. (అంటూ కాంచనచేయి పట్టుకుంటాడు)

కాంచన : అయ్యో ఏమిట్యండీ...పవిత్రమైన దైవప్రసాదం.

కృష్ణ ; అవును. పవిత్రమైన దైవప్రసాదం స్వీకరిస్తే కోరికలు నెరవేరుతాయంటారు.

కాంచన : ఏమిటో ఆ కోరిక?

కృష్ణ : కోరనా? కోరుకున్న తర్వాత వరం యివ్వకపోతే దైవత్వం తొలగిపోతుంది. నేను పిచ్చివాడినైపోతాను. (అంటూ కాంచనను దగ్గరకు చేర్చుకుంటాడు) 'కట్' అన్నారు దర్శకులు శ్రీ బాబూరావు. ఈ రససిద్ధిని చేకూర్చే సన్నివేశాన్ని 'జరిగిన కథ' చిత్రానికిగాను, శ్రీ బాబూరావు చక్కగా చిత్రీకరించారు. శ్రీయుతులు జగ్గయ్య, కృష్ణ అన్నదమ్ములుగా నటిస్తున్న యీ చిత్రంలోని ముఖ్యభూమికలను కాంచన, విజయ లలిత, రోజారమణి, సూర్యకాంతం, ఛాయాదేవి, రాజబాబు, అల్లు రామలింగయ్య, బాలక్రిష్ణ పోషించారు. శ్రీ ఘంటసాల సంగీతాన్ని, శ్రీ ప్రభాకర్ కథను, శ్రీ బుల్ బులే కెమరాను నిర్వహించే యీ చిత్రాన్ని మీకు జ్యోతి పిక్చర్స్ జూన్ నెలలో చూపించగలరని తెలుస్తూంది.


స్త్రీజాతి ఔన్నత్యాన్ని చాటే సినారె పాట

భరణి నుండి విజయా గార్డెన్స్‌కు వెళ్ళిన నాకు 'మాతృదేవత' రికార్డింగు తారసిల్లింది. రికార్డింగు థియేటర్లో కవి శ్రీ నారాయణరెడ్డి, సంగీత దర్శకులు శ్రీ కె. వి. మహదేవన్‌ను చూచాను. వాళ్ళిద్దరూ గాయని శ్రీమతి సుశీలకు యేదో సలహాలనిస్తున్నట్లు గమనించాను. సౌండ్ స్టార్టు అయింది. మైకుముందు నిలబడివున్న శ్రీమతి సుశీల కంఠం పాడసాగింది.

'మానవజాతి మనుగడకే
ప్రాణం పోసింది మగువ
త్యాగంలో అనురాగంలో
తరగని పెన్నిధి మగువ

ఒక అన్నకు ముద్దుల చెల్లి
ఒక ప్రియునికి వలపుల మల్లి
ఒక రామయ్యకే కన్నతల్లి
సకలావనికే కల్పవల్లి'— యీ పాట

స్త్రీజాతి ఔన్నత్యాన్ని చాటిచెప్పే అణిముత్యం. కవి భావాన్ని శ్రీమతి సుశీల తన కోమలకంఠంతో కుసుమ కోమలం చేసింది. ఈ పాట 'మాతృ దేవత' చిత్రంలో కుమారి చంద్రకళ పాడుతుంది. శ్రీమతి సావిత్రి దర్శకత్వం నెరపుతున్న 'మాతృదేవత' చిత్రం ఒక చక్కటి కుటుంబ చిత్రంగా వుండి మీ అభిమాన ధనాన్ని సంపాదించ గలదని వూహిస్తున్నారు. శ్రీ ప్రత్యగాత్మ స్క్రీన్ ప్లేను, శ్రీ మహదేవన్ సంగీతాన్ని, సింగ్ శేఖర్‌గార్లు ఛాయాగ్రహణాన్ని, శ్రీ కె. ఎస్. ఎస్. మూర్తి కూర్పును నిర్వహిస్తున్న యీ చిత్రాన్ని శ్రీ పూర్ణ చంద్రరావు నిర్మిస్తున్నారు. పూర్ణా పిక్చర్స్ విడుదలచేసే యీ సాంఘికంలోని



'జగత్ కిలాడీలు' లో వాణిశ్రీ.

సినిమా డైరీ

● భాస్కర్ పిక్చర్ చిత్రాన్ని శ్రీ రామారావు స్విచ్ ఆన్ చెయ్యగా, శ్రీ త్రివిక్రమరావు క్లాప్ కొట్టగా, మొదటి షాటు శ్రీ నాగయ్యపై దర్శకుడు శ్రీ మల్లికార్జునరావు జూన్ 9వ ఉదయం గం 9—30 నిలకు శారదా స్టూడియోలో చిత్రీకరించారు. ఈ చిత్రాన్ని శ్రీ బ్రహ్మయ్య నిర్మిస్తున్నారు ఈ చిత్రంలో శ్రీ రంగారావు కథానాయకుడు.

● "జరిగిన కథ" రీ—రికార్డింగు జూన్ 11 మధ్యాహ్నం నుండి జూన్ 15 వరకు విజయ గార్డెన్సులో శ్రీ ఘంటసాల ఆధ్వర్యంలో జరిగింది. ఈ చిత్రానికి శ్రీ బాబూరావు దర్శకుడు.

● 'మామంచి అక్కయ్య' అవుట్ డోర్ షూటింగు కోవలంబీచ్ వద్ద జూన్ 11, 12 తేదీల్లో జరిగింది. శ్రీయుతులు రాజబాబు, రమాప్రభలు పాల్గొన్న ప్రణయ దృశ్యాలను (యుగళ గీతాన్ని) శ్రీ ఆదుర్తి నరసింహమూర్తి చిత్రీకరించారు. ఈ చిత్రాన్ని శ్రీ ఆనందమోహన్ నిర్మిస్తున్నారు.


● శ్రీ విజయభట్ ప్రొడక్షన్స్ "భలేరంగడు" అవుట్‌డోర్ వర్కు (ప్యాచ్-బిట్స్) జూన్ 11న గోల్డెన్ స్టుడియో ఆవరణలో జరిగింది. శ్రీయుతులు గుమ్మడి, వాణిశ్రీ, నాగభూషణం పాల్గొన్నారు.

● జయలక్ష్మి ఆర్ట్స్ "తాళిబొట్టు" షూటింగు విజయా స్టుడియోలో 12 నుండి 16వరకు జరిగింది. శ్రీ మాధవరావు దర్శకత్వంలో శ్రీయుతులు కృష్ణంరాజు, విజయలలిత, సూర్యకాంతం మరియు కథానాయిక శ్రీమతి విజయనిర్మల పాల్గొన్నారు.

● పి. ఎస్. ఆర్. పిక్చర్స్ షూటింగులో శ్రీమతి కె. ఆర్. విజయ, శ్రీ రామారావులు పాల్గొన్న దృశ్యాలను వాహినిలో శ్రీ విఠలాచార్య జూన్ 11నుండి 17 వరకు చిత్రీకరించారు.

ఉదయమందలి
తాజాదనము
గంటల కొలది
వుండేలా చేసుకోండి...

దానికి కావలసినది పాండ్స్ డ్రీమ్ఫ్లవర్ టాల్క్! ఉదయం స్నానానంతరం పాండ్స్ డ్రీమ్ఫ్లవర్ టాల్క్‌ను వొళ్ళంతా జల్లుకొంటే తాజాదనము, హాయిని గంటల కొలది వుంచుతుంది. పాండ్స్ డ్రీమ్ఫ్లవర్ టాల్క్ యొక్క లేలేత పరిమళము వొంటి మీద రోజంతా నిలిచి వుంటుంది. చెమటను త్వరగా పీల్చే గుణము గల పాండ్స్ డ్రీమ్ఫ్లవర్ టాల్క్ మండే ఎండలలో, ఉక్కపోసే వాతావరణములో మిమ్మల్ని చెమ టప్పి, తాజాగా, హాయిగా, పరిమళంతో వుంచుతుంది. సంవత్సరమంతా అన్ని వాతావరణములలోను మీరు వాడదగినది పాండ్స్ డ్రీమ్ఫ్లవర్ టాల్క్!



పాండ్స్
డ్రీమ్ఫ్లవర్ టాల్క్ —

ఎంతో మెత్తటి మేలు రకం టాల్క్!

రిజిస్ట్రో - పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్
(పరిమిత మైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది)

ముఖ్యపాత్రలను శ్రీయుతులు రామారావు, నాగభూషణం, శోభన్‌బాబు, ప్రభాకరరెడ్డి, సావిత్రి, చంద్రకళ, హేమలత పోషిస్తున్నారు.

నాగభూషణం దగ్గర దివానుగా గుమ్మడి విధి నిర్వహణ

శ్రీమంతుడయిన శ్రీ నాగభూషణం వద్ద శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు దివానుగిరిని సక్రమంగా, న్యాయబద్ధంగా నిర్వహిస్తున్నారు. శ్రీ నాగభూషణం ఆస్తికి యేకైక వారసురాలు కుమారి వాణిశ్రీ. ఆ దివాణంలో శ్రీమతి సూర్యకాంతం, శ్రీ రావికొండలరావు వుంటూ కుమారి వాణిశ్రీని కోడలిగా పొందాలనే ప్లాన్‌తో ద్రోహానికి పూనుకొంటారు. శ్రీ కొండలరావు ఒక డాక్యుమెంటుపై నాగభూషణంగారి సంతకాన్ని తీసుకుని, ఆ పత్రాన్ని శ్రీ గుమ్మడికి అందిస్తూ, ఆస్తి తనకు చేరాలంటూ మొండిపడతాడు. శ్రీమతి సూర్యకాంతం 'ఆ పత్రంలో యేదో మోసం వుండి తీరాలి' మీరు చదివి వినిపించండి బాబూ' అంటూ శ్రీ గుమ్మడిని ప్రాధేయపడుతుంది. శ్రీ గుమ్మడి పత్రాన్ని చదివి వినిపిస్తూ శ్రీ నాగభూషణం దస్తూరీ క్రింద వ్రాయబడ్డ

సినిమా

పదాన్ని చూచి గొల్లున నవ్వేసారు. ఏమిటి బాబూ, అలా నవ్వేస్తున్నారే అని శ్రీమతి సూర్యకాంతం అడుగుతుంది. 'అబ్బే ఏం లేదు గవర్నర్ జనరల్ అని వ్రాసివుంది' అని సమాధానమిస్తూ 'మిమ్మల్ని మంచివారనుకుని యింట్లో చేరదీస్తే, ఇన్నింటి వాసాలు లెక్కపెడుతున్నారా? అక్రమంగా ఆస్తిని, అమ్మాయిని కాజెయ్యాలనుకున్నారా? అంటూ కసిరికొడతారు. ఈ సన్నివేశం శ్రీ విజయభట్ ప్రొడక్షన్స్ వారి 'భలేరంగడు' చిత్రంలో వస్తుంది. శ్రీ తాతినేని రామారావు దర్శకత్వం వహించిన యీ చిత్రంలో శ్రీ నాగేశ్వరరావు నటన విశిష్టంగా ఉందట. కుమారి వాణిశ్రీ యీ చిత్రంలో అందంగా కనిపిస్తుంది. శ్రీ ముళ్ళపూడి కథకు, శ్రీ గొల్లపూడి మారుతీరావు మాటలను వ్రాసారు. శ్రీ కె. వి. ఎం. సంగీతాన్ని, శ్రీ రామకృష్ణ ఛాయను, శ్రీ జి వి. సుబ్బారావు కళను నిర్వహించిన యీ చిత్రం అతి త్వరలో రాజశ్రీ పిక్చర్స్ ద్వారా విడుదలౌతుంది. ఈ చిత్రం యొక్క నిర్మాణ నిర్వహణ బాధ్యతలను శ్రీ శ్రీనివాసరావు, కృష్ణమూర్తి నిర్వహించారు. ఎన్. ఎస్. భట్ నిర్మించిన యీ వినోదాత్మకమయిన సాంఘికంలో తారలనేకులు పాల్గొన్నారు.

మీకు తెలుసా?

అంతర్జాతీయ ఖ్యాతి నార్జించిన 'చెమ్మీన్' చిత్ర దర్శకులు శ్రీ రామూకారియత్ మళయాళ భాషా చిత్రాలలో డాక్టరు, వకీలు, ఫాదరీ వేషాలను ధరించేవారట.

ప్రముఖ హాస్యనటుడు శ్రీ నాగేష్‌కు 'పేకాట' పై విపరీతమయిన మోజుట. కానీ ఆయనకు చిత్రాలలో నటించడంలోనే సరిపోతుందట.

తెలుగు, తమిళభాషా చిత్రాలలో కథానాయికగా కుమారి జయలలితకున్న ఫాలోయింగ్ మరెవ్వరికీ లేదని వినవస్తుంది.

'మనోహర' (శివాజీగణేశన్ నటించినది) తెలుగులో అక్కినేని నాగేశ్వరరావు నటించడానికి అంగీకరించి వుండినారట.

సినిమా నటీమణులు కొందరు తమ లావును తగ్గించేందుకై గోధుమ రొట్టెలను తింటున్నారట.



'విచిత్ర కుటుంబం'లో కృష్ణ, సావిత్రి

ఒకే చిత్రంలో ముగ్గురు పద్మశ్రీలు

'వారసత్వం' చిత్ర నిర్మాతల్లో ఒకరయిన శ్రీ ఎన్. ఎల్. ఎన్. శాస్త్రి చాలాకాలం తర్వాత చిత్రనిర్మాణ నిర్వాహకుడుగా 'అన్నపూర్ణా భవానీ ఫిలింస్' నిర్మిస్తున్న సాంఘిక చిత్రానికి తన సహాయ, సహకారాలను అందచేస్తున్నట్లు తెలిసి హబిబుల్లా రోడ్డులో వెలసి వున్న వారి ఆఫీసుకు వెళ్ళాను. వారితో సంప్రదించి మీకు యీ క్రింది సమాచారాన్ని అందచేస్తున్నాను.

శ్రీ బాపన్న పంతులు 'అన్నపూర్ణా భవానీ ఫిలింస్'కు అధినేత; వీరు నిర్మిస్తున్న సాంఘిక చిత్రానికి శ్రీ కమలాకర కామేశ్వరరావు దర్శకులు. ఈ చిత్రంలో ముగ్గురు పద్మశ్రీలు నటిస్తున్నారు. ఆ ముగ్గురూ మీ అభిమానధనాన్ని పంపా



'ప్రేమకానుక' లో విజయనిర్మల, హరనాథ్.

దించిన వారే. శ్రీ ఎన్. టి. రామారావు, శ్రీ నాగయ్య. శ్రీమతి సరోజాదేవి. ఒకరిద్దరి కథానాయికల చిత్రాలను మాత్రమే చూడనలసి వచ్చిన ప్రేక్షకులకు శ్రీమతి సరోజాదేవి ప్రవేశం నూతనోత్సాహాన్ని కల్గిస్తుందనడంలో సందేహం లేదు. శ్రీ మద్దిపట్ల సూరి రచనను, శ్రీ అశ్వద్ధామ సంగీతాన్ని, శ్రీ కృష్ణమూర్తి సహకార దర్శకత్వాన్ని నిర్వహిస్తున్న యీ చిత్రం యొక్క షూటింగు జూన్ 11 నుండి ఎ. వి. ఎం. స్టుడియోలో ప్రారంభమవుతుంది. చిత్రంలో కనిపించనున్న మరికొన్ని ముఖ్య భూమికలను శ్రీయుతులు నాగభూషణం, శోభన్‌బాబు, రాజశ్రీ ధరిస్తున్నారు.

అడవిలో గుడిలోని అమ్మవారికి మొక్కే ఎస్. వి. ఆర్.

మద్రాసుకు దగ్గర్లో ఒక అడవి వుంది. ఆ అడవిలో ఒక కాళీ దేవాలయం వుంది. ఆ గుడికి పూజారి యెవరో తెలుసా? మీ అభిమాన నటుడు శ్రీ నాగయ్య; ప్రతిరోజూ అక్కడికి శ్రీ ఎస్వీరంగారావు వచ్చి అమ్మవారికి మొక్కడం అలవాటు; మద్రాసు మహానగరంలో పేరు మోసిన దేవాలయాలు యెన్నోవుండగా, క్యారెక్టర్ యాక్టర్ శ్రీ రంగారావు అడవిలో వున్న గుడికే యెందుకొస్తున్నారో యెవరికీ తెలియదు. ఈ విషయం నాకు తెలియడమే తరువాయి నేనుకూడా ఆగుడికి చేరుకున్నాను. అక్కడ శ్రీ రంగారావు, నాగయ్యలు కాళీ విగ్రహంముందు నిలబడి యేదో సంభాషించుకుంటున్నట్లు గ్రహించి నేను వాళ్లకి దగ్గరగా వెళ్లి విన్నాను. నేను విన్న విషయాన్ని మీకూ తెలియచేస్తాను.

నాగయ్య: (రంగారావు నుద్దేశించి) మీకేమయినా ప్రమాదం జరిగితే?

రంగారావు: నాకు ప్రమాదమా! సూర్యుడు పడమట వుదయించాడా లేక భగవంతుడు పదకొండవ అవతారం ఎత్తాడా? నాపేరు చెపితే పదివూళ్ల వరకు......

నాగయ్య: నాకేదో భయంగా వుంది.


రంగారావు: విన్నడూలేని భయం ఇవ్వాళ యిలా కలిగింది బ్రహ్మయ్యగారూ? యేమీ ఫర్వాలేదు. (అంటూ నిష్క్రమిస్తారు)

ఇది నిజంగా జరిగింది కాదు. ఒక చిత్రంలోని దృశ్యమని మీకు బాగా తెలుసు. కానీ ఆ చిత్రంయొక్క వివరాలు మీకు తెలియవుగా.

పై సన్నివేశం భాస్కర్ పిక్చర్స్ నిర్మిస్తున్న సాంఘికచిత్రంలోనిది. ఈ చిత్రానికి శ్రీ మల్లికార్జునరావు దర్శకులు; శ్రీ బ్రహ్మయ్య నిర్మించే యీ చిత్రం ఒక తమిళచిత్రం యొక్క తెలుగు రూపం. ఈ చిత్రానికి మాటలను శ్రీ మహారథి, సంగీతాన్ని టి. వి. రాజు, ఛాయాగ్రహణాన్ని శ్రీ వి. ఎస్. ఆర్. స్వామి, కూర్పును శ్రీహరిరావు, పాటలను శ్రీ నారాయణరెడ్డి, ఆర్టును శ్రీ నాగేశ్వరరావు నిర్వహిస్తున్నారు. చిత్రంలోని ముఖ్యపాత్రలను శ్రీయుతులు రంగారావు కృష్ణ, రాజబాబు, రావికొండలరావు,



'చక్కటిచుక్క—అక్కటింటోంగ' లో కృష్ణ, విజయనిర్మల.



'మామకు తగిన కోడలు'లో విజయలలిత, చలం.

విజయనిర్మల, రమాప్రభ పోషిస్తున్నారు. శ్రీ వెంకన్నబాబు నిర్మాణ నిర్వహణలో యీ పిక్చర్ షూటింగు శారదా స్టుడియోలో జరుగుతూ వుంది.

కొత్త తరహా పాత్రలో

నాగభూషణం

ప్రముఖనటి శ్రీమతి సూర్యకాంతం, బాలకృష్ణ అక్కాతమ్ములు. ఒకరోజు ఉదయాన వాళ్ళింట్లోకి ఒక కోడి వచ్చింది. ఆ కోడిని అక్కా తమ్ముడు కలిసి కాజేశారు. ఈ సంగతి ఆ కోడి యజమాని అయిన శ్రీ నాగభూషణంకు తెలిసింది. శ్రీ నాగభూషణం యేమీ తెలియనట్టే

సినిమా

యింట్లోకివచ్చి సూర్యకాంతం, బాలకృష్ణలను ఒక పెట్టెలో పడేసి వెళ్ళిపోతారు. ఆ సమయానికి శ్రీ పద్మనాభం అక్కడికివచ్చి వాళ్ళిద్దర్నీ బయటికిలాగి 'జాగ్రత్త. మీ పప్పులేమీ ఆయనదగ్గర వుడకవు. అయనతో పెట్టుకున్నారా, మీ పని గోవిందా' అంటూ విసురుగా వెళ్ళిపోతారు. ఈ సన్నివేశం శ్రీ ఆనంద మోహన్ నిర్మిస్తున్న 'మా మంచి అక్కయ్య'లో కనిపిస్తుంది. ఈ చిత్రానికి శ్రీ ఆదుర్తి నరసింహామూర్తి దర్శకుడు. ఒక విజయవంతమయిన మలయాళ చిత్రాధారంగా నిర్మింపబడుతున్న యీ సాంఘికంలో శ్రీమతి కె. ఆర్. విజయ, శోభన్‌బాబు, కృష్ణ, ప్రభాకరరెడ్డి, ధూళిపాళ, రాజశ్రీ, పద్మనాభం, రాజబాబు, బాలకృష్ణ, రమాప్రభ ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు. మీరింతవరకు చూడని ఒక కొత్త తరహా భూమికను శ్రీ నాగభూషణం ధరిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీ కోదండపాణి సంగీతాన్ని, స్వామి ఛాయాగ్రహణాన్ని, బి. ఎస్. కృష్ణ కళా దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు. శ్రీ ఆనందమోహన్‌కు నిర్మాతగా యిది తొలి అనుభవమే అయినా, చిత్రంలోని నటీనటులు, టెక్నిషియన్లు వీరి నిర్వహణా విధానాన్ని మెచ్చుకోవడం టెక్నిషియన్‌గా ఆతగాడు సాధించిన ఘనవిజయమనే చెప్పాలి.

* * *

కృష్ణంరాజు మాంచి నిషాలో వున్నారు; అతన్ని అందాలబరిణె జ్యోతిలక్ష్మి తన వాడి చూపులతో హుషారు చేస్తూ వుంది. కైపులోవున్న కృష్ణంరాజు ఆమెవైపే చూస్తుండిపోయారు. ఇదేసమయమను కుంది; గజ్జకట్టింది; పెదవి విప్పింది. తియ్యగా పాడసాగింది. ఆమె ఆటపాటలకు సై సై అన్నాడు, కృష్ణంరాజు.

'నా కన్నెతనంలో మత్తంతా
నీ కన్నుల కైపుగా మారుస్తా
నా పెదవుల పైని ఎరుపంతా
నీ ఎదలో వలపుగా రగిలిస్తా'

యీ పాటను శ్రీ ఆత్రేయ వ్రాయగా శ్రీమతి సుశీలచే 'తాళిబొట్టు' చిత్రానికి గాను శ్రీ మహదేవన్ పాడించారు. శ్రీ వెంకట్రామరాజు నిర్మిస్తున్న యీ సమస్యాత్మకమయిన సాంఘిక చిత్రాన్ని శ్రీ ఆదుర్తి సుబ్బారావుకు సహాయకుడిగా వుండిన శ్రీ మాధవరావు డైరెక్టు చేస్తున్నారు. ఈ చిత్రంలోని ముఖ్యపాత్రలను కృష్ణ, కృష్ణంరాజు, రాజబాబు, విజయనిర్మల, విజయ లలిత, సూర్యకాంతం పోషిస్తున్నారు.

* * *

'ఆదర్శ కుటుంబం' చిత్రాన్ని నిర్మించిన ప్రసాద్ ఆర్ట్సు పిక్చర్సు నవంబర్, డిసెంబర్ మాసాల్లో మరొక చక్కటి సాంఘిక చిత్రాన్ని నిర్మించే ప్రయ



'బంగారు కుటుంబం'లో రామకృష్ణ, సరస్వతి.

త్సాల్లో వున్నారు.

'ఆదర్శకుటుంబం' చిత్రం వసూళ్లను చూస్తే, బాక్సాఫీస్ చిత్రాల స్థాయిలోనే వుందని తేలింది. ముఖ్యంగా స్త్రీలకు 'ఆదర్శకుటుంబం' బాగా నచ్చిందని తెలుస్తుంది. నాలుగు రోజులకు (నైజాం మినహా) 'ఆదర్శకుటుంబం' మూడున్నర లక్షలు వసూలు చేసిందంటే, మొదటి వారాంతానికి అయిదులక్షల పైచిలుకు వచ్చి తీరుతుంది. నిజాం ప్రింట్లు విడుదల అయ్యుంటే మరో లక్షన్నరవచ్చి వుండేది. అంటే మొదటివారం ఆరు లక్షలా పైచిలుకు వసూలయ్యేదన్నమాట.

*　　*　　*

ఇటీవల దర్శకులు శ్రీ ప్రత్యగాత్మను వారింట్లో కలిసాను. ఆయన ప్రస్తుతం ఆర్. వి. ఎస్. పిక్చర్స్ నిర్మించే హిందీ చిత్రంయొక్క షూటింగు హడావిడిలో వున్నట్లు, షూటింగు మద్రాసులోనే జరుగనున్నట్లు అదిగాక ఎస్. జి. ఆర్, ఏ. బి. ఎమ్, కె. ఎస్. పిక్చర్స్‌వాళ్ల హిందీ చిత్రాలను డైరెక్టుచేసేందుకు అంగీకరించినట్టు తత్కారణంగా యెక్కువ తెలుగుచిత్రాల దర్శకత్వ బాధ్యతను నిర్వహించలేక పోతున్నట్లు వివరిస్తూ, ప్రస్తుతానికి రెండు తెలుగు చిత్రాలను డైరెక్టు చేసేందుకు ఒప్పుకున్నట్టు, ఆ చిత్రాల షూటింగు నవంబర్, డిసెంబర్ ప్రాంతాల్లో ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు.

*　　*　　*

'కథానాయకుడు' చిత్ర నిర్మాత శ్రీ గోపాలకృష్ణను వారి ఆఫీసులో కలిసి 'శత దినోత్సవ సందర్భంగా ఫంక్షన్ యేర్పాట్లేమీ లేవా?' అని ప్రశ్నించాను. 'మాచిత్రాన్ని విశేషంగా ఆదరించిన ఆంధ్ర ప్రజ నేడు తుఫాన్ బీభత్సంతో తల్లడిల్లి పోతూవున్న సమయంలో మేము సంతోషంగా వుండడం యిష్టంలేక మా సంస్థ తరఫున ఆంధ్రప్రదేష్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి పదివేల రూపాయల చెక్కును సమర్పించాము. శత దినోత్సవం జరుపుకున్న తొమ్మిది థియేటర్ల పని వాండ్రకు బోనస్ ప్రకటించాము. మా యూనిట్‌కు కూడా బోనస్ యిచ్చాము' అని జవాబిచ్చారు. 'తదుపరి చిత్రం కథాంశాంకోసం వెతుకుతున్నాము' అని సమాధానమిచ్చారు.


*　　*　　*

గాలివాన కారణంగా నానా అవస్థలు పడుతున్న ఆంధ్ర ప్రజలకు సహాయపడాలనెడి సత్సంకల్పంతో ప్రముఖ నటుడు శ్రీ ఎన్. టి. రామారావు తన బృందంతో జులై 2 న మద్రాసులో బయల్దేరి జులై 18 వరకు కొన్ని ముఖ్య నగరాలకు వెళ్లి విరాళాలు ప్రోగుచేసి, మొత్తాన్ని ఆంధ్రప్రదేష్ ముఖ్యమంత్రికి అందివ్వాలని నిర్ణయించారు. —శ్రీనివాస్



'పంచకళ్యాణి—దొంగలరాణి'లో జ్యోతిలక్ష్మి.

కళాచిత్ర బ్యానర్‌మీద శ్రీయుతులు లక్ష్మణరావు, తాతయ్య 'భలే రాజా' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీ చెరువు ఆంజనేయశాస్త్రి రాసిన ఒక కామెడీ పాటని శ్రీ బసవేశ్వర్ పసందుగా పాడారు. ఈ పాటని మైలేడీస్ గార్డెన్‌లో రాజ్‌బాబు, మీనాకుమారిలపై దర్శకుడు శ్రీ పి. సుబ్రహ్మణ్యం చిత్రీకరించారు. హరనాధ్, రాజశ్రీ ముఖ్యపాత్రలని ధరిస్తున్న ఈ చిత్రానికి శ్రీ దాసం గోపాలకృష్ణ రచన చేశారు. ●



'అన్నదమ్ముల'లో కృష్ణ, విజయనిర్మల.

ఆటలు

అభివృద్ధికి ఏకాగ్రత అవసరం

కేంద్ర విద్యాశాఖమాత్యులు డా. వి. కె. ఆర్. వి. రావు జూన్ 10వ తేదీన బెంగుళూర్‌లో జరిగిన ఆలిండియా స్పోర్ట్సు కౌన్సిల్, రాష్ట్ర స్పోర్ట్సు కౌన్సిల్ ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ "మనకి కావలసినన్ని అవకాశాలు, మెళుకువలు ఉన్నాయి. అయినా మనదేశం ఒక్క హాకీలో తప్ప అంతర్జాతీయస్థాయి ఆటగాళ్లని తయారు చేయడంలేదు" అని విచారించారు.

దేశంలోని పత్రికలు తగినంత స్థలాన్ని ఆటలకోసం కేటాయించి ఎంతో సహకరిస్తున్నాయని కూడా ఆయన చెప్పారు. "ఆటలని, ఒక పెద్ద జాతీయ వినోదంగా రూపొందించడానికి మనం దృఢనిశ్చయంతో కృషి చేయాలి." అని కూడా అన్నారు.


కానీ మనదేశం హాకీలో తప్ప మిగతా ఆటలలో అంతర్జాతీయ ప్రమాణాలకి సరిపోయే ఆటగాళ్లని తయారు చేయలేదని మంత్రిగారు అనటం అంత సబబుగా లేదు. మనం ఇంకా ఎక్కువమంది ఆటగాళ్లని తయారు చేయాల్సిఉంది. టెన్నిస్‌లో కృష్ణన్ అంతర్జాతీయ ఆటగాళ్లందర్నీ వోడించి మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానానికి తీసుకుని వెళ్లాడు మిగతా ఆటగాళ్లు తయారవుతున్నారు.

క్రికెట్‌లో రంజిత్‌సింగ్‌బృందం ఒక్క వెస్ట్‌ఇండీస్ మినహా మిగతా క్రికెట్ ఆడే దేశాలన్నిటినీ వోడించింది. అప్పట్నుంచి కొన్ని ఏళ్లపాటు క్రికెట్‌లో కూడా మన దేశం ప్రముఖంగానే ఉంటూ వచ్చింది ఇలాగే యింకా అనేక ఆటలలో మనదేశం ఆటగాళ్లని గురించి చెప్పవచ్చు. కానీ మనకి లోపించింది ఏమంటే అలాంటి ఆటగాళ్లు ఎక్కువమంది లేకపోవటం. మంత్రిగారన్నట్లు మనకి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. ప్రోత్సాహానికి కొదువలేదు. ఎంతోమంది అగ్రశ్రేణిని అందుకోగల ఆటగాళ్ళు ఎందరో ఉన్నారు. కాని అగ్రస్థానాన్ని అందుకోటం కోసం వారు ఏకాగ్రతని ప్రదర్శించడం లేదు. ఆటలకి ప్రోత్సాహం యివ్వటం పత్రికలు ఎంతో ప్రముఖపాత్ర వహిస్తున్నా (నాకు తెలిసిన యిద్దరు ప్రముఖ ఆటగాళ్లనించి నేను తెలుసుకున్నదేమంటే) ఆటగాళ్లు తమ ఆటని అభివృద్ధి చేసుకోటం కంటే పత్రికలలో వారిని గురించి రాసిన దానికి ఎక్కువ ప్రాధాన్యత యివ్వటం ఆరోగ్యకరమైనదికాదు.

ఈ విషయం కొంచెం కష్టం కలిగించినా చెప్పటం అవసరం ఈమధ్య పత్రికలలో ఆటగాళ్లని గురించి అతిగా రాయడం జరుగుతున్నది. ఇది ఆటగాళ్లకి గర్వకారణంగా పరిణమించి వారి ప్రదర్శన దెబ్బతినే అవకాశం ఉంది.

ఒకస్థాయితో సంతృప్తిపడి ఊరుకోడం కంటె ఉత్సాహంతో పట్టుదలతో కృషిచేసి యింకా పైపైకి పోవాలన్న పట్టుదల ఆటగాళ్లలో ఉండాలి ఉన్నతస్థాయి నందుకోవాలన్న తపన ఉండటం ఆటగాని లక్షణం. ప్రభుత్వ సహాయం, ప్రయివేటు సంస్థల ప్రోత్సాహంతో ఈనాడు యింతకుముందుకంటె అవకాశాలు ఎక్కువయినవి. ఏకాగ్రతతో భారతదేశం ఆటల అభివృద్ధిని సాధించాలి.

—కె. యస్. నరసింహన్



బొంబాయిలో 'పట్టాలు తప్పిన బండి'

ఉత్సాహవంతులైన యువకులు కొందరు బొంబాయి ఆంధ్ర మహాసభ తరఫున 'పట్టాలు తప్పిన బండి' నాటకాన్ని రసభరితంగా ప్రదర్శించారు. యు. జి. చారి దర్శకత్వమూ, నాళం నాగేశ్వరరావు సంగీతమూ, చలం కళనీ నిర్వహించిన ఈనాటకంలో సరస్వతి, శర్మ, జగన్నాథం రంగా, వెంకటేశ్వర్లు, చారి, శేషాచలం నటించి ప్రేక్షకులని అలరించారు.

*   *   *

ఇటీవల కర్నూలు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అండ్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఏర్పాటయింది. డాక్టర్ ఎస్. పినాకపాణి ఆ సందర్భంగా జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించారు. పలువురు ప్రముఖులు ఆ సందర్భంగా మాట్లాడారు.

*   *   *

హౌరా ప్రాంతములోగల బక్సారా ఆంధ్ర సంఘము తే 18 5 69 దిని 14వ వార్షికోత్సవము జరుపుకుంది.

సత్యాగ్రహి లేఖ

(7వ పేజీ తరువాయి)

గారు మనసులో ఏమి పుద్దేశించారో అది చెయ్యలేనప్పుడు ఊరకుండవలసిన పనుల్లో ఏముంది బ్యాంకుల్ని జాతీయం చెయ్యడం తప్పితే మొరార్జీదేశాయ్‌గారు దేశక్షేమం కోసం చేసిన విర్వాకం మరేమీ లేదు

దేశాయ్‌గారు పదవిలో లేపోతే ఆయన పరిస్థితి ఎలా వుంటుందో ఆయనకు తెలుసు పదవిలో లేనప్పుడు ఆయన కాంపౌండులో వీధికుక్కలుకూడా దూరవు. దానికి ఇష్టపడరని కాదు ఇంతా తెలిసివుండి ప్రతిపక్షం కోరుకున్నప్పటికీ ఉద్యోగానికి రాజీనామా ఎలా ఇస్తారాయన?

ఇక్కడ, నాయకుడు అన్న విషయానికి కొంత వివరణకావాలి కాంగ్రెసు మనిషిగాగాని మహాత్మాగాంధీ శిష్యుడుగాగాని మంత్రివర్గంలో వున్నప్పుడు, అతను కాంగ్రెసుకన్నా సేవచేయాలి, లేకపోతే దేశానికయినా సేవచెయ్యాలి. పదవికోసం ఎగబ్రాకడం అతని వ్యక్తిత్వంమీద చాలా దెబ్బతీస్తుంది.

మహాత్ముడు మన దేశాన్ని స్వతంత్రం చేశారు. ఇది ఆ జాతిపిత శతజయంతి ఉత్సవ సంవత్సరం కొన్ని కొన్ని విషయాలు ఈ సమయంలో తలచుకుంటేనే మనసు అదోలా అయిపోతుంది.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

బ్రూక్ బాండ్ బ్రూ

ఇన్‌స్టెంట్


క్షణంలో తయారు! కప్పులకొలది సంతృప్తి!

బ్రూ చెయ్యడం అతి సులభం! వేడినీళ్ళు, రుచికై పాలు, పంచదార కలపండి అంతే. నిజమైన కాఫీ చికరి సువాసనతో మీకు హాయి కొలిపే బ్రూ క్షణంలో తయారవుతుంది!


జ్ఞాపకం ఉంచుకోండి, హడావిడి గాని, గొడవ గాని, వడపోయటంలో సమయనష్టం గాని బ్రూ తో లేదు.

అదీ గాక మీ రుచికి తగినట్లుగా, కప్పుకి కొంత హెచ్చుగా గాని తక్కువగా గాని కలిపి తగురీతిగా చేసుకోవచ్చును.

బ్రూ కొరకు అడగండి—కాఫీ చికరి ఎలా రుచించాలో తెలిసిన బ్రూక్ బాండ్ నిపుణులచే, జాగ్రత్తగా కలుప బడినది.






బాలాజీ ఫిలిమ్స్ వారి
మామకు తగ్గ కోడ
దర్శకత్వం
సి.యస్.రావు.B.A.(LIT)
సంగీతం
యస్.రాజేశ్వరరావు
ఆంధ్ర: రాయల - సీడెడ్: జయలక్ష్మి - నైజాం: ఉషా